ఫోకస్
గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు, fb.com/vaartha
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
17-11-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 289 పేజీలు: 12 వెల: 8.00

**ప్రభుత్వ ఉద్యోగాల్లో కోత తప్పదు: వివేక్ రామస్వామి**

**శిరోమణి అకాలీదళ్ చీఫ్ సుఖ్‌బీర్‌సింగ్ రాజీనామా**

9లో

## మానవవనరులు పెరగాలి



శనివారం ఢిల్లీలో జరిగిన లీడర్‌షిప్ సమ్మిట్‌లో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు

### ఇంటికి కనీసం ఇద్దరు పిల్లలుండాలి..

### 'బ్రేక్ సైలెన్స్.. టాక్ ఎబౌట్ పాపులేషన్ మేనేజ్మెంట్' అనే నినాదం ఇస్తున్నా

### ఎన్డీయేతో ప్రయాణం సుదీర్ఘంగా సాగుతుంది

### ఢిల్లీలో సీఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో,రాష్ట్రంలో మానవవనరుల పునరుత్పాదన అధికం కావాల్సి ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.ఇంటికి ఇద్దరు పిల్లలు తప్పని సరి అన్నారు.దేశరాజధాని ఢిల్లీలో జరుగుతున్న హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ టెలికాం రంగంలో డీరెగ్యులేషన్ వల్ల పురోగతి ఉంటుందని రిపోర్ట్ ఇచ్చామని.. దాన్ని అమలు చేయడం వల్ల టెలికాం రంగం వృద్ధి చెందిందని తెలిపారు.దక్షిణాది జనాభా అంశంపై సీఎం మాట్లాడుతూ గతంలో నేను బ్రేక్ సైలెన్స్ టాక్ ఎబౌట్ ఎయిడ్స్ అనే నినాదాన్ని ఇచ్చాను. ఇప్పుడు బ్రేక్ సైలెన్స్ టాక్ ఎబౌట్ పాపులేషన్ మేనేజ్మెంట్ అని పిలుపునిస్తున్నాను. ఇప్పుడు చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో వయోధికులు ఎక్కువైపోయారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య ప్రారంభమైంది. ఫెర్టిలిటీ రేటు ఇక్కడ తగ్గిపోతోంది. సాధారణంగా ఇది 2.1కంటే ఎక్కువగా ఉంటే సమస్య ఉండదు. ప్రస్తుతం బోర్డర్ లైన్‌లో జననాల రేటు ఉంది. ఇది కాస్త తగ్గితే జపాన్, చైనా మాదిరి సమస్య మొదలవుతుంది. భారతదేశంలో 145 కోట్ల జనాభా ఉంది. పాపులేషన్ మేనేజ్మెంట్ చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు. మనం సరిగా ప్లాన్ చేస్తే 3040 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలో అన్ని మూలలకు వెళ్లి పనులు చేస్తారు. భారతదేశానికి ఆదాయం తీసుకొస్తారు. బ్రిటీష్ వాళ్లు ఎలాగైతే భారత్‌కు వచ్చి పరిపాలించారో, మనం కూడా అలాగే ప్రపంచదేశాలకు వెళ్లి ఆ దేశాలను ఏలవచ్చు. ఒకప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిబంధనలు పెట్టాను. ఇప్పుడు ఆ నిబంధన తొలగించాను. కనీసం ఇద్దరు పిల్లలు ఉంటే తప్ప పోటీకి అర్హత లేదని పెట్టాలి ఇప్పుడు అంటూ నవ్వుతూ చెప్పారు సీఎం. సోషల్ మీడియాలో వేధించే సైకోలను నియంత్రించాల్సిన అవసరం >>2

## రైతులకు మరిన్ని వ్యవసాయ కనెక్షన్లు



### మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్డీయే అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 40వేల విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం. శాసనసభ్యుల డిమాండ్ దృష్ట్యా మరిన్ని ఇస్తాం. ట్రాన్స్‌ఫార్మర్లు, మెటీరియల్‌కు టెండర్లు పిలిచాం. అవసరమైన చోట సబ్‌స్టేషన్లు నిర్మిస్తాం అని రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం బిల్లు-2024పై శాసనసభలో జరిగిన చర్చకు మంత్రి సమాధానమిచ్చారు. అనంతరం ఈ బిల్లును సభ ఆమోదించింది. అనంతరం మంత్రి రవికుమార్ అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర మాట్లాడుతూ చంద్రబాబు 2019లో మిగులు విద్యుత్తుతో రాష్ట్రాన్ని జగన్‌కు అప్పగించారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం ఒక్క మెగావాట్ కూడా కొత్తగా ఉత్పత్తి చేయలేదు. ఆ ప్రభుత్వంపై నమ్మకం లేక పెట్టుబడిదారులంతా వెళ్లిపోయారు. ఒప్పందాలు రద్దు చేసుకోవాలంటూ వారిని మారణాయుధాలతో భయపెట్టారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయ విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అదనపు ఖర్చు కాకుండా చూస్తాం. ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమకు రాయితీలిచ్చే అంశం పరిశీలనలో ఉంది. ఫైలు ముఖ్యమంత్రికి పంపాం అని మంత్రి వివరించారు. చర్చలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ 2019లో జగన్ అధికారంలోకిరాగానే ప్రజల నడ్డివిరిచారు. అనేక సార్లు విద్యుత్‌ఛార్జీలు పెంచారు. అంతకు ముందు రూ.వెయ్యిబిల్లు చెల్లించేవారు >>2

## గరంగరంగా 'జీరో' అవర్



### ఎమ్మెల్యేల వ్యాఖ్యలు, విమర్శలతో వేడెక్కిన అసెంబ్లీ

### గత ప్రభుత్వంపై విరుచుకుపడిన పలువురు ఎమ్మెల్యేలు

### టిడ్కో ఇళ్లు శిథిలస్థితికి చేరాయని సభ్యుల విమర్శ



**విజయవాడ నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు శనివారం 5వ రోజు గరంగరంగానే సాగాయి.వివిధ బిల్లుపై చర్చలు, జీరో అవర్ తదితర సందర్భాల్లో ఎన్డీఏ కూటమి ఎంఎల్ఏలు గత ప్రభుత్వ విధానాలపై విరుచుకుని పడ్డారు. కొన్ని కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. జీరో అవర్‌పై ఏపీ శాసనసభలో వాదోపవాదాలు జరిగాయి జీరో అవర్ డ్రైవర్ లేని కారులా తయారైందని తెదేపా ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సమస్యలను మంత్రులెవరు రాసుకుంటున్నారో తెలియడం లేదని ఆరోపించారు. దీంతో సమస్యలను తాను రాసుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు సమాధానమిచ్చారు. వాటిని పరిష్కరించిన తర్వాత సభ్యులకు సమాచారమిస్తామని చెప్పారు. మరోవైపు కూన రవి కుమార్ ఆఖరి వరుసలో కూర్చోవడం వల్ల ముందు జరిగేది తెలియడం లేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చమక్కులు విసిరారు. సభ్యులు వివిధ అంశాలపై ప్రశ్నించేటప్పుడు సుదీర్ఘ ఉపన్యాసాలు అవసరం లేదని స్పీకరు చింతకాయల అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యానించారు.సభలో జీరో అవర్‌పై సభ్యులు ప్రశ్నలేవదీసినప్పుడు స్పీకరు అయ్యన్నపాత్రుడు చాలా హుందాగా వ్యవహరించారు.సమావేశం ప్రారంభం కాగానే ఆయా నియోజకవర్గాల సమస్యలను జీరో అవర్‌లో ప్రస్తావిస్తే,వాటిని తెలుసుకుని మంత్రులు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. ఇటీవల మరణించిన మాజీ సభ్యులకు సంతాపం తెలిపారు. 2024-25 బడ్జెట్ డిమాండ్స్, గ్రాంట్స్‌పై మంత్రులు ఈరోజు వివరణ ఇచ్చారు.. ఆర్ అండ్ బి ఇండస్ట్రీస్, జల వనరులు, వ్యవసాయం, సివిల్ సప్లై, హౌసింగ్ శాఖల గ్రాంట్స్‌పై ఆయాశాఖల మంత్రులు వివరణ ఇచ్చారు. అనంతరం ప్రధానమంత్రి అవాస్ యోజన ద్వారా ఏపీ టిడ్కో ఆధ్వర్యంలో నిర్మించిన ఇళ్లపై సభలో చర్చ జరిగింది. మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం కేంద్రంగా ఏర్పాటు అయిన తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శనివారం జీరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జిల్లాలు పునర్విభజన చేపట్టారన్నారు. అప్పట్లో మండపేటను అమలాపురం కేంద్రంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏర్పాటు చేశారన్నారు. దీంతో ప్రజలు దీనిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారన్నారు. వైసీపీ, టీడీపీ, బీజేపీ, జనసేన, తదితర పార్టీలు కలిసి అమలాపురంలో విలీనాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. తమను రాజమహేంద్రవరంలో విలీనం చేయాలంటూ పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు ఉద్యమాలు చేశారని అన్నారు. అప్పటి మండపేట వైసీపీ ఇంచార్జ్ స్వార్థంతో మండపేటను అమలాపురంలో కలిపారని ఆరోపించారు. అమలాపురంలో ఆయనకు ఆస్తులు ఉండడంతో ఈ నియోజకవర్గాన్ని ఆ జిల్లాలో విలీనం చేశారని విమర్శించారు. కాగా మండపేట నియోజవర్గం నుండి అమలాపురం వెళ్లాలంటే 70 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు. రాజమహేంద్రవరం అయితే కేవలం 18 కిలోమీటర్లు చేరుకోవచ్చని తెలిపారు.జీవన >>2

## గుంతలులేని రోడ్లు సంక్రాంతికి రెడీ



### మంత్రి బిసి జనార్ధన రెడ్డి

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ధ్వంసమైన రహదారులన్నింటికి సంబంధించి మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శాసనసభలో తెలిపారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారులే లక్ష్యంగా మరమ్మతు పనులను వేగవంతం చేసేందుకు 3 జీవోలను సైతం విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. అదే సమయంలో వేగంగా రోడ్ల మరమ్మతులను పూర్తి చేయడానికి 7రోజుల వ్యవధిలో షార్ట్ టర్మ్ టెండర్లు కూడా ఆహ్వానిస్తోన్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. రాష్ట్రంలో రోడ్లను గుంతల రహిత రహదారులు మార్చడానికి, అదే విధంగా రాష్ట్ర హైవేలు, జిల్లా ప్రధాన రహదారుల వెంబడి పెరిగిన ముళ్ల కంపలను తొలగించడానికి మొత్తంగా రూ.210 కోట్లు ఇప్పటికే కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే 1839పనులకు గానూ 198.84కోట్లు కేటాయించగా, >>2



## 3 దేశాల పర్యటనకు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 16:** మూడుదేశాల్లో ఐదు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు,సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శని వారం బయలుదేరి వెళ్లారు. నైజీరియా, బ్రెజిల్, గయానాల్లో మోడీ పర్యటనకు వెళుతున్న సంగతి తెలిసిందే. అలాగే బ్రెజిల్‌లో జరిగే జి20సదస్సులో కూడా ఆయన >>2

## ర్యాగింగ్‌కు బిటెక్ విద్యార్థి బలి

### పుట్టపర్తి సంస్కృతి ఇంజినీరింగ్ కాలేజీలో ఘటన

### చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

### మృతదేహంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నా



ప్రేమ సాయి (ఫైల్)

**హిందూపురం టౌన్, నవంబరు 16 ప్రభాతవార్త:** పుట్టపర్తిలోని సంస్కృతి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ సెకండియర్ చదువుతున్న ప్రేమ సాయి 20 ర్యాగింగ్ కు బలయ్యాడు ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి హిందూపురం పట్టణానికి చెందిన ప్రేమ సాయి పుట్టపర్తి లోని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు ప్రేమ సాయికి కుడి చేతికి దెబ్బ తగిలింది ఈ క్రమంలో కళాశాలలో తోటి విద్యార్థులు ప్రేమ సాయిని హేళన చేసి మాట్లాడగా దానికి ప్రేమ సాయి ఇలా మాట్లాడకండి అంటూ వారించాడు ఆ విద్యార్థులు అలాగే హేళన చేసి మాట్లాడుతుండడంతో ప్రేమ సాయి ప్రిన్సిపల్కు ఫిర్యాదు చేశాడు ఈ క్రమంలో మాపై ప్రిన్సిపల్కు ఫిర్యాదు చేస్తావా అంటూ ముగ్గురు విద్యార్థులు ప్రేమ సాయిని కొట్టారు ఇరువురి మధ్య మరోసారి వాగ్వివాదం జరగడంతో రెండు రోజుల క్రితం ముగ్గురు విద్యార్థులు కలిసి ప్రేమ సాయిని దారుణంగా చితకబాదారు ఈ క్రమంలో ప్రిన్సిపాల్ కు వెళ్లి చెప్పగా నువ్వు హాస్టల్ కి వెళ్లి విశ్రాంతి తీసుకో అంటూ ప్రిన్సిపల్ సలహా ఇచ్చి పంపించేశాడు అయితే మూగదెబ్బలకు గురైన ప్రేమ సాయి నొప్పిని భరించలేక హిందూపురంలోని తల్లిదండ్రుల వద్దకు వచ్చేశాడు తల్లిదండ్రులు ఏమైందని ప్రేమ సాయిని ప్రశ్నించగా నాకు తలనొప్పిగా ఉందంటూ సమాధానం ఇచ్చాడు తల్లిదండ్రులు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యుడు దెబ్బలు తగిలాయి అంటూ చెప్పడంతో ప్రేమ సాయి అసలు విషయం బయటపెట్టాడు ఈ క్రమంలో చికిత్స పొందుతూ ప్రేమ సాయి మృతి శుక్రవారం మృతి చెందాడు అయితే విద్యార్థులు కొట్టిన దెబ్బలకే తమ కుమారుడు మృతి చెందాడు అని విద్యార్థి తల్లిదండ్రులు బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం మృతదేహంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ధర్నా నిర్వహించారు అనంతరం ప్రేమ సాయి తల్లిదండ్రులు ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే కళా శాలలో గొడవ జరిగిందని వారు ఆపి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదని మా కుమారుడి మృతికి కళాశాల యజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని ఆరోపిస్తూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలి అంటే కళాశాలపై వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు బాబావలి ఆధ్వర్యంలో ఆసుపత్రి వద్ద మృతదేహంతో ధర్నా నిర్వహించారు.

## వైఎస్సార్సీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సజ్జల



**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ గా సజ్జల రామకృష్ణారెడ్డిని నియమించారు. ఈ మేరకు జగన్ ఆదేశాలతో పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. సజ్జల గత ప్రభుత్వంలో ప్రభుత్వ సలహా దారుగా వ్యవహరించారు.దాదాపు జగన్ తర్వాత పార్టీపై పట్టు ఉన్న నేతగా గుర్తిం పులోకి వచ్చారు.పార్టీ,ప్రభుత్వం తీసుక్నా వివాదాస్పద నిర్ణయాల వెనుక ఆయన ఉన్నారనే విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ నేప థ్యంలో సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి అనంతరం, వైకాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ >>2

## తమిళనటి కస్తూరి అరెస్టు

### గచ్చిబౌలిలో అజ్ఞాతంలో ఉండగా నిర్బంధించిన చెన్నై పోలీసులు



**హైదరాబాద్, నవం బరు 16, ప్రభాతవార్త:** తెలుగుజాతి మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి, పోలీసు కేసుల్లో ఇరుక్కుని వారం రోజులుగా తప్పించుకు తిరుగుతున్న తమిళనటి కస్తూరి ఎట్టకేలకు అరెస్టయ్యింది. హైదరాబాద్‌లో ఆమెను శనివారం రాత్రి చెన్నై పోలీ సులు అరెస్టు చేశారు. గచ్చిబౌలిలో తన స్నేహితుల ఇంట్లో రహస్యంగా వుంటున్న ఆమె గురించి పక్కా సమాచారం అందుకున్న చెన్నై >>2



శనివారం హైదరాబాద్‌లోని ఎఐజి ఆసుపత్రిలో రామ్మూర్తి నాయుడు భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న సీఎం చంద్రబాబు, ఎన్వీ రమణ తదితరులు

## సీఎం చంద్రబాబు సోదరుడు రామ్మూర్తి నాయుడు కన్నుమూత

### మహారాష్ట్ర పర్యటన రద్దు చేసుకొని హైదరాబాద్ వచ్చిన చంద్రబాబు

### ఆసుపత్రికి వచ్చి నివాళులర్పించిన చంద్రబాబు, మాజీ సిజెఐ ఎన్వి రమణ, బాలకృష్ణ, లోకేష్, రోహిత్ ప్రభృతులు

### నేడు నారావారిపల్లెలో రామ్మూర్తి అంత్యక్రియలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 16 ప్రభాతవార్త:** ఏపి సిఎం నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు అనారోగ్యంతో కన్నుమూశారు. గతకొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రామ్మూర్తి నాయుడు ఈనెల 14వ తేదీన గుండెపోటుతో గచ్చిబౌలిలోని ఎఐజి ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రిలో వెంటిలేటర్ మీద ఉండి చికిత్స పొందుతున్న రామ్మూర్తి నాయుడుకు శనివారం ఉదయం తీవ్ర స్థాయిలో గుండెపోటు రాగా, ఆయన్ను కాపాడేందుకు ఆసుపత్రి డాక్టర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. శనివారం మధ్యాహ్నం 12.45 గంటల ప్రాంతంలో రామ్మూర్తి నాయుడు తుదిశ్వాస విడిచారు. తమ్ముడి మరణవార్త తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ నుంచి నగరానికి చేరుకొని,నేరుగా సాయంత్రం ఎఐజి >>2

## వెంకన్న ఆస్తుల పరిరక్షణ కీలకం

### తొలి సమావేశంలోనే చర్చించి నిర్ణయం తీసుకునే దిశగా కార్యాచరణ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడిగా ఖ్యాతిచెంది 5,100కోట్ల రూపాయలు వార్షిక బడ్జెట్ రూ పొందించుకున్న హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి దేవుని ఆస్తుల పరిరక్షణకు తొలి ప్రాధాన్యతగా అడుగులు వేయనున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం దేశ వ్యాప్తంగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో విరాళంగా ఇచ్చిన ఆస్తులతోబాటు టిటిడి పరిధిలో ఉన్న ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయి, ప్రస్తుతం వాటి పరిస్థితి అనే కోణంలో నూతన ధర్మకర్తలమండలి ఆరా తీయనుంది. ఈ ఆస్తులు ఏమేరకు ఉన్నాయనే దానిపై దృష్టి సారించనున్నారు. ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానంకు సంబంధించి వడ్డీకాసులవేంకటేశ్వరస్వామికి చెందిన ఆస్తులు అన్యాక్రాంతమైన స్థలాల్లో భవనాలు నిర్మించుకున్న వాటిని, రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాటిపై ప్రత్యేక నివేదిక తయారుచేయనున్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో 90వేలకోట్ల రూపాయలపైగా 960కిపైగా ఆస్తులు ఉన్నాయి. ఇందులో స్థిరాస్తులు (భూములు)7,123 ఎకరాలు ఉన్నాయి. 18టన్నుల బంగారు ఆభరణాలు ఉన్నట్లు టిటిడి గణాంకాలు. కాశ్మీరీ నుంచి కన్యాకుమారి వరకు అనేక రాష్ట్రాల్లో భక్తులు తమ కాను కలుగా శ్రీవారికి ఆస్తులను రాసిచ్చారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర,ఒరిస్సా ఇలా పలు ప్రాంతాల్లో వెంకన్న ఆస్తులు కలిగివున్నాడు. ఆపదమొక్కులవాడు,అనాథరక్షకుడు, తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం నిత్యం దేశవిదేశాల నుంచి వస్తున్న భక్తులు లక్షమంది వరకు ఉంటుండగా కానుకల రూపంలో హుండీకి సమర్పిస్తున్న ఆదాయం సరాసరి 4కోట్ల రూపాయల వరకు చేకూరుతోంది.దేవదేవుడు కొలువైన కొండ క్రింద తిరుపతి నగరంలోనూ టిటిడి ఆస్తులు ఎక్కువగానే ఉన్నాయి. ఈ ఆస్తుల్లో కరకంబాడి మార్గంలోని ఉపాధ్యాయనగర్, గ్రాండ్‌వరల్డ్ పరిసరాల్లో, రేణిగుంట మార్గంలో కొరమేనుగుంట, ఆటోనగర్ పరిసరాల్లో 322 ఎకరాల వరకు స్థలాలు, టిటిడి పేరు చెబితేనే గుర్తుకు వచ్చే తిరుపతిలోనికేశవాయనగుంట, బైరాగిపట్టెడ,రైల్వేకాలనీ, అలిపిరి మార్గం, ఎంఆర్‌పల్లి, ఉల్లిపట్టెడ వంటి చోట్ల ఇలా ఉన్న స్థలాలు టిటిడివన్నట్లు సర్వే నంబర్లతో సహా టిటిడి ఎస్టేట్ విభాగం జిల్లాలోని సబ్ రిజిస్ట్రేషన్‌శాఖ కార్యాలయాల అధికారులకు మూడేళ్ల క్రిందటే నివేదికలు ఇచ్చారు. ఈ స్థలాలు అధికశాతం టిటిడివి కావడంతో వాటిని నిషేధిత జాబితాలో పొందుపర్చాలని రిజిస్ట్రేషన్ శాఖకు జాబితా అందించారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో చాలావరకు పలువురు ఇళ్ళు, అపార్టుమెంట్లు నిర్మించుకుని కాపురాలు ఉంటున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు దేవాదాయశాఖకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పొందుపర్చాలి. ఈ నిబంధన అనుసరించి ఆయా సర్వేనంబర్లను జాబితాలో పొందుపరచడం జరిగింది. కాగా దేవునికి సంబంధించి ఉన్న ఈ ఆస్తులను పూర్తిగా పరిరక్షించే విషయంలో జియోఫెన్సింగ్ కూడా చేపట్టినా పూర్తిస్థాయిలో జరగలేదనేది సమాచారం. 1974వ సంవత్సరం నుంచి 2014 సంవత్సరం మధ్య కాలంలో ఆయా సంవత్సరాల్లో అధికారంలో ఉన్న పలు రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో టిటిడి దేశవ్యాప్తంగా 113 ఆస్తులను వదులుకున్నట్లు కూడా గతంలోనే గుర్తించారు. ప్రస్తుత టిటిడి నూతన బోర్డులో అవగాహన ఉన్న బోర్డు సభ్యులు కూడా ఉండటంతో దేవుని ఆస్తుల పరిరక్షణపై తొలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

17-11pg2exHMNWJQE.qxd:17-11pg2exHMNWJQE.qxd 01/01/01 9:48 AM Page 1





శనివారం న్యూఢిల్లీలో హిందుస్థాన్ టైమ్స్‌లీడర్‌షిప్ సమ్మిట్‌కు హాజరైన ప్రధాని మోడీ

# గరంగరంగా 'జీరో' అవర్

>> సరళి, సాంస్క ృతిక సామాజిక చారిత్రక సంబంధాలన్నీ రాజమహేంద్రవరం తోనే మండపేటకు ముడిపడి ఉన్నాయన్నారు. విద్యా, వైద్య ,ఆరోగ్య, వాణిజ్య అవసరాల కోసం అనునిత్యం మండపేట నియోజవర్గ ప్రజలు రాజమహేంద్రవరం వెళ్లి వస్తూ ఉంటారన్నారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న తూర్పుగోదావరి జిల్లాలో మండపేట నియోజకవర్గాన్ని విలీనం చేయాలని కోరారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 43 మంది జగన్ ప్రభుత్వంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. పనులు చేసి డబ్బులు రాక పోతే అప్పులు చేసి, బ్యాంక్‌లు అప్పులు ఇవ్వక చనిపోయారన్నారు. ఈ భూమి మీద జగన్ అనే వ్యక్తి ఉన్నత కాలం ఈ రాష్ట్రం సర్వనాశనం అవుతుందంటూ వ్యాఖ్యలు చేశారు. 1983 నుండి నేను కాంట్రాక్టు చేస్తున్నాను. ఇంత దుర్మార్గమైన, రాక్షస రాష్ట్ర ప్రభుత్వం దగ్గర, జగన్ ప్రభుత్వం దగ్గర చేయలేదు. జగన్ పెట్టిన బాధలకు నేను అయితే 10 సార్లు సూసైడ్ చేసుకోవాలి. ఐదు సార్లు హార్ట్ ఎటాక్ వచ్చి బ్రతికిన వ్యక్తిని. ఈ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడు అసెంబ్లీకి వస్తాడా అని ఎదురు చూస్తున్న పిలిపించండి. 201924 వరకు రాక్షస పాలన జరిగింద్ధి అంటూ విష్ణుకుమార్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడ్కో హౌసింగ్‌పై లఘు చర్చను విష్ణుకుమార్ రాజు ప్రారంభించారు. జగన్ చేసిన దోపిడీకి సంబంధించిన అంశంపై.. వైసీపీ నేతలు తాను చెప్పేది వింటే సిగ్గుతో చస్తారన్నారు. ప్రధాని ప్రతి ఇంటికి లక్షన్నర సబ్సిడీ ఇస్తాము అని చెప్పాక.. ఏపీకి 7 లక్షల 1 వెయ్యి 400 ఇళ్లను కేంద్రం కేటాయించిందని తెలిపారు. 5లక్షలు ఇళ్లకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇవ్వడంతోపాటుప్రభుత్వం లక్షన్నర్ సబ్సిడీ ఇచ్చి టీడ్కో ద్వారా చేశారన్నారు. 5 లక్షలు ఇళ్లలో 4లక్షల 54 వేల 706 ఇల్లకు టెండర్‌లు పిలిచారన్నారు. 3 లక్షలు 13 వేలు ఇళ్ల గ్రాంట్ అయితే నా ఎస్సీలు, బీసీలు అని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక 2 లక్షల 38 వేల 360 ఇళ్ల క్యాన్సిల్‌చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ మారాక కాంట్రాక్టర్‌లకు పేమెంట్‌లు ఆపేశారని విష్ణుకుమార్ రాజు సభలో పేర్కొన్నారు.

# గుంతలులేని రోడ్లు సంక్రాంతికి రెడీ

>> మిగిలిన రూ.11.16 కోట్లకు సంబంధించిన పనుల ప్రతిపాదనలు మరో దశలో కేటాయించనున్నారు. ఈ రూ. 198.84 కోట్లలో రాష్ట్ర హైవే పనులకు సంబంధించి రూ. 50.46 కోట్లు, జిల్లా ప్రధాన రహదారులకు సంబంధించి రూ.148.38 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. మొత్తం 1839 పనుల్లో 687 మైనర్ మరమ్మతులు, 473 తీవ్రమైన గుంతలు, 679 ముళ్ల కంచెలకు సంబంధించిన పనులు ఉన్నాయన్నారు. ఈ పనులను 3 దశలలో చేపట్టడానికి ఇప్పటికే ప్రతిపాదించడం జరిగిందన్నారు. అలాగే జిల్లా ప్రధాన రహదారులు, మరియు రాష్ట్రహైవేలకు డిజాస్టర్ మేనేజ్ మెంట్ కింద రూ.140 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో జిల్లా ప్రధాన రహదారులకు సంబంధించి 1766 కి.మీ గానూ 350 పనుల కోసం రూ.92.75 కోట్లు, రాష్ట్ర హైవేలకు సంబంధించి 796 కి.మీ గానూ 128 పనుల కోసం రూ. 47.25 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఆగష్టు - సెప్టెంబర్ నెలల్లో వర్షాలు, వరదలవల్ల తీవ్రంగా ధ్వంసమైన రాష్ట్ర హైవేల్లో సీడీ వర్క్‌లు మరియు జిల్లా ప్రధాన రహదారులను శాశ్వత ప్రాతిపదికన తిరిగి పునర్ నిర్మించడానికి డిజాస్టర్ మేనేజ్ మెంట్ కింద రూ. 220.41 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో రాష్ట్ర హైవేలకు సంబంధించి రూ. 102.30 కోట్లతో 75 పనులను జిల్లా ప్రధాన రోడ్లకు సంబంధించి 118.10కోట్లతో 145 పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఇప్పటికే ప్రభుత్వం కేటాయించిన రూ. 290 కోట్లలో.. మంజూరైన రూ.283 కోట్లతో ప్రస్తుతం 1650 పనులను ప్రారంభించగా, దానిలో దాదాపుగా 700కి.మీ మరమ్మతులు పూర్తి చేశామన్నారు.

# మానవవనరులు పెరగాలి

>> ఎంతైనా ఉందన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ అనే విధానాన్ని తీసు కొస్తున్నామని దేశంలోనే ఇది తొలిసారిగా అమలు చేస్తున్నామన్నారు. తద్వారా ప్రజా సేవలను చివరి వ్యక్తి వరకు అందించాలన్నది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ యుగంలో సమాచారమే ఓ పెద్ద నిధి అని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ టెక్నాలజీలను ఉపయోగించి అన్ని రంగాల్లో పరిష్కారాలు వెతకొచ్చని తెలిపారు. ఒక స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలో ఏ మూల ఉన్నా మన పనులు చేసుకుంటూ పోవచ్చు అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. .పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ కల్పన జరగాలని. మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యాల అభివృద్ధి జరగాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని 1వ తరగతి నుంచే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. నీటికి భద్రత సృష్టించుకోవాల న్నారు. బీజేపీకి వాజ్ పేయి పునాదులు వేస్తే, నరేంద్రమోడి బలోపేతం చేశారన్నారు. మోడీ నేతృత్వంలో దేశం ఆర్థికంగా బలంగా తయారవుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రపంచంలో భారతదేశం రెండు, మూడు స్థానాల్లో ఉంటుందన్నారు. నరేంద్రమోడి మా లీడర్, ఆయన ఆధ్వర్యంలో ముందుకు వెళ్తాం. హర్యానా సీఎం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధాని ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి సీఎంల సమావేశం జరిగింది. నాలుగు గంటల పాటు జరిగిన సమావేశంలో 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం అవ్వాలనే విషయంపై మోడి అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి వచ్చింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కళ్యాణ్ మూడు పార్టీలను కలిపారు. దాని ఫలితం ఇప్పుడు చూశాం. ఆంధ్రప్రదేశ్ ఫలితాలు ఏకపక్షంగా వీస్తాయని మేము ముందుగానే ఊహించాం. జాతీయ స్థాయిలో కూడా బీజేపీకి పూర్తి మెజారిటీ వస్తుందని అనుకున్నాం. కూటమిలో ఎటువంటి సమస్యలు లేవు, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతాం. మా కూటమి దీర్ఘకాలం కొనసాగుతుంద్ధి అని స్పష్టం చేశారు. ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి వచ్చిందని వివరించారు. ప్రభుత్వ వ్యతిరేకఓటు చీలకుండా పవన్ కళ్యాణ్ మూడు పార్టీలను కలిపారన్నారు. దాని ఫలితమే కూటమి ప్రభుత్వం ఏర్పాటు అని చెప్పారు.

# రామ్మూర్తి నాయుడు కన్నుమూత

>> ఆసుపత్రికి వచ్చారు. రామ్మూర్తి నాయుడుకు భార్య ఇందిర, కుమారులు నారా రోహిత్, నారా గిరీష్‌లు ఉన్నారు. నారా రోహిత్ తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ హీరోగా కొనసాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడైన నారా రామ్మూర్తి నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి 1994 నుంచి 1999 వరకు చంద్రగిరి ఎమ్మెల్యేగా పనిచేశారు. గతకొన్ని సంవత్సరాలుగా శ్వాసకోశ సమస్యలతో రామ్మూర్తి నాయుడు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పలుమార్లు ఆసుపత్రిలో చేరి వెంటిలేటర్ సపోర్టుతో చికిత్స తీసుకున్నారు. అనారోగ్య సమస్యలతో రాజకీయాలకు సైతం దూరంగా ఉన్న రామ్మూర్తి నాయుడుకు ఈనెల 14వ తేదీన గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. శనివారం ఉదయంనుంచే రామ్మూర్తి నాయుడు పరిస్థితి విషమంగా ఉండగా, కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకున్నారు. చివరికి డాక్టర్లు మధ్యాహ్నం ఆయన మ ృతిచెందినట్లు ప్రకటించారు. రామ్మూర్తి నాయుడు మరణవార్త తెలిసి ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్, రామ్మూర్తి నాయుడు కుమారుడు, సినీహీరో నారా రోహిత్‌లు ఆసుపత్రికి చేరుకొని డాక్టర్లతో సమావేశమయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం నారా చంద్రబాబు నాయుడు తన తమ్ముడి మరణవార్త తెలుసుకొని మహారాష్ట్ర ఎన్నికల పర్యటనను రద్దు చేసుకొని హుటాహుటిన నగరానికి చేరుకున్నారు. శనివారం సాయంత్రం నేరుగా ఏఐజీ ఆసుపత్రికి వచ్చిన చంద్రబాబు నాయుడు తన తమ్ముడికి నివాళులర్పించారు. రామ్మూర్తి నాయుడు భౌతికఖాయాన్ని తమ సొంతగ్రామం నారావారిపల్లెకు తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు ఆదివారం నారావారిపల్లెలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఏఐజీ ఆసుపత్రికి వచ్చిన వారిలో మాజీ సిజెఐ ఎన్‌వి రమణ, సినీనటుడు, ఎమ్మెల్యే బాలక్రిష్ణ, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల తోపాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు.

**పరిపూర్ణ మనస్సుతో ప్రజలకు సేవ చేసిన నాయకుడు : చంద్రబాబు నాయుడు:** తమ సోదరుడి మ ృతి తమ కుటుంబంలో విషాదాన్ని నింపిందని, రామ్మూర్తి నాయుడు ఆత్మకు శాంతి కలుగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన బాధను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. రామ్మూర్తి నాయుడు ప్రజా జీవితంలో పరిపూర్ణ మనస్సుతో సేవలు అందించాడని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మ ృతిపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. తన చిన్నాన్న మ ృతి తీవ్ర విషాదాన్ని నింపిందని, రామ్మూర్తి నాయుడుతో తన చిన్ననాటి విషయాలను గుర్తు చేసుకుంటూ మంత్రి నారా లోకేష్ సంతాపం తెలిపారు. దుఖంలో ఉన్న తన చిన్నమ్మ, సోదరులు ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

### మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సంతాపం

**విజయవాడ,నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. నారా రామ్మూర్తినాయుడు మృతి ఆయన కుటుంబంతో పాటు, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మరో ధైర్యం ఇవ్వాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

### మంత్రి కందుల దుర్గేష్ సంతాపం

మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణంపై రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్.తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరమన్నారు. పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి పేర్కొన్నారు.

# కస్తూరి అరెస్టు

>> క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్టుచేసి చెన్నైకి తరలించారు. వివరాలు ఇలావున్నాయి. తెలుగు జాతి మహిళలు 300 సంవత్సరాల క్రితం తమిళనాడులో అంతఃపురంలో రాణుల వద్ద చెలికత్తెలుగా పనిచేసేందుకు వచ్చి అక్కడే స్థిరపడి, ఇప్పుడు తమిళనాడు తమదని అంటున్నారని కొన్ని రోజుల క్రితం కస్తూరి చెన్నైలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఈ వ్యాఖ్యలు అటు తమిళనాడు ఇటు తెలుగు రాష్ట్రాల్లో దుమారం రేపాయి. దీనిపై భగ్గుమన్న తెలుగువారు, తెలుగు భాషాభిమానులు కస్తూరిపై అటు తమిళనాడు ఇటు ఏపిలో పలుచోట్ల పోలీసులకు ఫిర్యాదులు చేయడంతో కొన్నిచోట్ల కేసులు నమోదయ్యాయి. అయితే దీనిపై కస్తూరి క్షమాపణలు చెప్పినా వివాదం సద్దుమణగలేదు. ఆమెపై ఆందోళనకారుల కోపం చల్లారలేదు. దీంతో ఆమె తనపై నమోదైన కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని మధురై కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా కోర్టు దీనిని తిరస్కరించింది. దీని తరువాత కస్తూరి పోలీసుల అరెస్టు నుంచి తప్పించుకునేందుకు అజ్ఞాతంలో వెళ్లింది. ఇదే సమయంలో ఆమెను అరెస్టు చేసేందుకు చెన్నై క్రైం బ్రాంచ్ పోలీసులు అటు తమిళనాడు ఇటు ఏపిలో గాలింపు చేబట్టారు.

చివరగా ఆమె హైదరా బాద్‌లోని గచ్చిబౌలిలో వున్నట్లు సమాచారం అందడంతో చెన్నై క్రైం బ్రాంచ్ పోలీసు బృందం అక్కడికి వెళ్లి అరెస్టు చేసింది. ఈ సందర్భంగా గచ్చిబౌలిలో ఆమె వుంటున్న ప్రాంతంలో కొంత హైడ్రామా చోటు చేసుకుంది. అయితే స్థానిక పోలీసుల సహకారంతో చెన్నై పోలీసులు ఎలాంటి హంగామాకు తావివ్వకుండా చూసి కస్తూరిని తమ వెంట తీసుకుని చెన్నైకి తరలించారు.



శనివారం హైదరాబాద్‌లో రామ్మూర్తి నాయుడు కుమారులను ఓదార్చుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

# 3దేశాల పర్యటనకు ప్రధాని మోడీ

>> ప్రత్యేక ఆహ్వానితునిగా వెళతారు. నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానంమేరకు మొట్టమొదటిసారిగా మోడీ ఆదేశంలో పర్యటిస్తున్నారు. అంతేకాకుండా ఆదేశ అత్యున్నత పురస్కారాన్ని కూడా అందుకుంటున్నారు. పశ్చిమాఫ్రికా ప్రాంతంలో భారత్‌కు కీలక భాగస్వామిగా ఉన్న నైజీరియాలోపర్యటనతో రెండుదేశాల బంధం మరింత పటిష్టం అవుతుందని శనివారం బయలుదేరేముందు ప్రధాని తన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. ప్రధానిమోడీ అక్కడే భారత సంతతితో కూడా ముఖాముఖి నిర్వహిస్తారు. జి20 సదస్సులో పాల్గొనేందుకు ప్రత్యేక ఆహ్వానితునిగా ప్రధాని బ్రెజిల్‌లో పర్యటిస్తారు. గత ఏడాది నిర్వహించిన జి20 సదస్సుతో భారత ప్రతిష్ట అంతర్జాతీయంగా ఇనుమడింపచేసింది. జి20 సదస్సుతోనే భారత్‌ప్రాధాన్యతలను కూడా ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ ఏడాది బ్రెజిల్‌లో సజరిగే సదస్సులో కూడా భారత్ తన ప్రాధామ్యాలను వివరించనున్నట్లుతెలిపారు. ఒకేపుడమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు నినాదంతో భారత్ వ్యవ హరిస్తుందని ప్రధాని తన పోస్టులో వివరించారు. ఈసదస్సు సందర్భంగానే వివిధ దేశాల అధినేతలతో ప్రధాని ద్వైపాక్షిక భేటీ నిర్వహిస్తారు. ఆ తర్వాత గయానా దేశంలో పర్యటిస్తారు. ఆదేశ అధ్యక్షుడు మహ్మద్‌ఇర్ఫాన్‌ఆలీ ఆహ్వానంమేరకు మొట్టమొదటిసారి భారత ప్రధానమంత్రి పర్యటనకు వెళుతున్నట్లు విదేశాంగ శాఖప్రకటించింది. గడచిన 50 ఏళ్లలో భారత ప్రముఖులెవ్వరూ కూడా గయానాలో పర్యటించిన సందర్భాలులేవు. రెండుదేశాలమధ్య సంబంధాలు బలోపేతం అయ్యేందుకు ఇరుదేశాల సంస్కృతి, వారసత్వం విలువలను పరస్పరం మార్పిడిచేసుకునేందుకు ఈపర్యటన దోహదంచేస్తుందని అన్నారు.

ఈపర్యటనలోనే ప్రధానిమోడీ ఇతర కరీబియన్‌దేశాల ప్రముఖులను కలుసుకుంటారు. అక్కడే భారత్ కారికోమ్ రెండోసదస్సులో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ బంధం కరీబియన్ దేశాలతో భారత్ సంబంధాలను మరింతశక్తివంతంచేస్తుందని ప్రధాని తన సోషల్‌మీడి ఆపోస్టులో పేర్కొన్నారు.

# రైతులకు మరిన్ని వ్యవసాయ కనెక్షన్లు

>> ఈ ఐదేళ్ల పాలనలో రూ.4 వేల చొప్పున కట్టాల్సిన దుస్థితికి తెచ్చారు. అవసరమైన మేర కొత్తగా 220 కేవీ సబ్‌స్టేషన్లు నిర్మించలేదు అని విమర్శించారు. భాజపా శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ జగన్ హయాంలో జరిగిందంతా విధ్వంసమే . 30 ఏళ్ల అమల్లో ఉండాల్సిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసుకున్నారు. అంతమంది సలహాదారులుండి రాష్ట్రానికి నష్టం కలిగించే ఇలాంటి సలహాలు ఇచ్చినందున వాళ్ల పొందిన జీతాలన్నీ రికవరీ చేయాలి అన్నారు. జగన్ అమలుచేసిన విద్యుత్ విధానాలు పీపీఏల రద్దు వల్ల ప్రజలపై భారం పడడంతో పాటు పెట్టు బడిదారుల ముందు రాష్ట్రం చులకనైపోయిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శిం చారు. త్వరగా హరిత విద్యుత్‌కు మారల్సి ఉందని, ఇందుకు సీఎం చర్యలు తీసుకుంటు న్నారన్నారు. కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి మాట్లా డుతూ జగన్ హయాంలో ప్రజలు ఉంగరాలు, బంగారు నగలు అమ్ముకుని విద్యుత్ బిల్లులు కట్టారని వాపోయారు. వైకాపా ఓటమికి విద్యుత్ బిల్లుల భారమూ కీలక కారణమని విశ్లేషించారు.



శనివారం జస్టిస్ అమర్నాథ్ గౌడ్‌కు పురస్కారాన్ని అందజేస్తున్న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్‌గౌడ్ అరుదైన రికార్డు

### అత్యధిక కేసులు పరిష్కరించి రికార్డ్ సృష్టించిన న్యాయమూర్తి

### తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న అమర్నాథ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు16:** త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్‌గౌడ్‌కు అరుదైన రికార్డు దక్కింది. న్యాయమూర్తిగా అత్యధిక సేవలు పరిష్కరించి జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్ రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా శనివారం ఆయన పురస్కారం అందుకున్నారు. మరోవైపు జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్‌కు యూకే వండర్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు దక్కింది. 2017 నుంచి ఇప్పటి వరకు 92వేల కేసులు జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్ పరిష్కరించారు. హైదరాబాద్ వాసి అయిన జస్టిస్ అమర్నాథ్‌గౌడ్... న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలోనే 2017లో సుప్రీంకోర్టు కొలీజియం ఆయన్ను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నియమించింది. ఆ తర్వాత త్రిపుర హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తన బెంచ్‌లో కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని జస్టిస్ అమర్నాథ్‌గౌడ్ తెలిపారు.

### రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సజ్జల

>> పార్టీ నిర్మాణంలో మార్పులు చేర్పులు చేస్తున్నారు. తాజాగా వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులను కూడా నేడు నియమించారు. జగన్ ఆదేశాలతో రాష్ట్ర కార్యదర్శులుగా కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ, బొడ్డేడ ప్రసాద్ లను నియమించారు. కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లాకు చెందిన నేత, బొడ్డే ప్రసాద్ అనకాపల్లి జిల్లాకు చెందినవారు. ముఖ్యంగా, ఇటీవల ఒంగోలు నియోజకవర్గ సీనియర్ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి వైకాంగ్రెస్‌కు రాజీనామా చేసి జనసేనలో చేరిన నేపథ్యంలో ఒంగోలు నియోజకవర్గానికి కూడా ఇన్చార్జిని నియమించారు. ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్తగా చుండూరు రవిని నియమిస్తూ జగన్ ఆదేశాలు ఇచ్చారు.

### చంద్రబాబుకు ఫోన్ చేసి పరామర్శించిన రాహుల్ గాంధీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబరు16:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన తమ్ముడు నారా రామ్మూర్తినాయుడి మృతితో తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ నేపథ్యంలో చంద్రబాబుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేసి పరామర్శించారు.

## వారం - వర్జ్యం

తేది : 17-11-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
విదియ రా.9.07
రోహిణి సా.5.22
వర్జ్యం:ఉ.10.04-11.32, 2)రా.10.36-12.06
దు.సా.4.06-4.51
శుభసమయం: ఉ.8.30-9.30, 2) సా.5.50-6.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సన్నిహితులతో తగాదాలు ఏర్పడవచ్చు.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. వాహనాలు, స్థలాలు కొనుగోలుచేస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**సింహం:** బంధువులతో అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు. మెలుకువ చాలా అవసరం.

**కన్య :** సోదరుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. చర్చా గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** కుటుంబ సభ్యుల సాయంతో ముందుకు సాగుతారు. దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** సన్నిహితులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. సంతానం నాకు నూతన విద్యావకాశాలు.

**ధనుస్సు:** మీ మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకొని ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మకరం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**కుంభం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మీనం :** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. దూర ప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 610700
2nd Prize Rs.7000/- 04031
3rd Prize Rs.3500/-
13182 14575 16548 29716 53416
57871 75121 80663 80704 92013
4th Prize Rs.200/-
0431 0620 2690 2957 3179
5326 6041 6557 6916 7935
5th Prize Rs.100/-
0980 1432 2331 3868 7267
7523 7997 8480 9710 9950
6th Prize Rs.50/-
0069 1674 3021 5088 6868 8062
0228 1780 3149 5134 6875 8064
0233 1800 3381 5195 6904 8205
0325 1927 3618 5290 6977 8239
0350 2004 3884 5550 7137 8382
0366 2093 4030 5823 7167 8400
0613 2099 4085 5842 7189 8447
0661 2448 4115 6005 7290 8562
0753 2531 4151 6074 7361 8826
0871 2551 4401 6116 7414 8962
0924 2572 4438 6282 7499 8969
1197 2669 4468 6391 7537 9034
1209 2674 4705 6424 7550 9200
1451 2741 4845 6468 7847 9814
1538 2748 4878 6632 7875 9845
1581 2853 4912 6796 7885
1652 2904 4969 6826 7953

SINGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 291252
2nd Prize Rs.7000/- 51817
3rd Prize Rs.3500/-
03258 07188 17442 17802 20863
28809 32295 45601 51138 90940
4th Prize Rs.200/-
1163 3111 3279 3537 4504
4793 6995 7154 7862 9534
5th Prize Rs.100/-
1672 5010 6060 8423 8793
8897 9090 9429 9628 9693
6th Prize Rs.50/-
0228 1213 3081 4595 6215 8266
0584 1221 3135 4669 6247 8299
0613 1249 3215 5013 6313 8369
0711 1392 3238 5043 6604 8377
0732 1686 3247 5080 6693 8398
0772 1842 3281 5132 6811 8458
0798 2104 3371 5256 6843 8661
0938 2135 3507 5282 6951 9211
0976 2673 3555 5292 7100 9247
1012 2692 3629 5313 7335 9366
1047 2701 3656 5336 7443 9588
1051 2702 3958 5459 7450 9711
1095 2725 4097 5538 7511 9857
1141 2787 4309 5550 7533 9975
1164 2798 4365 5820 7800 9983
1181 2799 4433 6117 7825
1184 2908 4524 6138 8172

KUIL SERIES Dr No:20
1st Prize Rs.100000/- 831095
2nd Prize Rs.7000/- 43848
3rd Prize Rs.3500/-
17570 18342 19500 32764 38502
39456 59816 68866 82292 92147
4th Prize Rs.200/-
0174 0395 2784 4648 4711
6312 7551 8316 8430 9465
5th Prize Rs.100/-
1170 1672 2518 4304 5279
5977 7261 8170 9422 9924
6th Prize Rs.50/-
0084 2500 4467 6174 7113 9068
0118 2761 4550 6233 7310 9079
0304 2905 4624 6243 7316 9181
0315 3034 4653 6319 7514 9262
0455 3133 4706 6412 7561 9304
0534 3220 4757 6425 8282 9414
0705 3278 4846 6438 8482 9451
0713 3461 4901 6441 8491 9489
0780 3635 5172 6444 8496 9626
1117 3792 5385 6468 8507 9834
1302 3817 5484 6494 8513 9853
1432 3847 5530 6515 8580 9890
1525 3866 5638 6594 8619 9919
1858 3889 5726 6601 8754 9926
1969 4136 5976 6905 8791 9931
2039 4328 6090 7055 8833
2327 4405 6138 7093 8964

ROSA SERIES Dr No:20
1st Prize Rs.100000/- 972249
2nd Prize Rs.7000/- 28195
3rd Prize Rs.3500/-
14453 15894 17502 29935 33667
35806 42896 68221 80778 90979
4th Prize Rs.200/-
0392 1077 1599 2018 2309
3909 4568 6272 6905 9396
5th Prize Rs.100/-
0533 0799 0921 3572 4420
5279 5842 7448 9400 9856
6th Prize Rs.50/-
0112 2009 3786 4775 6242 8305
0202 2041 3899 4855 6254 8377
0235 2138 4028 4867 6329 8571
0504 2352 4163 4920 6520 8861
0845 2449 4202 5097 6756 8862
0846 2471 4232 5241 6771 8876
0887 2756 4297 5277 6970 8984
1178 2801 4321 5297 7034 9012
1192 2860 4334 5321 7195 9072
1293 2934 4353 5326 7452 9331
1403 2965 4416 5525 7705 9387
1626 3266 4445 5546 7867 9398
1691 3323 4551 5622 8089 9722
1758 3513 4679 5871 8095 9779
1948 3536 4737 5926 8110 9974
1952 3551 4760 5957 8117
1988 3709 4771 6222 8212

DEAR SERIES Dr No:20
1st Prize Rs.100000/- 335180
2nd Prize Rs.7000/- 58070
3rd Prize Rs.3500/-
10692 45483 48413 62676 64025
73590 74081 75208 93969 95785
4th Prize Rs.200/-
0276 2811 2982 3120 3205
3740 4266 5112 7978 8165
5th Prize Rs.100/-
0139 1727 2820 3194 4247
4378 5619 5622 5737 8960
6th Prize Rs.50/-
0101 2276 3525 4726 6687 8511
0129 2410 3530 4908 6843 8549
0236 2478 3623 5251 6964 8597
0252 2516 3625 5488 7061 9040
0326 2668 3665 5605 7330 9155
0355 2720 3721 5824 7338 9231
0958 2852 3734 5866 7354 9249
1230 3000 3774 5912 7423 9292
1235 3028 3895 5993 7424 9367
1244 3150 3899 6287 7427 9423
1368 3243 4038 6361 7464 9461
1483 3251 4106 6466 7545 9650
1574 3345 4235 6494 7788 9713
1577 3374 4320 6539 7808 9800
1881 3415 4324 6635 7837 9900
1907 3439 4543 6652 8149
2197 3497 4606 6677 8242

THANGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 644577
2nd Prize Rs.7000/- 03367
3rd Prize Rs.3500/-
29064 46049 55932 61884 66718
71571 85449 98383 98742 99259
4th Prize Rs.200/-
1011 2344 3085 3779 4861
5056 6518 6895 6939 9733
5th Prize Rs.100/-
0070 0319 0744 2368 3427
3895 4392 4719 8859 8977
6th Prize Rs.50/-
0076 1784 3337 5557 6896 8545
0111 1799 3339 5763 6906 8896
0196 1942 3407 5838 6967 9229
0292 2007 3494 5858 7036 9371
0420 2059 3572 5876 7156 9407
0677 2110 3588 6072 7231 9419
0689 2211 3602 6086 7267 9542
0757 2261 3647 6215 7362 9579
0845 2282 3772 6248 7645 9640
0963 2427 4424 6258 7831 9688
0996 2749 4563 6321 7858 9728
1164 2779 4967 6362 7889 9803
1211 2883 5100 6539 8001 9823
1370 3016 5144 6561 8174 9847
1422 3229 5368 6663 8182 9874
1429 3299 5404 6687 8206
1444 3320 5428 6723 8234

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 382938
2nd Prize Rs.7000/- 12287
3rd Prize Rs.3500/-
07183 09996 12278 12555 28772
34507 38574 55161 60989 61472
4th Prize Rs.200/-
1324 3029 3080 3397 4144
5134 6109 6936 7983 8465
5th Prize Rs.100/-
1509 2148 3387 4779 6017
6412 7464 8071 8098 9457
6th Prize Rs.50/-
0008 1869 3498 5597 7033 8282
0314 2054 3547 5869 7055 8331
0323 2129 3556 6046 7075 8345
0350 2134 3693 6128 7209 8451
0384 2428 3715 6136 7378 8468
0463 2572 3833 6167 7442 8505
0832 2599 3915 6192 7450 8565
0860 2607 4101 6224 7460 8624
0983 2676 4130 6331 7491 8827
1075 2754 4133 6456 7556 9083
1163 2794 4166 6512 7593 9196
1198 2913 4169 6774 7640 9429
1403 2977 4648 6836 7642 9520
1562 3179 5126 6885 7732 9553
1723 3182 5301 6947 8073 9919
1726 3218 5422 6961 8178
1727 3303 5453 7015 8189

NALLANERAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 955192
2nd Prize Rs.7000/- 15173
3rd Prize Rs.3500/-
07064 12433 14929 37096 40363
77131 78516 85148 85376 92268
4th Prize Rs.200/-
0512 0711 1282 5204 6832
6977 7260 7370 8028 8526
5th Prize Rs.100/-
0412 1339 1363 3085 4860
5159 5190 5615 9165 9738
6th Prize Rs.50/-
0031 1522 3264 4335 6762 8230
0178 1547 3280 4347 6776 8347
0221 1551 3438 4395 6792 8588
0322 1769 3456 4579 6801 8758
0393 1813 3475 4599 7008 8886
0534 1847 3511 5024 7310 8911
0601 2021 3592 5083 7444 9012
0637 2126 3595 5147 7515 9056
0665 2150 3645 5196 7553 9142
0762 2162 3740 5206 7608 9150
0815 2297 3761 5422 7633 9161
0985 2412 3800 5588 7657 9336
1093 2610 3842 5798 7731 9538
1164 3025 3855 6038 8087 9737
1196 3074 3896 6043 8091 9861
1433 3124 4135 6265 8145
1494 3127 4266 6552 8160

KUMARAN SERIES Dr No:20
1st Prize Rs.100000/- 265920
2nd Prize Rs.7000/- 53744
3rd Prize Rs.3500/-
01544 06261 09361 22632 41194
51488 51688 60626 61165 64231
4th Prize Rs.200/-
0865 1289 3553 4651 6267
7285 7380 7609 7621 9605
5th Prize Rs.100/-
1050 3704 4894 5108 5378
5574 5944 6665 7510 7552
6th Prize Rs.50/-
0038 1953 3882 6249 7967 9046
0147 1973 3887 6304 7969 9081
0172 1975 3933 6437 8040 9125
0261 2111 4014 6565 8189 9289
0316 2344 4442 6635 8281 9326
0339 2531 4443 6697 8305 9347
0354 2623 4460 6803 8392 9383
0468 2969 4530 6823 8435 9647
0667 2972 4574 6843 8454 9694
1250 2984 4577 6935 8525 9721
1358 3114 4600 7146 8528 9813
1458 3217 4610 7526 8541 9842
1494 3470 5001 7729 8672 9941
1496 3557 5214 7813 8811 9959
1512 3594 5343 7854 9016 9967
1699 3607 6102 7896 9018
1843 3666 6129 7965 9024

VISHNU SERIES Dr No:20
1st Prize Rs.100000/- 147725
2nd Prize Rs.7000/- 43225
3rd Prize Rs.3500/-
06959 08668 17939 31883 41198
48838 51424 67950 75573 78565
4th Prize Rs.200/-
1443 2052 2194 3084 3333
3984 5003 5229 7384 9809
5th Prize Rs.100/-
0187 0933 0982 2515 3418
3612 4159 8746 9170 9620
6th Prize Rs.50/-
0185 1796 3655 4910 6408 8534
0398 1899 3682 5233 6410 8558
0443 2002 3706 5283 6482 8615
0526 2040 3737 5284 6593 8625
0619 2044 3972 5473 6644 8626
0661 2172 4004 5481 6684 8648
0716 2355 4032 5492 6967 8933
0964 2564 4088 5678 7356 9113
1107 2612 4110 5680 7548 9186
1202 2626 4208 5744 7850 9349
1258 2653 4270 5760 7914 9487
1278 2693 4330 5823 8078 9536
1280 2787 4386 5904 8141 9549
1366 3120 4481 6019 8157 9568
1406 3148 4484 6095 8183 9730
1583 3543 4567 6124 8229
1635 3601 4569 6158 8262

SWARNALAXMI SERIES Dr No:20
1st Prize Rs.100000/- 735631
2nd Prize Rs.7000/- 46132
3rd Prize Rs.3500/-
13811 24502 35197 35978 46949
57984 68810 79224 81927 92755
4th Prize Rs.200/-
0245 2585 4056 4869 5743
5905 7989 9136 9166 9170
5th Prize Rs.100/-
1292 1319 2152 3595 5390
5498 7678 7828 9116 9817
6th Prize Rs.50/-
0098 1855 2904 5095 6295 8391
0183 1882 3410 5182 6299 8530
0195 1884 3448 5267 6451 8734
0320 1888 3741 5324 6476 8762
0342 1899 3808 5397 6508 8786
0348 1900 3850 5404 6800 8823
0500 2032 4070 5484 6894 8935
0842 2178 4121 5510 6979 9156
1078 2238 4183 5544 7313 9171
1209 2276 4265 5574 7323 9332
1326 2388 4307 5617 7637 9636
1376 2532 4410 5711 7648 9716
1532 2563 4500 5713 7679 9728
1548 2611 4668 5962 7805 9834
1569 2630 4771 6097 8343 9899
1587 2644 4913 6232 8350
1850 2816 5025 6270 8385

LION SERIES Dr No:20
1st Prize Rs.100000/- 434530
2nd Prize Rs.7000/- 56474
3rd Prize Rs.3500/-
12422 12778 23415 23791 45720
56919 67898 78826 89483 91437
4th Prize Rs.200/-
0111 0531 0863 1677 1696
2001 2552 2599 3269 9896
5th Prize Rs.100/-
0663 1975 5970 6969 7233
8317 8961 9318 9685 9943
6th Prize Rs.50/-
0094 1103 3309 5180 6639 8252
0144 1350 3328 5253 6642 8403
0148 1361 3430 5324 6701 8419
0214 1656 3628 5342 6771 8462
0216 2125 3673 5358 6780 8491
0289 2159 3845 5512 6824 8647
0407 2176 3900 5600 6959 8943
0421 2268 3960 5612 7039 8960
0456 2269 4136 5728 7047 9022
0461 2438 4319 5931 7172 9191
0722 2516 4391 6151 7234 9216
0757 2658 4435 6159 7265 9393
0772 2774 4574 6329 7317 9492
0814 2968 4948 6407 7588 9863
0895 3140 4979 6466 7767 9893
1076 3147 5125 6494 8107
1083 3250 5129 6534 8162

17-11Pg3exHMNWJQETP.qxd:17-11Pg3exHMNWJQETP.qxd 01/01/01 9:47 AM Page 1



## పత్రికా స్వేచ్ఛను కాపాడటం అందరి బాధ్యత

### - పాత్రికేయ రంగం నిష్పక్షపాతంగా ఉండాలి

### - మంత్రి దుర్గేష్

**విజయవాడ నవంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజ పురోగతికి సమాజ చైతన్యానికి పత్రికల ఆవశ్యకత ప్రధానమని జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పర్యాటలక సాంస్కృతిక , సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి పాత్రికేయులు చేసే కార్యక్రమాలు మార్గదర్శకమని పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడే బాధ్యత అందరిపై ఉందని , ముఖ్యంగా రాజకీయ నాయకులపై ఉందని తెలిపారు. పత్రికలు పదికాలాలపాటు నిలబడితో తద్వారా చైతన్యం తీసుకొచ్చేందుకు అవకాశముంటుందన్నారు. మారుమూలన ఉన్న పాత్రికేయ మిత్రులు కూడా ఎన్నో సాహసోపేత కార్యక్రమాల ద్వారా ప్రజా జీవితాలను రంజింప చేస్తున్నారన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడటం తమ విద్యుక్త ధర్మంగా భావిస్తున్నామన్నారు. పాత్రికేయ రంగం నిష్పక్షపాతంగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. పత్రొకొక్క టున్న పదివేల సైన్యంబు అన్నట్లు సామాజిక చైతన్యం కోసం, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపిస్తూ నిష్పక్షపాతంగా పనిచేస్తున్న పాత్రికేయ మిత్రులందరికీ జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## సోనా కాలువలో మునిగి ఇద్దరు చిన్నారులు మృతి

**చిల్లకూరు, నవంబర్ 16, ప్రభాతవార్త** ఇద్దరు చిన్నారులు కాలువలో మునిగి మృతి చెందిన సంఘటన శనివారం తిరుపతి జిల్లా చిల్లకూరు మండల పరిధిలోని ఏరూరు గ్రామంలో చోటుచేసుకుంది. గిరిజనకాలనీకి చెందిన కుడుముల నాగేంద్ర, రావులమ్మ, కుందకూరు ఏడుకొండలు చెంచమ్మలు శనివారం పక్కనే ఉన్న నాయుడు సోనాకాలువ వద్దకు వెళ్లి బట్టలు ఉతుకుతున్న

క్రమంలో వారి వెంట వచ్చిన చిన్నారులు కుడుముల నాగేంద్రమ్మ (10), కుందకూరు చింతాలయ్య (11) ప్రమా దవశాత్తు సోనా కాలువలో మునిగి మృతి చెందారు. తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు.



జర్నలిజం,జర్నలిస్టులు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొలను పార్ధసారధి

## జర్నలిజం, జర్నలిస్టులు పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి కొలుసు పార్ధసారధి

విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి: సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం రచించిన జర్నలిజం జర్నలిస్టులు (జర్నలిజం బేసిక్స్) ప్రత్యేక పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో శనివారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆవిష్కరించారు. జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర జర్నలిస్టులకు మంత్రి పార్థసారథి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ, సీనియర్ జర్న లిస్ట్ రాజారత్నం రచించిన జర్నలిజం జర్నలిస్టులు జర్నలిజం బేసిక్స్ పుస్తకం తనను ఎంతో ఆకట్టుకుందని అన్నారు. అదే విధంగా కొత్తగా జర్నలిజం లోకి ప్రవేశించే యువకులకు ఈ పుస్తకం ఒక దిక్సూచి వలె ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిజంలో బేసిక్స్ నేను కూడా తెలుసుకోవటానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వంలో జరుగుతున్న మంచి చెడులను వివక్షతా రహితంగా ప్రభుత్వానికి తెలియజేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఎప్పుడైతే జర్నలిస్టు నిజాయితీతో, చిత్తశుద్ధితో ఉంటాడో అప్పుడే ప్రజాస్వామ్యం పది కాలాల పాటు మనగగలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం, జర్నలిస్టులు మెడకాయల మస్తాన్ రావు,బత్తుల లోకం చెప్పని నిజం ఎడిటర్ ఎస్.కె రఫీ, తెలుగుదేశం పార్టీ

మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, ఈపూరిస్ టీవీ18 డైరెక్టర్ డాక్టర్ ఈపురి శేష గిరి, వినుకొండ నజరేత్ బాబు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు ఏక సభ్య కమిషన్‌ను స్వాగతిస్తున్నాం

### - ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారం అయ్యేవరకు ఉద్యోగ నోటిఫికేషన్లు వద్దని కోరాం

### - ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వెల్లడి

**అనంతపురం, నవంబర్ 16, (ప్రభాతవార్త బ్యూరో)** ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ అంశం పరిష్కారం అయ్యేవరకు డీఎస్సీ తో పాటు ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అడిగాం. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధంగా సానుకూలంగా స్పందించి ఎస్సీ వర్గీకరణ అంశం పూర్తయ్య వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వమని ప్రకటించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం నిర్ణయాన్ని అభినందిస్తున్నామన్నారు.. శనివారం మంద కృష్ణ మాదిగ విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశం పరిష్కరించాలని పది రోజుల కిందట రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి విన్నవించ ామన్నారు. ఆ మేరకు ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య కమిషన్ ని నియమించడంతోపాటు రెండు నెలల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించింది అన్నారు. ఏకసభ్య కమిషన్ వేయడాన్ని ఎమ్మార్పీఎస్ స్వాగతిస్తోందని, సీఎం నిర్ణయాన్ని అభినంది స్తున్నామన్నారు.. గతంలో చంద్రబాబు నాయుడు సీఎం గా ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణ చేయడం వల్ల ఎందరికో మాదిగ బిడ్డలకు న్యాయం జరిగిందని, ఉద్యోగాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు.

అందుకే మాదిగలు చంద్రబాబు నాయు డుకు కృతజ్ఞతా భావం తో ఉన్నారన్నారు. నెల రోజుల్లోనే ఏక సభ్య కమిషన్ నివేదిక ఇచ్చి ఎస్సీ వర్గీకరణ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని ప్రభుత్వం కూడా ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మూడు దశాబ్దా లుగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందన్నారు. ఈ ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలు,

పోరాటాల చేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకుల ఉద్యమ స్ఫూర్తి మరువలేనన్నారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేత దాస్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

## కరవు మండలాల రైతులకు నష్ట పరిహారం :మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మంచి కబురు చెప్పారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో వర్షాలు లేక పంట నష్టపోయిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందిస్తుందని తెలిపారు.అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం తెలిపారు. 5 జిల్లాల్లోని 54 మండలాలను కరవు మండలాలను ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. 1.06 లక్షల హెక్టార్లలో పంట, 1.44 లక్షల మంది రైతులు నష్టపోయినట్లు ఇప్పటి వరకు తేలిందన్నారు. దీనికోసం రూ.159.20 కోట్లు నిధులు మంజూరు చేశామని, త్వరలోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తామన్నారు. నష్టపోయిన రైతులందరికీ పరిహారం : ఈ నెల 28 తేదీ వరకు సమగ్ర అంచనాలు వేసి నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కరవు పీడిత మండలాల అంశంపై శాసన మండలి సభ్యుల ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు. ఇప్పటికే రూ.33.3 కోట్ల ఖర్చుతో 1.92 లక్షల రైతులకు 47 వేల క్వింటాళ్ల విత్తానాలు 80 శాతం సబ్సిడీతో అందించినట్లు మంత్రి వెల్లడించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో బుడమేరు వరదలో రైతులు నష్టపోగా 20 రోజుల్లోనే రూ.320 కోట్లు ను నష్టపోయిన రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో 80 శాతం కౌలు రైతులకు నేరుగా ప్రభుత్వం పరిహారం ఇచ్చిందన్నారు. సరికొత్తగా అందుబాటులోకి వచ్చిన శాటిలైట్ సిస్టం సహా సాంకేతికతతో వర్షపాతం వివరాలను నమోదు చేస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## దోపిడీ దొంగలు అరెస్ట్ - చోరీ సొత్తు స్వాధీనం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 16, ప్రభాతవార్త:** గోపాలపురం మండలం, సాగిపాడు గ్రామంలో ఓ ఇంట్లో చోరబడి ఇద్దరు మహిళలపై దాడి చేసి దోపిడీకి పాల్పడ్డ దొంగలను అరెస్ట్ చేసినట్లు దేవరపల్లి సిఐ బి. నాగేశ్వర్ నాయక్ శనివారం తెలిపారు. గోపాలపురం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ వివరాలు వెల్లడించారు. ఈనెల 2వ తేదీ రాత్రి సాగిపాడు గ్రామంలో బమిడిపాటి శ్రీనివాస్ ఇంట్లో ఆయన లేని సమయాన్ని అదునుగా చూసుకుని ముగ్గురు గుర్తు తెలియని దుండగులు ఫేస్ మాస్కులు, టోపీలు ధరించి అతని భార్య శారదను, ఆమె తల్లి సూర్యకాంతంలపై ఇనుప రాడ్లతో విచక్షణరహితంగా కొట్టి, ఆ ఇంట్లోని 40 కాసుల బంగారం, వెండి వస్తువులు, రూ.3.50 లక్షల నగదు దోచుకుపోయిన విషయం తెల్సిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కామవరపుకోట (మం), కొండగూడెంకు చెందిన అంతరాష్ట్ర దొంగ చీకట్ల సతీష్‌ను వేరే కేసులో జంగారెడ్డిగూడెం పోలీసులు రెండ్రోజుల క్రితమే అరెస్ట్ చేసి జైలుకు పంపారని సిఐ తెలిపారు అయితే రెండవ నిందితుడైన రాజమండ్రిలోని, బొమ్మూరుకు చెందిన షేక్ బాధుల్లా షరీఫ్‌ను, మూడవ ముద్దాయి గోపాలపురం మండలం, తొక్కిరెడ్డిగూడెంకు చెందిన నక్కా కిషోర్‌లను గుడ్డిగూడెం రోడ్డులో పట్టుకున్నామన్నారు. వారు దోచుకున్న 40 కాసుల బంగారం, వెండి వస్తువులు రూ.2.70 లక్షల నగదును స్వాధీన పర్చుకున్నామన్నారు. వీరిద్దర్ని రిమాండ్ నిమిత్తం కొవ్వూరు కోర్టుకు తరలించినట్లు తెలిపారు. కాగా ఈ దోపిడి కేసులో ముద్దాయిలను అనతికాలంలోనే చాకచక్యంగా పట్టుకుని, వారి వద్ద నుంచి బంగారం, నగదు, వెండిని స్వాధీనం చేసిన ఎస్సై సతీష్‌ను, సిబ్బందిని సిఐ నాయక్ అభినందించారు.

## రిజర్వాయర్ల అభివృద్ధి పనులకు రూ.156.60 కోట్లు మంజూరు చేయాలి

### జలవనరుల మంత్రిని కోరిన రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



మంత్రి నిమ్మలకు వినతి పత్రం అందిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ, నవంబర్ 16, ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమయ్య జిల్లాలో రైతులు, ప్రజలకు లబ్ధి చేకూరేవిధంగా పీలేరు మండిపల్లె నాగిరెడ్డి శ్రీనివాసపురం రిజర్వాయర్, అడవిపల్లె రిజర్వా యర్‌లో హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ మెయిన్ కెనాల్ బ్యా లెన్స్ పనులను పూర్తి చేసేందుకు రూ.156.60 కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి శనివారం విజయవాడలోని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలో ఉన్న చెరువుల మరమ్మత్తు పనులు, తాగునీటి సమస్య ఇరిగేషన్ సమస్య లను పరిష్కరించేందుకు చర్యలు చేప ట్టాలని మంత్రిని కోరడం జరిగిందన్నారు. హెచ్‌ఎన్ ఎస్ఎస్ ప్రధాన కాలువ పనులు పూర్తి చేసి అడవిపల్లె రిజర్వాయిర్‌కి నీళ్లు ఇవ్వాలన్నారు.

## గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థుల ఎంపికలో 1:100 విధానం అనుసరించాల్సిందే: పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థుల ఎంపికలో 1:100 విధానం అనుసరించాల్సిందేనని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి డిమాండ్ చేశారు. గ్రూప్ 2, డిప్యూటీ ఈవో పోస్టుల ఎంపికలో అనుసరించిన 1:100 విధానాన్నే గ్రూప్1 విషయంలోనూ పాటించాలని షర్మిల కోరారు.

ఇదే విషయమై కొన్ని రోజులుగా అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారని ఆమె వెల్లడించారు. గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థుల ఎంపికపై షర్మిల మరోసారి సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. 81 పోస్టుల భర్తీకి మార్చి 17న ఏపీపీఎస్సీ గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు మొత్తం 1,48,881 మంది దరఖాస్తు చేసుకోగా 4,496 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. గ్రూప్2 తరహాలో గ్రూప్1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలన్న డిమాండ్ ఉంది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో.. త్వరలో గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు జరగోతున్నాయి. అయితే.. గ్రూప్2 తరహాలోనే 1:100 నిష్పత్తిలో మెయిన్స్‌కు ఎంపిక చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. వారికి ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల అండగా నిలిచారు. అభ్యర్థుల తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి 6 ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. 1.ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్రంలోని గ్రూప్1 అభ్యర్థుల పక్షాన మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాం. గ్రూప్2, డిప్యూటీ ఈవో పోస్టుల ఎంపికలో అనుసరించిన 1:100 విధానాన్ని, గ్రూప్ 1 మెయిన్స్‌కి సైతం పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాం. 2.జీవో నంబర్ 5 ప్రకారం.. 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసే అధికారం ఏపీపీఎస్సీకి ఉంది. ఆ అధికారాన్ని ఉపయోగించి 1:100 రేషియో ప్రకారం అవకాశం ఇవ్వమని అభ్యర్థులు అడగడంలో న్యాయం ఉంది. 3.89 పోస్టులకు మీరు ఇచ్చిన 1:50 రేషియో ద్వారా 4450 మంది మెయిన్స్‌కి అర్హత పొందారు. 1:100 రేషియో లెక్కన పిలిస్తే.. మరో 4450 మందికి అవకాశం దక్కుతుందని అభ్యర్థులు ఆశ పడుతున్నారు. 4.గ్రూప్2, గ్రూప్1 పరీక్షల మధ్య సమయం తక్కువగా ఉండటం, సిలబస్ మధ్య వ్యత్యాసం, కొత్త సిలబస్ అని చెప్పి పాత సిలబస్‌లోనే పరీక్షలు నిర్వహించడం లాంటి కారణాలతో నష్టపోయామని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 5.ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న గ్రూప్1 ఉద్యోగాలు మళ్లీ పోతే ఇప్పట్లో ఇక నోటిఫికేషన్ ఉండదని అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్ నీ కలిసి విజ్ఞప్తి చేసినా.. ప్రభుత్వానికి పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

6.గ్రూప్1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల కాకముందే.. అభ్యర్థుల విజ్ఞప్తులను పరిశీలించి, న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని షర్మిల ట్వీట్ చేశారు. డిప్యూటీ కలెక్టర్ పోస్టులు9, ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్18, డీఎస్పీ (సివిల్) 26, రీజనల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్6,

డిప్యూటీ రిజిస్ట్రార్ పోస్టులు5, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ 4, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి 3, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్/అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ 3, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ 2, జైళ్ల శాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్ 1, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్1, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ II 1, ఎక్సైజ్ సూపరింటెండెంట్ 1, గ్రూప్1 ఖాళీలు ఉన్నాయి.

## ట్రోలర్స్‌పై కఠిన చర్యలు తీసుకోండి: స్పీకర్‌కు ఎమ్మెల్యే ఆదిరెడ్డివాసు విజ్ఞప్తి



ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**విజయవాడ నవంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజమహేంద్రవరం మాజీ ఎమ్మెల్యే అదిరెడ్డి భవానీని సోషల్ మీడియాలో ట్రోల్ చేసి వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. ఈ మేరకు అసెంబ్లీలో శూన్యగంట సమయంలో స్పీకర్ కు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో భవానీ అప్పట్లో మాట్లాడిన వ్యాఖ్యల్నే ట్రోల్ చేశారని, గత స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినా స్పందించలేదన్నారు. ఇదే సమయంలో గత ఐదేళ్లలో దిశ చట్టం పేరిట జరిగిన దుర్వినియోగంపైనా విచారణ జరి పించాలని వాసు కోరారు. సోషల్ మీడియాలో అసభ్య కర పోస్టులు పెట్టేవారికి శిక్ష పడేలా చట్టాలను సవరించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. శాసనసభలో జీరో అవర్‌లో మాట్లాడిన ఆమె అధికారంలో ఉండి కూడా సోషల్ మీడియా పోస్టుల వల్ల చాలా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం తెదేపా వాళ్లనే కాకుండా అన్ని పార్టీల నేతలనూ సోషల్ మీడియా సైకోలు ఇబ్బంది పెడుతున్నారని సభాపతి దృష్టికి తీసుకెళ్లారు.

# తిరుమల సమాచారం

## తిరుపతిలో అచ్యుతం, శ్రీపథం సముదాయాల నిర్మాణాలపై ఆరోపణలు



**తిరుమల,నవంబర్ 16 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు దేశవిదేశాల నుండి ప్రతిరోజూ వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవుతున్న నేపథ్యంలో తిరుపతిలో గతంలో ఉన్న గోవిందరాజ స్వామి సత్రాలు కూల్చి వేసిన గత ధర్మకర్తల మండలి ఇప్పుడు కొత్తవి నిర్మాణంలో కాలయాపన జరుగుతోంది. ఇక్కడ సామాన్యభక్తులకు సౌకర్యంగా ఉన్న సత్రాలను పురాతనం పేరుతో గత ధర్మకర్తలమండలి కూల్చివేసి కొత్తవి నిర్మించాలని గత ఏడాది సెప్టెంబర్‌లో నిర్ణయించారు. అయితే ఈ పనులు ఇప్పటికీ నత్తనడకన సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గతంలో ఉన్న పురాతన గోవిందరాజస్వామి సత్రాలు 2,3 లను 2016లో 10కోట్ల రూపాయలు వ్యయం చేసి మరమ్మతులు చేపట్టారు. అయితే వీటి స్థానంలో 600కోట్ల రూపాయలతో అచ్యుతం, శ్రీపథం వసతిసముదాయాలు నిర్మించేందుకు 2023 సెప్టెంబర్‌లో అప్పటి టిటిడి బోర్డు ఆమోదించింది.

అధునాతనంగా అన్ని సౌకర్యాలతో ఈ వసతిసముదాయాలు నిర్మాణం జరిగితే రైల్వేస్టేషన్‌కు,ఆర్టీసి బస్టాండుకు యాత్రికులకు మరింత సౌలభ్యంగా ఉంటుందనేది వాదన. అయితే ప్రస్తుతం టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి శనివారం ఈ పనులు జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. గత బోర్డులో పెద్దలు కేవలం 10నుండి 15శాతం కమీషన్‌లకోసమే కక్కుర్తిపడి కాంట్రాక్టర్లకు అప్పగించారనే ఆరోపణ చేశారు. దీనిపై 18వతేదీ సోమవారం తిరుమలలో జరిగే ధర్మకర్తలమండలి తోలి సమావేశంలో చర్చిస్తామని తెలిపారు.

## వెంకన్న ఆశీస్సులతో అందరికి మంచిజరగాలి

### - శ్రీవారిసేవలో హైకోర్టు న్యాయమూర్తులు



**తిరుమల,నవంబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఏపి, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎన్.హరినాథ్, జస్టిస్ బి.నగేశ్ తెలిపారు.కుటుంబంతో కలసి శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులు కలగాలి :ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు ప్రజలకు మంచి జరగాలని, ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించి నట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వెంకన్నను టిడ్కో ఛైర్మన్ అజయకుమార్, డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్, సినీ సంగీత దర్శకుడు తమన్ వేర్వేరుగా దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## హిమగిరులుగా ఏడుకొండలు

**తిరుమల,నవంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై సహజంగానే భిన్న వాతావరణం కనిపిస్తుంది. వేసవికాలంలోనూ కొంత చల్లదనంతో ఉంటుంది. అలాంటిది గత పదిరోజుల క్రిందట ,ప్రస్తుతం వరుసగా మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మారిన పూర్తి వాతావరణంలో సప్తగిరులు మంచుతో కప్పేస్తున్నాయి. శనివారం తెల్లవారుజామున 2గంటల నుండి ఉదయం 7గంటల వరకు,సాయంత్రం వేళకూడా తిరుమల ఆలయం,పరిసరాలు,జిఎన్‌సి టోల్‌గేట్,దేవుని ఆలయం పూర్తిగా మంచుతో కప్పేసింది. ఆలయంలోపల మహద్వారం ప్రవేశద్వారం, ధ్వజస్తంభం ఆవరణ పూర్తిగా మంచుతెరలు అలముకున్నాయి. భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించలేని పరిస్థితి .మొత్తంమీద ఊటీ, కొడైకెనాల్, హార్స్‌లీహిల్స్‌లో చలికాలంలో మంచుతో కప్పేసినట్లు ఉందని పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## తిరుమలలో కార్మికుల కుటీరాలు దగ్ధం



**తిరుమల,నవంబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమ లలో భవన నిర్మాణ పనులకు కూలీలుగా ఉం టున్న వారికి తాత్కాలిక రేకుల షెడ్డుల్లో ఒకషెడ్డులో విద్యుత్‌షార్టుసర్క్యూట్ జరి గింది. శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో ఈ షెడ్డు పూర్తిగా కాలిపోయింది. ఆ సమయంలో అక్కడ కూలీలు ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టంగానీ, పెద్దప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక కేంద్ర సిబ్బంది, పోలీసులు అక్కడకు చేరుకుని మంటలను ఆదుపుచేశారు.కూలీల బట్టలు, ఇంటి వస్తువులు కాలిపోయాయి.పోలీసులు కేసు నమోదు చేశారు.

## చుక్కల ఛారిటబుల్ ట్రస్ట్ దివ్యాంగులకు 28న దర్శనం



**తిరుమల,నవంబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** అష్టోత్తర శత చుక్కల చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుమాలకు రా నున్న దివ్యాంగులకు ఈనెల 28న స్వామివారి దర్శనం కల్పిస్తున్నట్లు సంస్థాపక ఛైర్మన్ డాక్టర్ వేణు చుక్కల తెలిపారు. దివ్యాంగుల దర్శన యాత్ర 26వతేదీ నుండి 30వరకు సాగుతుందని, ఇందులో బాగంగా తిరుచానూరు, తిరుమల శ్రీవారి దర్శనం చేయిస్తున్న టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు..

**విజయవాడ నవంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** పాత్రికేయులందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలను అచ్చెన్నాయుడు తెలిపారు.సమాజంలో ప్రతి అంశాన్ని మన కళ్లకు కట్టినట్లు చూపించేందుకు ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు అభివృద్ధి సంక్షేమం క్షేత్ర స్థాయికి తీసుకువెళ్లేందుకు అవినీతి, అక్రమాలపై యుద్ధం చేసేందుకు నిరంతరం కృషి చేస్తారన్నారు.

హనుమకొండ జిల్లా పరకాల మండలం హైబోత్‌పల్లి సర్పంచ్ కంచ కుమారస్వామి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆయన కట్టించిన శ్మశాన వాటికలో ఆయనదే తొలి దహన సంస్కరం. తొలి దహన సంస్కారం చేస్తున్న సమయంలో ఊరుఊరు కన్నీరు పెట్టుకుంది. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సొంత జిల్లా సిద్దిపేట జిల్లాలోని కోహెడ్ మండలం శ్రీరాములు పల్లిలో సర్పంచ్ మంజుల ఆత్మహత్యాయత్నం చేశారు. 2022 నవంబరులో వికారాబాద్ జిల్లా యాలాల మండలం తిమ్మాయిపల్లి సర్పంచ్ అపర్ణ సైతం ఆత్మహత్య చేసుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అవసుల కుంట సర్పంచ్ ఎల్లయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఒక్క కుమారస్వామి కాదు, మంజుల, అపర్ణ, ఎల్లయ్య ఇలా రాష్ట్ర వ్యాప్తంగా చాలామంది సర్పంచ్‌లు ఆత్మహత్యయత్నం, బలవన్మరణాలకు పాల్పడారు. పెండింగ్ బిల్లులు సమయానికి రాకపోవడంతో నల్గొండ జిల్లా మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఇదే నల్గొండ జిల్లాలో బిల్లులు రాకపోవడంతో కార్యాలయానికి తాళాలు వేశారు. దేశానికి గ్రామాలే పట్టు కొమ్మలని మహాత్మగాంధీ అన్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలన్న సంకల్పం తో రాజీవ్‌గాంధీ రాజ్యాంగ సవరణలు చేశారు. కానీ గ్రామాలలో పరిస్థితి మాత్రం మారడం లేదు. స్థానిక సంస్థలను బలోపే తం చేసేందుకు ప్రయత్నించి, కొంత మేర అభివృద్ధి చేసిన సర్పంచ్‌ల(ప్రస్తుతం మాజీ సర్పంచ్‌లు) పరిస్థితి కన్నీటిమయంగా మారా యి. గ్రామాలను అభివృద్ధి చేయడమే వారి పాలిట శాపంగామారి ఆత్మహత్యలు చేసుకునే దుస్థితికి తీసుకుని వచ్చింది. గ్రామాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆదేశించడం తో అప్పులు తెచ్చి మరీ అభివృద్ధి చేశారు. కానీ ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయక పోవడంతో ఆత్మహత్యలే దిక్కుగా మారాయి.

# గ్రామాభివృద్ధే సర్పంచ్‌ల పాలిట శాపం!

గడిచిన ఐదారు సంవత్సరాలలో సుమారు 26 మందికిపైగా సర్పంచ్‌లు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇంత మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న ప్రభుత్వం మనసు మాత్రం కరగడం లేదు. కొందరు సొంత నిధులతో, మరికొం దరు అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేశారు. అభివృద్ధి పనులు చేశాం, తమ నిధులను విడుదల చేయాలంటూ గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం నుంచి మొదలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వరకు ఎంతో మంది ప్రజాప్రతినిధులను కలిసి మొరపెట్టుకున్న ఫలితం లేదు, గవర్నర్‌ను సైతం కలిసి వినతిపత్రం ఇచ్చారు. నిరసనలు తెలిపారు, రాస్తారోకోలు చేశారు, అరెస్టులు అయ్యారు. జాలి లేని ప్రభుత్వాలు ఒక్క రూపాయి నిధులను కూడా విడుదల చేయలేదు. మరోవైపు గ్రామాలలో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో పరిస్థితులు అధ్వాన్నంగా మారాయి. మౌలిక సదుపాయాల మొదలు అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే మారాయి. గ్రామాలలో అభివృద్ధి అన్నది శూన్యంగా మారింది. ఎన్నికలు జరిగితే తప్ప కేంద్రం నిధులు ఇచ్చేలా లేదు, ఎన్నికలు జరగాలంటే కులగణన పూర్తిచేయాల్సి ఉంటుంది. కులగణన పూర్తి చేయడంతో, రిజర్వేషన్ల ఖరారు తదితర అంశాలు ముడిపెట్టుకుని ఉన్నాయి. ఈ తతంగం పూర్తికావడానికి కనీసం మరో మూడు నాలుగు నెలల కాలం పట్టే అవకాశాలు ఉన్నాయి. ఈక్రమంలో మాజీ సర్పంచ్‌ల పరిస్థితి, గ్రామాల పరిస్థితి, గ్రామాలలో విధులు నిర్వహించే సిబ్బంది పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలను సర్పంచ్‌లు(ప్రస్తుతం మాజీ సర్పంచ్‌లు) అప్పులు చేసి అభివృద్ధి చేశారు. చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని మాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12,769 గ్రామపంచాయతీలకు ప్రభుత్వం సుమారు రూ.1600కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయి. వీటిని ప్రభుత్వం విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తుంది. తక్షణమే ఆ

**తిరుమలరావు**

బకాయిలను విడుదల చేయాలంటూ గత కొంతకాలం నుంచి మాజీ సర్పంచ్‌లు డిమాండ్ చేస్తున్నారు. 2019-2024 మధ్య కాలంలో సర్పంచ్‌లుగా కొనసాగిన వారి పరిస్థితి దారుణంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా సొంత గ్రామ పంచాయతీల పరిధిలో అప్పటి ప్రభుత్వ సూచనల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గ్రామపంచాయతీలలో వీధి దీపాల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనాలు, రైతు




వేదికలు, వైకుంఠదామాలు, మన ఊరు-మన బడి, పల్లె ప్రగతి, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టారు. తెలంగాణ గ్రామపంచాయతీలను దేశంలో ఆదర్శంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో వారు కృషి ఎంతో చేశారు. అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టి ప్రజలతో గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమై గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దారు. అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నుంచి సరైన సమయంలో నిధులు అందకపోయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో సొంత డబ్బులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. తాము చేపట్టిన పనులకు అయిన మొత్తాలను ప్రభుత్వం చెల్లించాలని సర్పంచ్‌లు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేశారు. కానీ ఫలితం లేదు. సర్పంచ్‌ల పదవి కాలం పూర్తయి పది నెలలు కావోస్తుంది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు, పదవి కాలం పూర్తయిన తరువాత సైతం పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ప్రభుత్వం నిధులను విడుదల చేయలేదు.

మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో పరిస్థితి అధ్వాన్న స్థితికి చేరుకున్నాయి. నిధులు లేకపోవడంతో అభివృద్ధితో పాటు రోజువారి పనులు కూడా పెండింగ్ ఉన్నాయి. కనీసం పారిశుద్ధ్య పనులకు సంబంధించి సామాగ్రిని కొనుగోలు చేయలేని అధ్వాన్న స్థితిలో గ్రామాలు ఉన్నాయి. గ్రామలకు పన్నుల రూపంలో ఏవైనా నిధులు వస్తే తప్ప ముందుకు వెళ్లని పరిస్థితులు కనిపిస్తున్నాయి. బ్లీచింగ్ పౌడర్, చీపుర్లు, ఇతర సామాగ్రి కొనుగోలుకు నిధులు లేవు.నఈ విషయంలో ఉన్నత స్థాయి అధికారులను కోరినప్పటికీ ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదని కార్యదర్శులు వాపోతున్నారు. మరోవైపు లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన ట్రాక్టర్ల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ట్రాక్టర్లకు సంబంధించిన నిర్వహణ, సర్వీసింగ్, డీజిల్, కనీసం టైర్లలో గాలి నింపేందుకు డబ్బులు లేకపోవడంతో చాలా గ్రామాలలో ట్రాక్టర్లు శిథిలావస్థకు చేరాయి. గ్రామపంచాయతీలకు సొంత ఆదాయం చాలా తక్కువగా ఉంటుంది. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి కోసం నిధుల కోసం ఎదురుచూస్తుంటారు. గడిచిన పది నెలలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రావడం లేదు. దీంతో ఏ పనికైనా నిధులు కావాలంటే తామే సొంతంగా వెచ్చించాల్సిన దుస్థితి ఏర్పడిందని స్థానిక అధికారులు అంటున్నారు. పాలనపరమైన బాధ్యతలు అన్ని తమమీదనే పడుతున్నాయన్నాని వాపోతున్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మరమత్తు పనులు, ఇతర నిర్వహణ, బాధ్యత, సిబ్బంది జీతభత్యాలు, పన్నుల వసూళ్లు, ఆదాయం, వ్యయం, లావాదేవీలు, నెలవారి చెల్లింపులు ఇలా పలు విషయాలను గ్రామపంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాల్సి వస్తోంది. మరోవైపు కార్యదర్శులకు కూడా జీతాలు అందడం లేదు.ప్రభుత్వం నిధులు విడుదల చేయక, పన్నుల రూపంలో కూడా నిధులు రాకపోవడంతో పంచాయతీలలో అభివృద్ధి కుంటుపడుతుంది. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ మరింత జాప్యం జరిగే అవకాశాలు ఉన్నాయి.. కానీ కులగణన తరువాతే ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కులగణన పూర్తి చేసేందుకు కనీసం మూడు, నాలుగు నెలలు పట్టే అవకాశం ఉంది. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలు వచ్చే యేడాదిలో నిర్వహించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కులగణనతో పాటు రిజర్వేషన్ల ప్రక్రియ, ఎన్నికల ప్రక్రియలు ఇవన్ని పూర్తికావాలంటే కనీసం మూడు నాలుగు నెలలు పట్టే అవకాశం ఉంది. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా తాము అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సర్పంచ్‌ల సంఘం సచివాలయం ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతలకు సైతం దారితీసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పోలీసులు చాలామందిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లకు తరలించారు. గాంధేయ మార్గంలో తలపెట్టిన నిరసన దీక్షను పోలీసులు అడ్డుతగిలి అక్రమ అరెస్టులు చేయడం సరికాద న్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సర్పంచ్‌లు పేర్కొన్నారు. కాగా సర్పంచ్‌లకు శాసనసభ్యులు మాజీ మంత్రి హరీష్‌రావుతో పాటు పలువురు నేతలు మద్దతు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలతో పరిస్థితులు, మాజీ సర్పంచ్‌ల పరిస్తితి అగమ్యగోచరంగా తయారైంది.

---

మణిపూర్

అల్లంత దూరంలో నీటి ఊటలున్నట్లు కనిపిస్తుంది. కానీ దగ్గరకు వెళ్లి చూస్తే అది భ్రమే అని తెలుస్తుంది. అక్కడ ఉన్నది ఇసుకమేట మాత్రమే అన్నది స్పష్టమవుతుంది. దానినే ఎండమావి అంటారు. ఇప్పుడు మణిపూర్‌లో కనిపిస్తున్నవి కూడా అటువంటి ఎండమావులే. అక్కడ శాంతి అనేది ఎండమావిగానే మారిపోయింది. దాదాపు 18 నెలల క్రితం రెండు తెగల మధ్య ముదిరిన జగడం మొత్తం రాష్ట్రాన్నే కాదు దేశాన్నే వణికిస్తోంది. ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయనుకొంటుండగా మళ్లీ తుపాకులు పేలుతాయి. బాంబులతో కొన్ని ప్రాంతాలు దద్దరిల్లుతాయి. కేంద్ర దళాలు హుటాహుటిన రంగప్రవేశం చేస్తాయి. ఎక్కడ చూసినా ఉద్రిక్తత తాండవిస్తుంది. అలాంటి భయానక వాతావరణంలో సాధారణ ప్రజలు ఎలా మనుగడ సాగిస్తారు? ఎన్నో వేల మంది అందుకే వలసపోతున్నారు. అటువంటి సాహసం చేయలేక ఉండిపోయినవారు ఏ తుపాకి గుండుకో బలైపోతున్నారు. 2023, మే నెలలో రెండువర్గాల మధ్య పెద్దఎత్తున దాడులు జరిగాయి. కుకీ, మైతీలు చాలా కాలం నుంచే తగవుపడుతున్నా, 18 నెలలుగా మాత్రం ఎక్కువయ్యాయి. దానితో కేంద్రం తన బలగాలను పెద్దఎత్తున మొహరించి పరిస్థితిని అదుపు చేయడానికి ప్రయత్నిస్తోంది. అయితే ఆ ప్రయత్నాలు ఎంతవరకు సఫలమయ్యాయో తెలియదుకాని మిలిటెంట్ వర్గాలు మాత్రం మరింత బలపడ్డాయి. ఆ రెండు వర్గాలు యధేచ్ఛగా ఒక దానినొకటి ఊచకోత కోస్తున్నాయి. తాజాగా రాష్ట్రంలోని జిరిబామ్ జిల్లాలో 11 మంది అనుమానాస్పద మిలిటెంట్లను భద్రతా దళాలు మట్టుపెట్టాయి. దానితో రాష్ట్రమంతా మళ్లీ సెగలు, పొగలు వ్యాపించాయి.

తొలుత బోరోబెక్రా పోలీసు స్టేషన్‌పై మిలిటెంట్లు దాడికి పాల్పడ్డారు. అనేక దుకాణాలకు నిప్పుపెట్టారు. దానితో భద్రతా దళాలు, కుకీ మిలిటెంట్ల మధ్య తారస్థాయిలో ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో

# ఎండమావేనా!

**ఎ.వి.వి ప్రసాద్**

మొత్తం 11 మంది మిలిటెంట్లు హతమైనట్లు అధికారులు తెలిపారు. కొందరు సిఆర్‌పిఎఫ్ జవాన్లు కూడా గాయపడ్డారు. గత ఆదివారం (10,నవంబరు) మైతీ గ్రామాలపైన కుకీ మిలిటెంట్లు విరుచుకుపడడంతో అయిదారు గ్రామాలకు చెందిన ప్రజలు తిరగబడ్డారు. అక్కడి కొండలపై నుంచి తుపాకులు, బాంబులు రవాణా కావడంతో తొలుత



మణిపూర్ హింస

కనిపెట్టలేకపోయినా తరువాత తెలుసుకొని భద్రతాదళాలు కూడా నాలుగు వైపుల నుంచి చుట్టుముట్టి మట్టుపెట్టాలని చూశాయి. గత సోమవారం నుంచి కొండ ప్రాంతాలలో ఉద్రిక్తతలు కూడా అధికమయ్యాయి.

కోతలకాలం కావడంతో పొలాల్లో పనిచేసుకుంటున్న తమతెగవారిని నిర్మూలించడానికి కుకీ వర్గాలు దాడులకు పాల్పడ్డాయని మైతీవర్గాలు ఆరోపించాయి. ఈ విధ్వంసకాండ ఆ తర్వాత మరో రెండు రోజులు కూడా కొనసాగింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతల పునరుద్ధరణ కోసమంటూ సాయుధ దళాల చట్టాన్ని (ఎఎఫ్‌ఎస్పీయె) కేంద్రం మరోసారి ప్రయోగించింది. గతంలో కూడా ఈ చట్టాన్ని ఉపయోగించి, తర్వాత తీసివేసింది. దానికింద ప్రత్యేకంగా నియమితులైన భద్రతా సిబ్బంది అనేక రకాల అరాచకాలకు పాల్పడడం, మహిళలపై అత్యాచారాలకు పాల్పడడంతో కేంద్రం ఆ చట్టాన్ని తొలుత ఉపసంహరించుకొంది. అయితే తాజా ఘటనలు కారణంగా ఆరు పోలీసు స్టేషన్ల పరిధిలో గత గురువారం నుంచి మళ్లీ అమలు చేయడం ఆరంభించింది. రెండువేల మందిపైగా ప్రత్యేక భద్రతా సిబ్బంది ఆయా ప్రాంతాలలో కాపుకాస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతల పునరుద్ధరణకు కృషి చేస్తున్నామంటున్నారు. కొండ ప్రాంతాలలోని కుకీలు తమకు ప్రత్యేక హక్కులు కావాలని చాలా సంవత్సరాల నుంచే డిమాండ్ చేస్తున్నారు. రకరకాల ఆందోళనలు చెలరేగినా, 2023 మే నెల నుంచి ఈ ఆందోళనలు హింసాత్మకమయ్యాయి. ఆ ఘటనల్లో దాదాపు 240 మంది మరణించగా, దాదాపు లక్ష మంది నిరాశ్రయులయ్యారు చేయవలసి ఉంది. అశాంతి ముదిరితే అది విభజనకు దారితీసే ప్రమాదం తలెత్తుతుంది.

కొండ ప్రాంతాల్లో నివసించే కుకీలు, మైదాన ప్రాంతాల్లోని మైతీల మధ్య ఘర్షణలతో పాటు దక్షిణ ప్రాంతంలోని నాగాల సమస్య కూడా మణిపూర్‌ను అతలాకుతలం చేస్తోంది. ఉఖ్రుల్ ప్రాంతంలోని వందలాది మంది నాగాలు రెండు రోజుల క్రితం జరిపిన నిరసన ప్రదర్శనలే ఇందుకు ఉదాహరణ.

'శాంతిని పరిరక్షించండి' అంటూ ఉఖ్రుల్ ప్రాంతం లోని నాగాలు దేశం దృష్టిని ఆకర్షించే విధంగా భారీ ప్రదర్శనలు పెద్ద సంచలనమే సృష్టించాయి. భారత్ మయన్మార్ సరిహద్దులో కంచె వద్దనీ, ప్రత్యేక సాయుధ బలగాలను వెంటనే ఉపసంహరించాలనీ ఈ నాగా శాంతి దళం ప్రధానంగా డిమాండ్ చేస్తోంది. కేంద్రం, మణిపూర్ ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొనకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిస్తోంది. ఈ అంశంపై కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దృష్టి సారించకపోతే మణిపూర్ మళ్లీ అగ్నిగుండంలా మారుతుంది.

---

శ్రీలంక

సాంప్రదాయంగా వస్తున్న పార్టీలతో విసిగిపోయిన ద్వీపకల్పదేశం ప్రజలు ఈసారి వామపక్ష భావజాలం మెండుగా ఉన్న నాయకుడిని ఎన్నుకున్నారు. భారత్‌కు కనుచూపుమేరలోనే ఉన్న ద్వీపదేశం శ్రీలంకలో జరిగిన అధ్యక్ష ఎన్నికలు ఆ దేశంలో పాలన మార్పిడిని తెచ్చిపెట్టాయి. తీవ్ర ఆర్థికసంక్షోభంతో రెండేళ్ల నుంచి అతలాకుతలం అయిన ఈ దేశంలో వంశపారంపర్యంగా వస్తున్న పార్టీల పాలనకు ప్రజలు విసిగిపోయారు. ఉవ్వెత్తున ఎగిసిపడిన ఉద్యమంలో ఆనాటి అధ్యక్షుడు రాజపక్షే దేశం వీడివెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. మంత్రులనుసైతం ప్రజలు వీధుల్లో పరుగులు పెట్టించారు. అలాంటి శ్రీలంక దేశంలోజరిగిన ఎన్నికల్లో ఇపుడు కొత్తశకం ప్రారంభం అయింది. దేశంలో స్థిరత్వం రావాలంటే ఒకే పార్టీ అధికారంలోకి రావడం అనివార్యం అయింది. ఈ వారంలోనే ముగిసిన పార్లమెంటు ఎన్నికల్లో మూడొంతుల మెజార్టీ సాధన తప్పనిసరి అయింది. అందువల్లనే ముందస్తు ఎన్నికలకు వచ్చిన అనురకుమారదిస్సనాయకే కూటమి నేషనల్‌పీపుల్స్‌పవర్ 159కిపైగా సీట్లు గెలిచింది.ఎన్నికల్లో ఈ ఎన్పీపీ కూటమికి 62శాతం ఓట్లు పోల్ అయ్యాయి. తమిళులు అధికంగా ఉండే జాఫ్నా ప్రాంతంలోకూడా దిస్సనాయకే కూటమికే ఎక్కువ వచ్చాయి. దిస్సనాయకేకు ప్రత్యర్థిగా అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన సాజిత్‌ప్రేమదాస కూటమి మొత్తం ఓటమి పాలయింది. ప్రత్యర్థిపార్టీలుగా మారి పోయిన రణిల్ విక్రమ్‌సింఘే పార్టీ కేవలం మూడుస్థానాలకే పరిమితం అయింది.

దిస్సనాయకే కూటమికి ఈ పార్లమెంటు ఎన్నికల్లో మూడింట రెండొంతులకుపైగా మెజార్టీ వచ్చింది. గతంలోపాలించిన రాజపక్ష కుటుంబం లోని ముఖ్యసభ్యులతోపాటు సగానికిపైగా పాత ఎంపిలు ఎన్నికల్లో పోటీయే చేయలేదు. మొత్తం 225 స్థానాల్లో 196 సీట్లకు ఎంపిలను ఎన్నుకోవాల్సి ఉంటే మిగిలిన స్థానాలు దామాషా ప్రాతినిధ్యం ప్రకారం ఏపార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయన్న ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తారు. అధిక ద్రవ్యోల్బణం, ఆహారం, ఇంధన కొరత కారణంగా ఏర్పడిన రాజకీయ సంక్షోభంతో

# సింహాళ రాజ్యంలో కొత్తతరం రాక!

**గన్ని మోహన్**

ప్రజలు రోడ్లపైకి వచ్చారు. రాజపక్ష పదవీచ్యుతి అనంతరం ఆయనస్థానంలో వచ్చిన రణిల్ విక్రమ్‌సింఘే తనకున్న పాలనాపరమైన అనుభవంతో అంతర్జాతీయ సంస్థలనుంచి నిధుల సాయం అందుకోగలిగారు. ఐఎంఎఫ్ నుంచి శ్రీలంకకు మూడు బిలియన్ డాలర్లు అంటే సుమారుగా 25 వేలకోట్ల రూపాయల బెయిలౌట్ ప్యాకేజి లభించింది. శ్రీలంకలో ఏర్పడిన పరిస్థితుల కారణంగా ఆదేశ ఆర్థిక వ్యవస్థ పతనం అంచుకు చేరి పోయింది. ప్రస్తుతం 2.2శాతం మాత్రమే వృద్ధిలో ఉంది.




అనురకుమార దిస్సనాయకే

దేశంలో పేదరికం కూడా పెరిగింది. 25.9శాతానికి పేదరికం పెరిగింది. ఇలాంటి విపత్కరపరిస్థితుల్లో అధ్యక్షపదవి చేపట్టిన దిస్సనాయకేను ప్రజలు మంచి మెజార్టీయే ఇచ్చారు. తక్కువ పన్నులు, వామపక్ష ఆర్థిక విధానాలకు మద్దతుగాజరిగినప్రచారం దిస్సనాయకేకు కలిసొచ్చింది. 50శాతం కంటే తక్కువ ఓట్లతో గెలిచి శ్రీలంకఅ ధ్యక్షుడుగా వచ్చిన మొదటి వ్యక్తి దిస్సనాయకే. జనతా విముక్తి పేరున పార్టీని స్థాపించి అనతికాలం లోనే పలుకుబడి పరపతి ఉన్న పార్టీగా మార్చివేసారు. రాజకీయ సంస్కృతిని మారుస్తానని, గత ప్రభుత్వాల అవినీతిపై చర్యలుంటాయని గెలిపించిన దేశం రుణం తీర్చుకుంటానంటూ ఎన్నికల్లో భారీ ప్రతిజ్ఞలే చేసిన దిస్సనాయకే ఇపుడు తన పార్టీని తిరుగులేని శక్తిగా మార్చేందుకు అహరహం శ్రమించారు. అందుకు తగినట్లుగానే మొత్తం 107 స్థానాల్లో గెలిచారు. మిగిలిన స్థానాల్లోకూడా దామాషా పద్దతిలో తమకే ఎక్కువ రాగలవని ఆయన ధీమా. శ్రీలంకను దశాబ్దాలుగా పాలించిన రాజపక్ష కుటుంబపాలనలో ప్రజలు ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఉపాధిరంగం కుదేలయింది. అవినీతి రాజ్యమేలడంతోపాటు చైనాతో అంటకాగి అత్యంత ప్రతిష్టాత్మకమైన హంబన్‌తొట్టై అంతర్జాతీయ ఓడరేవును 99 ఏళ్లకు చైనాకు లీజుకిచ్చేసి అంతులేని అవినీతికి పాల్పడ్డారని అప్పట్లో రాజపక్ష కుటుంబంపై ప్రజలు ధ్వజమెత్తారు. సహనం చచ్చిన శ్రీలంక ప్రజానీకం ఒకదశలో అధ్యక్షభవనంపైకి దాడికూడా చేసారు. విదేశాలకు పరారయి అనంతరం తాత్కాలికప్రధాని అభయంతో మళ్లీ దేశానికి వచ్చిన రాజపక్ష కుటుంబం అంటేనే ప్రజలు ఏవగించుకునే పరిస్థితి వచ్చింది. చుక్కలనంటిన నిత్యావసరాల ధరలు, పెట్రోలు డీజిల్ కొరత ఒక్కపూట కూడా తిండికిలేని పరిస్థితులతో కొట్టుమిట్టాడిన శ్రీలంక ప్రజలు ప్రత్యామ్నాయాలను అన్వేషించి దిస్సనాయకే పార్టీని గెలిపించారు. గతపార్లమెంటులో కేవలం మూడేమూడుస్థానాలుసాధించిన జెవీపి ఇపుడు ఎన్పీపీ కూటమిలో కీలకంగా మారింది. దీనికితోడు శ్రీలంక ప్రధానిగా హరిణి అమరసూరియా పాలనపగ్గాలు చేపట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడేయడంతోపాటు అప్పుల ఊబినుంచి సింహళదేశాన్ని ప్రగతిపథం లోకి నడిపించగలరని ప్రజలు విశ్వసించారు. ముందు ధరలను అదుపుచేయడం, ప్రజల జీవనవ్యయాన్ని తగ్గించేదిశగా చర్యలుచే పట్ట డంతోపాటు ఉపాధికల్పన పెంచాలి. అన్నింటి కంటే ముఖ్యంగా ఇపుడు కొత్త పాలకులు అటు చైనాతోను ఇటు భారత్‌లోను అనుసరించే విదేశాంగవిధానం కూడా ఇపుడు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆకోవనుంచి చూస్తే ఇపుడు పిన్నవయస్కుడయిన అనురకుమార దిస్సనాయకే పాలన తీరుకొంత వామపక్ష సంస్కరణలతో ఉంటుందని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. ఎలాంటి భావ జాలం ఉన్నా విపత్కరపరిస్థితిలో వేలాడుతున్న సింహళ దేశాన్ని మళ్లీ ప్రకాశింపచేయాల్సిన గురుతర బాధ్యత కొత్త పాలకులపైనే ఉంది.

---

# సాంకేతిక అక్షరాస్యత పెరిగితేనే సార్థకత



సుంకవల్లి సత్తిరాజు

నేటి ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం వినూత్న పోకడలు సంతరించుకుంటున్నది. టెక్నాలజీలో సంభవిస్తున్న మార్పులకు అనుగణంగా ప్రతీ ఒక్కరూ అప్‌డేట్ కావలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అక్షర జ్ఞానం లేని వారిని ఇప్పటివరకు నిరక్షరాస్యులుగా పరిగణిస్తున్నాం. అయితే సాంకేతిక పరిజ్ఞానం పెరిగి,ప్రపంచమంతా డిజిటలైజేషన్ వైపుపరు గులు తీస్తున్న వర్తమానంలో అక్షరాస్యతకు అర్థం మారింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని, నిత్యజీవితంలో సంభవిస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యను అభ్యసించడం, సాంకేతిక సాధనాల ద్వారా ఇతరులతో కమ్యూనికేషన్ సంబంధాలను నెలకొల్పుకుని, బ్రతుకు దెరువుకు మార్గాలను అన్వేషించుకుని, టెక్నాలజీ ఆధారిత మోసాల నుండి తమను తాము కాపాడుకోవడానికి ప్రయత్నించాలి. సాంకేతిక పరిజ్ఞానం లేని వారిని వర్తమానంలో నిరక్షరాస్యులుగా పరిగణించవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భవిష్యత్తులో టెక్నాలజీ మరింత కీలక భూమిక పోషించే అవకాశాలున్నాయి. సాంకేతిక విప్లవం విజ్ఞానాన్ని పెంపొందిస్తున్న మాట వాస్తవం. గతంలో మనకు ఏ చిన్నసలహా కావాలన్నా ఇతరులమీద ఆధారపడే వారం. మన అనుమానాలను నివృత్తి చేసే వారికోసం అష్టకష్టాలు పడేవారం. ఇప్పుడా పరిస్థితి లేదు. క్షణాల్లో మన సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 'అంతర్జాలం' మంత్రదండంలా మన ముందు ప్రత్యక్షమోతున్నది. ఇందుగలడందు లేడను సందేహంబొలదన్నట్లుగా ....మన సందేహాలకు సమాధానాలిచ్చే సకల విజ్ఞాన సమాహారంలా "అంతర్జాలం" క్రియాశీల పాత్ర పోషిస్తున్నది. టి.విలు, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు సాంకేతిక రంగంలో పెనుమార్పులకు నాంది పలికాయి. సాంకేతిక విప్లవం మానవ జీవితాన్నే మార్చేసింది.సాంకేతిక పరికరాల వలన నేటి ప్రపంచమే మన చేతిలో ఇమిడిపోయింది. సాంకేతిక సాధనాలు మన నిత్య జీవితంలో అంతర్భాగమైపోయాయి. అయితే సాంకేతిక విద్యను సరైన దారిలో నడిపించకపోతే లాభాలకంటే నష్టాలే అధికంగా ఉంటాయి. విద్యతో వివేకాన్ని పెంపొందించుకోవచ్చు అహంకారాన్ని అలవరచుకోవచ్చు. అలాగే సాంకేతిక విద్యా నైపుణ్యంతో నిర్మాణాత్మకమైన ఆలోచనలను పెంపొందించుకోవచ్చు టెక్నాలజీని విధ్వంసానికీ వినియోగించవచ్చు. మన ఆలోచనా విధానంలోనే సర్వం ఇమిడిఉన్నది. సద్వినియోగంతో అభివృద్ధిని పెంపొందించవచ్చుదుర్వినియోగంతో పతనాన్ని కొని తెచ్చుకోవచ్చు. తాను చెడిందే కాకుండా ఇతరులను చెడగొట్టడానికి కూడా సాంకేతిక విద్య నేడు అందుబాటులో ఉంది. నేటి యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సక్రమంగా ఉపయోగించుకోవడం లేదు. విజ్ఞానాన్ని వినాశనానికి ఉపయోగించడం దారుణం.

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం విరివిగా ఉపయోగపడుతున్నది. క్షణాలమీద పనులన్నీ జరిగిపోతున్నాయి. గతంలో తంతితపాలా ద్వారా సమాచారాన్ని అందించడానికి వారాలతరబడి ఎదురు చూసేవాళ్లం. ఇప్పుడు చరవాణి ఆ పరిస్థితిని తారుమారు చేసి, సత్వరమే మన సందేశాలను ఇతరులకు చేరవేసే సౌలభ్యం ఏర్పడింది. ప్రమాదాలకైనా, ప్రమోదాలకైనా చరవాణి వినియోగం తప్పనిసరైనది. ఇలాంటి సాంకేతిక విప్లవ పరిణామాలను యువత సరైన రీతిలో వినియోగించడం లేదు.సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో మానవ మేథస్సుకు పదును పెట్టడం తగ్గిపోయింది. ఆలోచనా విధానం మారిపోయింది. పుస్తకపఠనం తగ్గిపోయి, అంతర్జాల విన్యాసం పెరిగి పోయింది. వాట్సప్, ఫేస్బుక్, ఇన్ స్టా, ట్విట్టర్,ఎక్స్‌ల వాడకం పెరిగింది. మంచి కోసం ఉపయోగపడవలసిన సాంఘిక మాధ్యమాలు అసభ్యతకు, అశ్లీలతకు దారితీస్తున్నాయి. అన్ని రంగాలలోను ఈ సాంకేతిక విప్లవ పైశాచికత్వం కట్టలు తెంచుకుని కరాళనాట్యం చేస్తున్నది. విద్యాధికులు కూడా సాంఘిక మాధ్యమాలను దుర్వినియోగపరచడం సభ్యతకు తిలోదకాలివ్వడమే.ఇక విద్యార్థులలో మొబైల్ వాడకం విచ్చలవిడిగా పెరిగిపోయింది. కొంతమంది యువతకు పగలూ రాత్రీ అనే తేడా లేకుండా కూర్చున్నా, నిలుచున్నా,



నడుస్తున్నా మొబైల్ ఛాటింగే తప్ప మరో ధ్యాస లేదు. అనుక్షణం మొబైల్‌లోనే మునిగిపోయి, అదే జీవితమనే భ్రమలో బ్రతుకుతూ బద్ధకస్తులుగా, సోమరిపోతుల్లా మానసిక రోగుల్లా తయారౌతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో సాంకేతిక రంగంలో వస్తున్న వికృత పోకడలపై మంచీ చెడూ తార తమ్యం తెలిసేలా నేటి విద్యార్థులకు, యువతకు దిశానిర్దే శం చేయాలి. సాంకేతిక విద్య నిర్మాణాత్మకమైన కార్యక్ర మాలకే గాని నైతిక విలువల విధ్వంసానికి వినియోగించరా దనే సత్యాన్ని విశదీకరించాలి.నేటి సాంకేతిక ప్రపంచంలో అనైతికత విశృంఖల విహారం చేస్తున్న మాట యథార్థం. సామాజిక మాధ్యమాలు మనుషుల మధ్య దూరం తగ్గించినా మనసుల మధ్య దూరం పెంచేసాయి. మానవ సంబంధాలకు విఘాతం కలిగింది. విలువలు నశించాయి. ఎక్కడో విదేశాల్లో కూర్చుని సాంకేతిక పరిజ్ఞానం సాయంతో మోసాలకు పాల్పడుతూ, కోట్లు కూడ బెట్టి విలాసాల్లో మునిగి తేలుతున్న వారు కోకొల్లలు. 'కాదేదీ కవిత కనర్హం' అన్నట్లుగా మోసాలకు,అక్రమ ధనార్జనకు అన్ని మార్గాలను అవలంభిస్తున్నారు.అడ్డదార్లు తొక్కుతున్నారు. మొబైల్ ఫోన్ల ద్వారా ఓ.టి.పి లు అడగడం, లింక్ లను పంపించి క్లిక్ చేయమనడం ద్వారా డబ్బులు కాజేయడం వంటి ఆర్థిక నేరాలు జరుగుతున్నాయి. అపరిచిత వ్యక్తులు వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రాంల పలకరింపులతో దగ్గరై మోసాలకు పాల్పడుతున్నారు. నేటి కాలంలో యూట్యూబ్ ద్వారా, రీల్స్ ద్వారా చదువు లేని వారు సైతం లక్షల్లో డబ్బు సంపాదిస్తున్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగ కల్పన కష్ట సాధ్యమైన తరుణంలో సోషల్ మీడియా సంపాదనకు ఒక వేదికగా మారింది. ఇందులో తప్పు పట్టవలసిన అవసరం లేదు. అయితే జుగుప్సాకరమైన కంటెంట్‌ను కొంతమంది సామాజిక మాధ్యమాల్లో చొప్పిస్తూ, సమాజానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. మొబైల్ ఫోన్లు బాలలకు కూడా అందుబాటులోకి వచ్చిన తరుణంలో సోషల్ మీడియా వారిపై విస్తృత ప్రభావం చూపెడుతున్నది. మొబైల్ ఫోన్ల మాయాజాలంలో జనం తలమునకలై పరవశించి పోతున్నారు. మంచి చెడుల విచక్షణ నేటి యువత పట్టించుకోవడం లేదు. కేవలం డబ్బు సంపాదించడానికే చదువులన్న ధోరణి ప్రబలిపోయింది. నీతిని బోధించే చదువులు అంతరించి పోయాయి. టెక్నాలజీ పెరిగినా, దానిని సక్రమ పంథాలో వినియోగించాలన్న జ్ఞానం లోపించడం వలన, మోసంతో నైనా కోట్లు కూడబెట్టాలనే దురాశ ప్రబలడం వలన అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం సైబర్ నేరాలకు దారితీస్తున్నది. ఆర్థికపరమైన మోసాలకు పాల్పడడం, స్త్రీలను హింసించడం, బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడడం వంటి చర్యల ద్వారా సాంకేతికత అనైతికతకు దారితీస్తున్నది. పుస్తకాలను చదవడం వదిలేసి "గూగూల్ సెర్చ్ ఇంజన్" పై ఆధారపడుతున్నారు. గ్రంథ పఠనం పై ఆసక్తి తగ్గి, సాంఘిక మాధ్యమాలపై అభిరుచి పెరిగి మానసికం గా అనేక కష్టాలు కొని తెచ్చు కుంటున్నారు. గణితంతో పని లేదు. గడియారాల అవసరం లేదు. కాలిక్యులేటర్లకు కూడా కాలం చెల్లింది. క్యాలెండర్లు,కాలిక్యులేటర్లు, సమయం, అలారం అన్నీ మొబైల్ ఫోన్లలో నిక్షిప్తం చేయబడ్డాయి. లక్షల జీతం ఆర్జిస్తున్న వారికి సైతం కనీస గణితం రాదు. ప్రతీ చిన్న విషయానికి మొబైల్ ఫోన్లు చూసే అలవాటు ఏర్పడింది. మెదడుకు చురుకుదనం లేదు. మేథస్సుకు పదును పెట్టే అవకాశం లేక మొద్దు బారిన మెదళ్ళు తయారౌతున్నాయి. యువతలో పెరిగిన మొబైల్ వ్యాపకం, సోషల్ మీడియా ప్రభావం నైతిక పతనం వైపు పరుగులు పెట్టిస్తున్నది. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న సాంకేతిక వ్యవస్థలను, మొబైల్ ఫోన్లను, నిర్మాణాత్మకంగా,సమాజ ప్రగతికి,వ్యక్తిగత అభివృద్ధికి, విద్యకు, ఉపాధికి, ఉన్నతమైన కెరీర్ నిర్మాణానికి సక్రమమైన పద్ధతిలో వినియోగించుకోవచ్చు. అలా కాకుండా దేశం, ప్రపంచం ఏమైనా ఫర్వా లేదు. తమ సరదాలు, తమ ఉన్మాద చేష్టలే తమకు ముఖ్యమని భావించి, ఇదే తరహా లో సామాజిక మాధ్యమాలను దుర్వినియోగ పరిస్తే ఇక సమాజంలో తావుండదు. మానవ జ్ఞానంపై కారుమబ్బులు కమ్ముకుంటే, సాంకేతికతను అనైతికత కార్యకలాపాల కోసం వినియోగిస్తే, భవిష్య పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ప్రపంచ దేశాలు ఈ విషయంలో తగిన జాగరూకత వహించాలి.

# కించపరిచే పోస్టులతో జాగ్రత్త..

*- కేసు నమోదైతే భవిష్యత్తు ఉండదు - యువతకు పోలీసు వార్నింగ్*

**ఒంగోలు, ప్రభాతవార్త**

సోషల్ మీడియాలో అసభ్యకరమైన, అనైతిక విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టినా వారికి ప్రకాశం జిల్లా పోలీసులు చుక్కలు చూపిస్తున్నారు. వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్, టెలిగ్రామ్, యూట్యూబ్, ఎక్స్(ట్విటర్) సోషల్ మీడియాలో ఇతరులను కించ పరిచేలా అసభ్యకరమైన అనైతిక అవమానకర రీతిలో పోస్టులు పెడితే ఐటీ యాక్ట్ కింద కేసులు పెట్టి నోటీసులు జారీ చేస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో వివాదసినీదర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ, సినీ నటుడు వైసీపీ నేత పోసాని కృష్ణమురళీలపై కేసులు నమోదు చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని



కందుకూరు పట్టణ పోలీసు స్టేషన్‌లో సినీ నటుడు పోసాని మురళీకృష్ణను అరెస్టు చేయాలని తెలుగుదేశం నాయకులు ఫిర్యాదు చేశారు. మురళీకృష్ణ మీడియా సమావేశంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును దూషించారని, అతనిపైచర్యలు తీసుకోవాలని టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు బెజవాడ ప్రసాద్ పోలీసు స్టేషన్‌లో ఎస్సై సాంబయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసేందుకు లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నారు. కేసు నమోదు అయితే పోసానికి ఇబ్బందులు తప్పవని తెలుస్తోంది. మరో వైపు ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో ప్రముఖ సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మపై నమోదైన కేసులో ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. విచారణకు ఈనెల 19న మద్ది పాడు పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలంటూ ప్రకాశం జిల్లా పోలీసులు హైదరాబాద్‌లోని రామ్‌గోపాల్ వర్మ నివాసానికి వెళ్లి మరి నోటీసులుఇచ్చారు. వ్యూహం ప్రమోషన్‌లో భాగంగా ఎక్స్‌లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేననేత పవన్ కళ్యాణ్, నారా లోకేష్, నారా బ్రాహ్మణిలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మద్దిపాడు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎం.రామలింగం మద్దిపాడు పోలీసు లకు ఫిర్యాదు చేయడంతో వర్మపై కేసు నమోదు అయింది. సామాజిక మాధ్యమాల్లో సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై తీవ్రమైన పదజాలాలతో ఫొటోలు, వీడియోలు, మార్ఫింగ్, ట్రోలింగ్ చేసిన, వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు, కించపరిచే వ్యాఖ్యలు చేస్తే బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. ఇతరుల మనోభావాలు, మానాభిమానాలు దెబ్బతినేలా కుల, మత, రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా మతపరమైన, సున్నిత అంశాలలో వదంతులు, అవాస్తవాలు, ప్రచారం చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించేలా పోస్టులు పెట్టరాదన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన, హేయమైన విద్వేషకర పోస్టులు చేసే వారిపై నిజనిజాలు తెలుసుకోకుండా వివాదస్పద విషయాలు, లేదా తప్పు దారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టినా, షేక్ చేసే వారిపై చర్యలు తప్పవంటున్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యపోస్టు పెట్టడానికి ప్రోత్సహించడం, సహకరించడం, కుట్రచేయడం వంటివి కూడా చట్టరిత్య నేరమని ఎస్పీ తెలిపారు. అలాంటి సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, హెచ్చరిక పోస్టులు పెట్టే వారిని పోస్టులు సైబర్ సెల్‌లోని సోషల్ మీడియా టీమ్ ద్వారానిరంతరం గమనిస్తుంటారని, సోషల్ మీడియాలో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా, అప్రమత్తతతో వ్యవహారించాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా యువత అనవసరపు పోస్టుల ద్వారా వారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, ఒక సారి కేసు నమోదు అయితే ఉద్యోగ అవకాశాలు, పాస్‌పోస్టు, వీసాల కోసం ఇబ్బందులు ఎదురవుతాయని జిల్లా ఎస్పీ దామోదర్ సూచించారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి:కలెక్టర్

**ఒంగోలు, ప్రభాతవార్త**



వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. రానున్న మెగా డీఎస్సీ కోజం జిల్లాలోని బీసీ, ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన వారికి బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని ఒంగోలులోని బీసీ స్టడీ సర్కిల్‌లో శనివారం ఒంగోలు మేయర్ గంగాడ సుజాతతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వెనుకబడిన వర్గాలకు చెందిన 220 మందికి శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. జిల్లా నుంచి 235 మంది శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్నారని, అందరికి శిక్షణ కోసం అవకాశం కల్పించామన్నారు. వీరికి రెండు నెలల పాటు శిక్షణతో పాటు రూ.3వేల స్టయిఫండ్, స్టడీ మెటీరియల్ కోసం మరో వెయ్యి రూపాయల నగదు అందజేస్తారని తెలిపారు. నిపుణుల ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. 1993లో తన విద్యాభ్యాసం పూర్తయిందని, పట్టుదలతో సాధన చేసి ఆ తరువాత ఏడాదే మొదటి ప్రయత్నంలోనే డీఎస్సీ ద్వారా టీచరుగా సెలెక్ట్ అయ్యానని చెప్పారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా కూడా మూడో తరగతి చదువుతున్నప్పుడే ఐఏఎస్ కావాలని లక్ష్యాన్ని పెట్టుకుని చిన్న వయస్సులోనే కల సాకారమయ్యేలా నిరంతరం అభ్యసించారని మేయర్ కొనియాడారు. అదే విధంగా అభ్యర్థులందరూ లక్ష్య సాధనపై దృష్టి సారించాలని వారిలో స్ఫూర్తిని నింపారు. శిక్షణకు ఎంపికైన నిరుద్యోగ మహిళ సుభాషిణి మాట్లాడుతూ తన వంటి ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇంత మంచి అవకాశం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అంజల, సాంగిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ ధనలక్ష్మీ దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు సెపక్‌తక్రా ఎంపిక పోటీలు

**ఒంగోలుటౌన్:** జిల్లా సెపక్‌తక్రా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎబిఎం జూనియర్ కళాశాల మైదానంలో సబ్‌జూనియర్ బాలబాలికల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు యనమల సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకై 8309114074 నంబర్ సంప్రదించాలి.







## సమస్యలకై ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

**- ఒంగోలు వైకాపా సమన్వయకర్త చుండూరు రవి**

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త చుండూరు రవి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాపై నమ్మకం ఉంచి జిల్లాలో ఉన్నతమైనటువంటి పదవి అప్పగించినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రకాశం జిల్లాలో ఉన్నటువంటి సమస్యలపై ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు. నాకు పదవిరావడానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కటారి శంకర్, కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, కసుకుర్తి ఆదెన్న(మాజీ ఎమ్మెల్యే), 14వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్రాన్ ఖాన్, 11వ డివిజన్ కార్పొరేటర్ గంగవరపు ప్రవీణ్‌కుమార్, నాగూర్, బడుగు ఇందిరా, షేక్ మీరావలి, గుడ్డల వెంకటేశ్వర్లు(చిన్న), ఓబుల్‌రెడ్డి, సురేష్, సత్యనారాయణపురం బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహర్షిణి కళాశాలలో సినీతారల సందడి

**- దేవకీ నందన వాసుదేవ మూవీ టీంకు ఆల్ ద బెస్ట్ చెప్పిన శ్రీహర్షిణి**

**ఒంగోలు, ప్రభాతవార్త**





శ్రీహర్షిణి కళాశాలలో దేవకీ నందన వాసుదేవ మూవీ టీం సందడి చేసింది. మాజీ ఎంపి గల్లా జయదేవ్ కుమారుడు, సూపర్ స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు గల్లా అశోక్, ఎక్స్ మిస్ ఇండియా మానసా వారణాసి హీరోహీరోయిన్‌లుగా నటిస్తున్న దేవకి నందన వాసుదేవా సినిమా ప్రయోషన్‌లలో భాగంగా మూవీటీం ఒంగోలులోని శ్రీహర్షిణి కళాశాలలో సందడిచేశారు. కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ పూర్వ విద్యార్థులలో ఒకరు బాలకృష్ణ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తుండగా మరో విద్యార్థి ఈశ్వర్ దత్ ఈ సినిమాకు గాయకునిగా పనిచేస్తున్నారు. గోరంట్ల రవికుమార్ పూర్వవిద్యార్థులు కావడంతో ప్రమోషన్‌కు శ్రీ హర్షిణి కళాశాలకు రావడంతో కళాశాల యాజమాన్యం సినీ హీరోహీరోయిన్‌లతో పాటు నిర్మాత, సింగర్‌లకు ఘనస్వాగతం పలికారు. వేలాదిమంది విద్యార్థులు నడుమ కళాశాలలో సినిమా టీం సందడిచేసింది. మూజీ టీం చేసిన సందడి వాతావరణంతో శ్రీహర్షిణి విద్యార్థిని, విద్యార్థులు కేరింతలతో కళాశాల ప్రాంగణం ఉర్రూతలూగింది. ఈనెల 22న దేవకి నందన వాసుదేవ సినిమా రిలీజ్ కానున్నడంతో విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, సిబ్బంది, విద్యార్థులు మూవీ టీంకు ఆల్‌దబెస్ట్ తెలిపారు. ఘనస్వాగతం పలికిన శ్రీహర్షిణికి మూవీటీం ధన్యవాదాలు తెలిపారు.



























## భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

**దొనకొండ, నవంబర్ 16,ప్రభాతవార్త**



రైతు సోదరులు పంటలకి ఎరువులని వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి ఎన్.లక్ష్మీనారాయణ కోరారు. శనివారం ఎర్రబాలెం,బాదాపురం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకి సూచించారు. మోతాదుకి మించి వినియోగిస్తే నేల విషపూరితం అయి పంటలకి ఉపయోగపడే సూక్ష్మజీవులు నశించి పోతాయని చెప్పారు. రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలకి ఈ నెల 17 నుండి ఈ పంట నమోదు చేయబోతున్నట్లు రైతులతో స్వయంగా పంటల భీమా ప్రీమియం చెల్లించాలని చెప్పారు. వరి,మొక్కజొన్న, మినుములు,పప్పు శనగ,ఎండు మిరప సాగు చేసిన వారు సమీపంలోని మీ సేవా కేంద్రంలో ప్రీమియమ్ చెల్లించాలని కోరారు. మరిన్ని వివరాలకి రైతుసేవా కేంద్రం ఇరు గ్రామ వ్యవసాయ సహాయకుని సంప్రదించాలని కోరారు. ఇరు గ్రామాల రైతులు,గ్రామ వ్యవసాయ సహాయకులు చిన్ని బాబు,వ్యవసాయ విస్తరణ అధికారి జి.యోగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా బంగారు బాల్యం

**దొనకొండ, నవంబర్ 16,ప్రభాతవార్త**



దొనకొండ మండలంలోని చందవరం పోలేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వారి అంగన్వాడీ టీచర్లు సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో బంగారు బాల్యం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రకాశంజిల్లా దొనకొండ మండలం చందవరం మరియు పోలేపల్లి అంగన్వాడీ కేంద్రాల యందు పోలేపల్లి స్కూల్ నందు బంగారు బాల్యం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో బాలికలకు బంగారు భవిష్యత్తు బాల్యాన్ని కాపాడుకుందాం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ బాల్య వివాహాలపై వారికి అవగాహన కల్పిస్తూ వారి యొక్క భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చుకునేందుకు పలు సూచనలు సలహాలు ఇస్తూ బాల కార్మిక వ్యవస్థను రద్దు చేయాలని అంతేకాకుండా ప్రతి ఒక్కరూ చదువుకుంటూ వారి యొక్క జ్ఞానాన్ని పెంచుకోవాలని ఆరోగ్యంగా ఉంటూ వారి భవితను బంగారు బాల్యం కాపాడుకుందాం అంటూ పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ డి.వెంకట లక్ష్మీ,స్కూల్ టీచర్స్ ,నాగ పావని ,ఆశలు,చిరంజీవి సిబ్బంది పాల్గొన్నారు.

## కొమ్మ తెగులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

**దొనకొండ,నవంబర్ 16,ప్రభాతవార్త**



మిరపలో కొమ్మ తెగులు పట్ల అప్రమత్తంగా ఉండాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.జి.రమేష్ రైతులను కోరారు. శనివారం పోలేపల్లి గ్రామంలో క్షేత్ర సందర్శనలో భాగంగా మిరప,కంది పంటలను పరిశీలించారు. గత వారం రోజులుగా ఉన్న వాతావరణం దృష్ట్యా మిరపలో కొమ్మతెగులు ఆశించిందని ,లేత కొమ్మలు ఎండి పోతున్నాయని ,కొమ్మల మీద బూజు ఏర్పడి కనుపుల వరకు ఎండి కొమ్మ విరిగి పోవటం జరుగుతుందని రైతులకు చూపించారు. మంచు మరియు రాత్రి ఉష్ణోగ్రత తగ్గటం వల్ల ఈ తెగులు ఉధృతి ఎక్కువవుతుందని తెలిపారు. సరైన నివారణ చర్యలు తీసుకోకపోతే నష్టం ఊహించనంతగా ఉంటుందని హెచ్చరించారు. కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రాములను 2 గ్రాముల ప్లాంటోమైసిన్ 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చెయ్యాలన్నారు. ఎక్కువగా ఉన్నట్లయితే హెగ్జా కొనాజోల్ మరియు కాప్టన్ మందు కలిసి ఉండే దానిని 400 గ్రాములను ఎకరకి చల్లాలని చెప్పారు. కంది పంటలో ఇప్పుడిప్పుడే మొగ్గ వస్తోందని తుట్టే పురుగు లేదా మారుకా మచ్చల పురుగు రాకుండా ఎకరకి ఒక లీటర్ వేపనూనె లేదా వేపగింజల కషాయాన్ని చల్లుకోవాలని తెలిపారు. వీరి వెంట టెక్నికల్ అధికారి వెంకటేశ్వరరెడ్డి ,మండల వ్యవసాయాధికారి యన్ లక్ష్మీనారాయణ,వ్యవసాయ సహాయకులు వీరాంజనేయులు ,విన్నిబాబు,రైతులు పాల్గొన్నారు.

## 8 మద్యం సీసాలు స్వాధీనం

**సింగరాయకొండ,నవంబర్ 16,ప్రభాతవార్త**



మండలంలోని పానుగోటివారిపాలెంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారనే సమాచారంతో శనివారం ఎక్సైజ్ సీఐ శివకుమారి తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న పానుగోటి జగన్ని అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ తెలిపారు.

## బాలికల బంగారు భవిష్యత్‌కు పాటుపడాలి

**సింగరాయకొండ,నవంబర్ 16,ప్రభాతవార్త**



బాలికల బంగారు భవిష్యత్ కోసం అందరు సహకరించాలని సాంత్వన సేవ డైరెక్టర్ జయకుమార్ తెలిపారు. శనివారం సాంత్వన సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సుందర్‌నగర్ గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో బంగారు బాల్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల ఇష్టాన్ని గుర్తించి బాగా చదివించాలన్నారు. సమానత్వం ,విద్య మరియు బాలికల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కిషోర బాలికలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ రజితశ్రీ,అంగన్వాడీ టీచర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్‌ను కలిసిన బిజెపి నాయకులు

**గిద్దలూరు టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణ భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో నగర పంచాయితీ ఛైర్మన్ పాముల వెంకట సుబ్బయ్యనుశనివారం కలిశారు. ఈ సందర్భం గా వారు ఛైర్మన్‌తో మాట్లాడుతూ పట్టణంలోని శ్రీనివాస థియేటర్, వినాయక స్వామి దేవస్థానం, వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర చెత్త స్టాక్ ఏర్పాటు చేయడం వలన దుర్వాసనతో ఆ ప్రాంతాల ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కావునా వెంటనే ఆ ప్రాంతాల్లో చెత్త వేయడం ఆపి దానిని వేరే ప్రదేశానికి మార్చి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు, వినాయక స్వామి దేవస్థాన కమిటీ మెంబర్ మామిడి కృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**త్రిపురాంతకం, నవంబర్ 16 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో శనివారం మండల పరిషత్ అధ్యక్షులు గొట్టిముక్కల రెబ్కా అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశంలో అన్నిశాఖల అధికారులు వారివారి శాఖలకు సంబంధించిన నివేదికలను వివరించారు. సమావేశంలో ఐసిడిఎస్ అధికారిణి మాట్లాడుతూ మండలంలోని కొన్ని గ్రామాల్లో అంగన్ వాడీ కేంద్రాలలో సరైన విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో గాలి, వెలుతురు ఉండడం లేదని అందువలన సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండవలసిన చిన్నారులు మధ్యాహ్నం 12గంటలకు భోజనం చేసుకొని ఇండ్లకు తిరిగి వెళ్తున్నారని అన్నారు. దీని ద్వారా విద్య బోధనా విధానానికి దూరం అవుతున్నారని తెలిపారు. గ్రామాల్లో అంగన్ వాడీ కేంద్రాలకు అద్దెకిచ్చిన భవన యజమానులను కరెంటు విషయమై అడగగా ఖాళీ చేయమని అంటున్నారని తెలిపారు. సమావేశంలో మాజీ ఎంపిపి ఆళ్ల ఆంజనేయరెడ్డి ప్రతి శాఖలోని పనితీరు గురించి ఆరా తీశారు. సమావేశంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రాజ్ కుమార్, మండల విద్యాశాఖాధికారి తులసి, మల్లికార్జుననాయక్, ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి నాగేశ్వరరావు, నాయక్, ఏపిఓ సుజాత, వ్యవసాయ శాఖ అధికారిణి నీరజ, వెలుగు ఏపిఎం ఎడ్వర్డ్, గృహనిర్మాణ శాఖ డి శ్రీనివాస్, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. సర్వసభ్య సమావేశం పోలీస్ భద్రతా నడుమ సభ సాదాసీదాగా ముగిసింది.

## మూడవ రోజున కొనసాగిన 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

**అద్దంకి , నవంబరు 16 ,ప్రభాతవార్త**



అద్దంకి శాఖాగ్రంధాలయంలో శనివారం మూడవ రోజున 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు కొనసాగాయి. ఈ సందర్భంగా మూడవ రోజున గ్రంధాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాధన్, పాతూరి నాగభూషణం, వెంకటరమణయ్య మొదలైన వారిని స్మరించుకొనుట జరిగింది. అనంతరం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశ్రాంత బ్యాంకు ఉద్యోగి దివాకర్ దత్తు, గ్రంధ పాలకుడు సుగుణరావు, అర్చకులు వెంకట ప్రసాదరావు, రవీంద్రభారతి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎల్వి మోహనరావు, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పప్పుదినుసుల సాగుతో లాభసాటిగా వ్యవసాయం

**బల్లికురవ, నవంబర్ 16, ప్రభాతవార్త**



పప్పుదినుసుల సాగు చేపట్టడం ద్వారా రైతన్నలు వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చగలుగుతారని వ్యవసాయాధికారి కుమారి అన్నారు. శనివారం మండలంలోని కూకట్లపల్లి, వెలమవారి పాలెం గ్రామాల్లో పొగాకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా కుమారి మాట్లాడుతూ పొగాకు వాడకం వలన మనుషుల ఆరోగ్యం పాడవుతుందని, అధికంగా సాగు చేయడం వలన డిమాండ్ తగ్గి రైతులు నష్టపోవడం జరుగుతుందని తెలిపారు. అందుకోసమే పొగాకు సాగు తగ్గించి దానికి బదులుగా మొక్కజొన్న, అపరాలు, చిరుధాన్యాలు సాగు చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్నలో మేలైన యాజమాన్య పద్ధతులు, చీడ పీడల నివారణ గురించి వివరించారు. అలాగే ఖరీఫ్‌లో పండించిన వరి ధాన్యాన్ని రైతు సేవ కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రేడ్ ఆ రకం క్వింటాలుకు రూ.2320లని, సాధారణ రకం రూ.2300లని, తెలిపారు. గోనె సంచులు, లేబర్ ఛార్జీలు,మిల్లుకు చేరే వరకు రవాణా ఖర్చులు ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. ముఖ్యంగా తేమ శాతం 17 శాతం ఉండేటట్లు ఆరబెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది చెన్నకేశవరెడ్డి, వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు మామిళ్ళపల్లి సాంబశివరావు, తిరుపతి దానయ్య, వెంకటేశ్వరరావు, ఇప్పల అంజిరెడ్డి, చిన్న నాసరరెడ్డి రైతులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు

**వెలిగండ్ల, నవంబర్ 16, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన వెలిగండ్ల, కంకణంపాడు సచివాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒంగోలు అన్నమ్మ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయపాలన పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఉద్యోగుల హాజరు దస్త్రాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ధేశించిన ప్రకారం అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయాలని ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ పరిధిలో శాఖల వారీగా జరిగే పథకాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బంగారు బాల్యం వారోత్సవాలు

**అర్థవీడు, నవంబర్ 16, ప్రభాతవార్త**



మండలంలోని బోగోలు గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో ఎంఎల్‌హెచ్‌పీ నరేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మన హక్కులు తెలుసుకుందాం అనే విషయం గురించి అవగాహనకార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాల కార్మికుల నిర్మూలన,14 సంవత్సరాల లోపు బాల బాలికలను పాఠశాలలో చేర్పించడం, బాల్య వివాహాలను అరికట్టడం, లైంగిక వేదింపుల నిర్మూలన బాల బాలికల ఆరోగ్యసంరక్షణకు సంబంధించి వాటి యొక్క విశిష్టతను తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోగోలు అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు శ్రీదేవి, ఆశా కార్యకర్త అంకమ్మ, ఏఎన్ఎం సోఫియా, రాణిపురం అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు హసీనా తదితరులు పాల్గొన్నారు.

## రామ్మూర్తినాయుడు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం

**మార్టూరు, నవంబర్ 16, ప్రభాతవార్త**



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామ్మూర్తి నాయుడు మృతి ఆయన కుటుంబ సభ్యులకు, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీకి తీరని లోటని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు 1994 నుంచి 1999 వరకు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. రామ్మూర్తి నాయుడు అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

## శివనామస్మరణతో పులకించిపోతున్న యువత

**బల్లికురవ, నవంబర్ 16, ప్రభాతవార్త**



శాస్త్ర సాంకేతిక రంగాల్లో నిత్య నూతన వరవడికి శ్రీకారం చుడుతున్న రోజులలో సైతం నేటి యువత ఆధ్యాత్మిక భావం వైపు దృష్టి మరల్చడం శుభపరిణామంగా చెప్పక తప్పదు. పవిత్ర కార్తీక మాసంలో అత్యున్నత విద్యను అభ్యసించే విద్యార్థినులు సైతం భగవత్ భావంతో పులకించి పోతున్నారంటే దైవత్వం వారిలో ఎంతటి ప్రభావాన్ని చూపుతుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. భగవత్ జ్ఞానాన్ని ఏ విశ్వవిద్యాలయం అందించలేదని ప్రకృతి నుండి దైవత్వాన్ని అలవర్చుకోవడం మధురమైన అనుభూతిని కలిగిస్తుందని నేటితరం విద్యార్థినులు తమ భక్తి భావాన్ని వెల్లడిస్తున్నారు. దైవత్వం అనేది ఒక ప్రత్యేకమైన అనుభవంగా యువత వెల్లడిస్తుంది.

## సెమీ క్రిస్మస్ క్రికెట్ టోర్నమెంట్

**పెద్దదోర్నాల, నవంబర్ 16, ప్రభాతవార్త**



సెమీ క్రిస్మస్ వేడుకను పురస్కరించుకుని శనివారం పెద్దదోర్నాల ఏబీఎం యూత్ టీమ్ అటవీశాఖ అతిధి గృహం మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను సంఘ కాపరి ముండ్ల కృపాకర్, సంఘ సెక్రటరీ డోలు దేవదానం(బాబు) రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. విజేతలకు సెమీ క్రిస్మస్ రోజు బహుమతి ప్రధానం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఏబీఎం యూత్ సభ్యులు పందిటి కిషోర్, ఎలకపాటి చిన్న లక్ష్మయ్య, కటికల కాశీం, డోలు వినయ్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణీకులకు సురక్షిత ప్రయాణ సౌకర్యాన్ని అందించాలి

### - గిద్దలూరు డిపో మేనేజర్ బి చంద్రశేఖర్

**గిద్దలూరు టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త**



ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకులకు సురక్షిత ప్రయాణ సౌకర్యాన్ని సిబ్బంది అందించాలని గిద్దలూరు డిపో మేనేజర్ బి చందశ్రేఖర్ అన్నారు. పట్టణంలోని స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణంలో శనివారం డిపో మేనేజర్ బి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నవంబర్ 16 నుండి డిసెంబర్ 15వరకు సమయపాలన మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు బస్సును పూర్తి ఏకాగ్రతతో నడిపి ఎదుటి వాహనములను గమనిస్తూ అవసరమైన సమయంలో వేగ నియంత్రణ చేస్తూ ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ప్రయాణీకులతోటి మర్యాదపూర్వకంగా చిరునవ్వుతో సంభాషిస్తూ వారికి సహకరిస్తూ విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మౌనిక, సీనియర్ నాయకులు, కండక్టర్లు, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బాబా ఆలయ వార్షికోత్సవం

**బల్లికురవ, నవంబర్ 16, ప్రభాతవార్త**



పవిత్ర కార్తీక మాసం ఈ ఆధ్యాత్మిక మాసంలోనే మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న షిర్డీ సాయిబాబా ఆలయ 15వ వార్షికోత్సవం నేడు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలియజేసింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంతో పాటు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కొనసాగనున్నాయి. శనివారం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలు స్వామికి విశేషాలంకరణ కొనసాగుతుంది.

## రోడ్డు మార్జిన్ ఆక్రమిత కట్టడాలు, బంకులు తొలగించండి

- ఆక్రమణదారులకు దోర్నాల పంచాయతీ కార్యదర్శి నోటీసులు
- ఒక వైపే కాదు రెండు వైపులు తొలగించండి
- ఆక్రమణదారులు తిరిగి పంచాయతీ కార్యదర్శికి వినతి

**పెద్దదోర్నాల, నవంబర్16, ప్రభాతవార్త**





నోటీసు అందిన మూడు రోజులలో బంకులు,కంచె, కట్టడాలు, తొలగించుకోవాలని, అట్లు చేయని యెడల గ్రామ పంచాయతీ వారే తొలగించి అయిన ఖర్చులు మీ నుండి రాబట్టబడునని హెచ్చరిస్తూ పెద్దదోర్నాల గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు ఆక్రమణ దారులకు నోటీసులు జారీ చేశారు. అదేమీ కుదరదు ఒక వైపే కాదు అవతలి వైపు ఆక్రమణలు కూడా తొలగించాలని కాంపౌండ్ ఆనుకొని బంకులు ఉన్న ఆక్రమణదారులు పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరావుకు శనివారం వినతిపత్రం అందజేశారు.దీంతో చర్యలు ఉంటాయా ఉండవా అంటూ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. మండల కేంద్రమైన పెద్దదోర్నాలలోని శ్రీశైలం రోడ్డులో ప్రభుత్వఆసుపత్రి కాంపౌండ్‌ను ఆనుకొని కొందరు బంకులు షాపులు కట్టడాలు నిర్మించుకుని ఆక్రమించుకున్నారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో, నిత్యం ఆసుపత్రికి రోగులను తరలించే వాహనాలకు, రోగులకు ఈ ఆక్రమణలు ఆసుపత్రికి ఆటంకంగా మారాయి. ప్రభుత్వ ఆసుపత్రికి ఆనుకుని శ్రీశైలం రోడ్డు మార్జిన్‌లు ఆక్రమించుకున్న ఆక్రమణదారులను తొలగించి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు వెళ్ళింది. దీంతో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ ఇటీవల ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేశారు. ఆసుపత్రి కాంపౌండ్ చుట్టు పక్కల ఆక్రమణలు ఎవరు చేశారు విచారణ చేసి నివేదిక పంపాల్సిందిగా ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఈ ప్రక్రియ అనంతరం మార్కాపురం సబ్‌కలెక్టర్ ఆదేశాల మేరకు ఆక్రమణదారులకు గ్రామ పంచాయతీ ద్వారా నోటీసులు అందాయి. పబ్లిక్ రోడ్డులో బంకుతు, డోబ, కృఎ ఒదర కట్టడాలు నిర్మించుకున్న ఆక్రమణదారులు నోటీసు అందిన మూడు రోజుల లోపల తొలగించుకోవాలని, అట్లు తొలగించని యెడల గ్రామ పంచాయతీ వారే బంకులను కట్టడాలను తొలగించి అందుకు అయిన ఖర్చులను మీ నుండే రాబట్టుటే కాక తగిన జరిమాన కూడా విధించబడునని పబ్లిక్ రోడ్డును ఆటంకపరిచిన వారికి జారీ చేయు నోటీసు అని పెద్ద దోర్నాల గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు నోటీసులు జారీ చేశారు. దీంతో తాము బంకులను జరుపుకుని ఆసుపత్రికి అడ్డం ఆటంకం లేకుండా తొలగిస్తామని అయితే మేమే కాదు ఆక్రమించుకున్నది. శ్రీశైలం రోడ్డు అవతలి వైపుల కూడా ఆక్రమించుకున్నారని, మమ్ములను తొలగిస్తే వారిని కూడా తొలగించాలని, మేము బంకులు తొలగించడానికి కొంత వ్యవధి కావాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరావుకు ఆసుపత్రి వైపు ఆక్రమణదారులు వినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని కార్యదర్శి అర్జీ దారులకు వివరించారు. ఇదిలా ఉంటే శ్రీశైలం రోడ్డులో కొందరు పలుకుబడి ఉన్న వారు ఆక్రమించుకుని వేల రూపాయలు అడ్వాన్స్ కింద తీసుకుని అద్దెలు వసూళ్లు చేసుకుంటున్నారని, కొందరు పేదలు మాత్రమే బంకులే జీవనాధారంగా ఆక్రమించుకుని జీవిస్తున్నది బహిరంగ రహస్యమే. అయితే వీరికి ఏద ఒక వైపు ప్రభుత్వం లేదా గ్రామ పంచాయతీ జీవనాధారం కోసం స్థలాలు కేటాయిస్తే మంచిది. ఏదీ ఏమైనప్పటికి చట్ట ప్రకారం ధనికులైన పేదవారైనా 1994 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సెక్షన్ 96, 131, 271 నందలి షెడ్యూల్ 3 మేరకు తొలగించుకోవాల్సిందేనని గ్రామ పంచాయతీ నోటీసులు జారీ చేసింది.

## నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా మండ్ల శ్రీనివాసులు

**గిద్దలూరు టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త**



గిద్దలూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా కొండపేట గ్రామానికి చెందిన మండ్ల శ్రీనివాసులును నియమించినట్లు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు ఆదేశాల మేరకు నియమించి నియామక పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం అభ్యున్నతికి తన శక్తిమేరకు కృషిచేస్తానని తెలిపారు. తనను బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా నియమించడంపట్ల రాష్ట్రఅధ్యక్షులు లాకా వెంకగళరావుకు, నియోజకవర్గ అధ్యక్షులు బండి శ్రీనివాసులులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బోదనబోయిన అరుణ్ కుమార్ యాదవ్,పలువురు బీసీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చదరంగం పోటీల ద్వారా మేధాశక్తిని పెంపొందించుకోవచ్చు

### - రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మొర్రి పిచ్చయ్య

**గిద్దలూరు టౌన్, నవంబర్ 16 ,ప్రభాతవార్త**



విద్యార్థులు చదరంగం పోటీల ద్వారా తమ మేధాశక్తిని పెంపొందించుకోవచ్చని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య అన్నారు. పట్టణంలోని స్థానిక శాఖా గ్రంధాలయంలో 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా 3వ రోజు శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంధాలయ ఉద్యమానికి కృషిచేసిన ఎస్ఆర్ రంగనాధన్, పోతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచెర్ల హరిసర్వోత్తమరావుల చిత్రపటాలకు ఆయన పూలమాలవేసి నివాళలర్పించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన చదరంగం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ ప్రతిఒక్కరు చిన్ననాటి నుంచి చదరంగం ఆటపై మక్కువ పెంచుకొని ఆడుతూ ప్రపంచ ప్రసిద్ధ చదరంగం క్రీడాకారులైన విశ్వనాధ ఆనంద్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో గ్రంధపాలకుల ప్రసన్నకుమారి, విశ్రాంత ఉపాధ్యాయులు రామిరెడ్డి, వెంకట రామిరెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన కురంగి

**కంభం రూరల్, నవంబర్ 16, ప్రభాతవార్త**



కంభం గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్‌గా 1980 నుండి 1985 సంవత్సరం వరకు సేవలందించిన కురంగి గాలెయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కురంగినరసింహారావు కార్తీక మాసం పురస్కరించుకొని గ్రామ పంచాయితీ పారిశుద్య కార్మికులకు, నిరుపేదలకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కంభం సర్పంచ్ పల్నాటి బోదయ్య హాజరై దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్నాటి బోదయ్య మాట్లాడుతూ పంచాయితీ పారిశుద్య కార్మికులకు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముమ్ముందు ఇటువంటి సేవాకార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం సర్పంచ్ బోదయ్యను కురంగి నరసింహారావు కుటుంబ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కంభం గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ సయ్యద్ ఖాశిం, అంగం నాగేశ్వరరావు, దాదా, పంచాయితీ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యం - ఎంపీడీఓ జ్యోతి

**మద్దిపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త**



గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిన ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన కోసం నిధులు కేటాయించడం జరిగిందని ఎంపీడీఓ బి.జ్యోతి పేర్కొన్నారు. శనివారం నాడు స్థానిక మండల కేంద్రంలోని ఎన్‌హెచ్16 సర్వీస్ రోడ్డులోని శివాలయం వద్ద నుంచి కడియాల రంగారావు ఇంటి వద్ద వరకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మండవ జయంత్‌బాబు, ఎంపీడీఓ జ్యోతి, మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, పంచాయతీ ఐదో వార్డు మెంబరు నూనె శ్రీనివాసరావు, పీఆర్ ఏఈ రవిబాబు, టీడీపీ నాయకులు నవ్వులూరి శివకృష్ణ, రెబ్బవరపు ప్రభాకర్, సుద్దపల్లి అనిల్, నాయుడు భానుచందర్, వేల్పుల నాగరాజు, చుంచు హరిబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనిల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఒంగోలు సమన్వయకర్తను కలిసిన మండల వైసీపీ నాయకులు

**మద్దిపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త**



వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయం నుండి శుక్రవారం నాడు మద్దిపాడు మండలం వెంకట రాజుపాలెం గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్సార్సీపీ నాయకులను ఒంగోలు సమన్వయకర్తగా చుండూరి రవిని పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి నియమించిన నేపథ్యం లో ఆయనను మద్దిపాడు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాక కోటిరెడ్డి, జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు బెజవాడ రాము, మాజీ వైస్ ఎంపీపీ భర్త గుడ్డపాతల రవి, పలువురు వైఎస్సార్సీపీ పార్టీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి తమ అభినందనలు తెలియజేశారు.

## మల్లవరం బ్రాహ్మణ సత్రంలో కార్తీక సమారాధన

**మద్దిపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త**

మల్లవరం ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో బ్రాహ్మణ సత్రంలో కార్తీక సమారాధన కార్యక్రమాన్ని ఈనెల 17న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకునే నిర్వాహకులు రుసుం చెల్లించాల్సిందిగా నిర్వాహకులు కోరారు. మధ్యాహ్నం 12గంటల నుండి రెండున్నర వరకు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

**మద్దిపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త**



ఏడుగుండ్లపాడు శాకా గ్రంధాలయం నందు 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వారోత్సవాల్లో భాగంగా గ్రంధాలయ పితామహులు అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, ఎస్ఆర్రంగనాథన్ చిత్రపటాలకు పూలమాల వేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. వ్యాసరచన పోటీలు నందు 20 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడుగుండ్లపాడు లైబ్రేరియన్ రోహిణి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బాల్యంలో మంచి అలవాట్లే భవిష్యత్తును నిర్దేశిస్తాయి

**జరుగుమల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త**



బాల్యంలో మంచి అలవట్లే భవిష్యత్తును నిర్దేశిస్తాయని మండల విద్యాశాఖాధికారి బి.నాగేంద్రవదన్ అన్నారు. బంగారు బాలోత్సవం కార్యక్రమంలో భాగంగా జరుగుమల్లి మండలం చిరికూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖాధికారి బి.నాగేంద్ర వదన్, పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గొప్ప మహనీయులంతా చిన్నతనం నుండి క్రమశిక్షణతో స్వేచ్ఛగా ఆటపాటలతో తమ బాల్యాన్ని అనుభవించారని తెలియజేశారు. బాలలకు అనేక రకాల హక్కులున్నాయని అన్నారు. ఎంపీడీఓ రమణమూర్తి మాట్లాడుతూ బంగారు బాల్యం కార్యక్రమంలో క్రమశిక్షణతో చదివి శ్రద్ధగా ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, విద్యార్థి దశలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, భవిష్యత్తును చక్కగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.అనురాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసుకోవాలి

**పొన్నలూరు, నవంబర్ 16, ప్రభాతవార్త**



పొన్నలూరు మండలంలోని ముత్త రాజుపాలెం గ్రామంలో పందిళ్ళ చిన్న బ్రహ్మయ్య ఉపాధి హామీ నిధులతో నిర్మాణం చేయుచున్న గోకులం షెడ్లను మండల స్పెషల్ అధికారి డి.వరలక్ష్మి, ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత పరిశీలించారు. మండల స్పెషల్ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ నిధులతో గోకులం షెడ్లతో సన్న చిన్న కారు రైతులకు ఎంతో చేయూతను ఇస్తుందని చెప్పారు. మండలంలో మంజూరైన షెడ్లు అన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ నిధులతో పొన్నలూరు మండలంలో 25 గోకులం షెడ్లు మంజూరు అయ్యాయని, వాటిలో 12 గోకులాలు షెడ్లు నిర్మాణం మొదలు పెట్టారని, 2 గేదెలు ఉంటే రూ,1,15000, 4 గేదెలు ఉంటే రూ.1,85000, 6 గేదెలు ఉంటే రూ.2,3000 నిధులతో లబ్ది దారుడు 10 శాతం కట్టాలని, 90శాతం ఉపాధి హామీ నిధులతో చెల్లిస్తారని చెప్పడం జరిగింది. ఇదే విధంగా పొట్టేళ్లను, గొర్రెలకు, మేకకు, కోళ్ళకి కూడా 70 శాతం సబ్సిడీతో షెడ్లు నిర్మించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఇరిగేషన్ ఎంజే రవికుమార్, పంచాయతీ కార్యదర్శి నారాయణ, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ టీఏ రమణయ్య పాల్గొన్నారు.

## జ్ఞాన సముపార్జన కోసం గ్రంధాలయాలు అవసరం

### – మండల విద్యాశాఖాధికారి రమణయ్య

**హనుమంతునిపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త**



57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు శనివారం మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ హైస్కూల్ నందు హనుమంతునిపాడు శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రంథాలయ ఉద్యమకారుల ప్రముఖులకు నివాళులర్పించు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి రమణయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయ అభ్యున్నతి కోసం బ్రిటీష్ కాలం నుండి భారతీయులకు స్వాతంత్ర్య ఉద్యమ సమాచారం, జ్ఞాన సముపార్జన కోసం గ్రంథాలయాలు అవసరమని ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని పోరాడిన ఉద్యమవీరులు అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం ఆదర్శప్రాయులని అన్నారు. తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీవీ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి విద్యతో పాటు లోకజ్ఞానం అవసరమని లోకజ్ఞాన సముపార్జనకు ప్రతి ఒక్కరు గ్రంథాలయాలలో పుస్తక పఠనం అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు షేక్ అహ్మద్ షరీఫ్, ఉపాధ్యాయులు రమణారెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జార్జి బీఫార్మసీ కళాశాలలో ఘనంగా 20వ గ్రాడ్యుయేషన్ డే

**మార్కాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త**



జార్జి బీ ఫార్మసీ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 2024 సంవత్సరం బిఫార్మసీ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రొవిజనల్ పట్టా ప్రధాన ఉత్సవ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ డీవీ మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఫార్మసీ రంగంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి కష్టమైన సేఫ్ మెడిసిన్స్ అవసరాలనుసారమైన మందుల గురించి తెలిపారు. జాపాన్లో ప్రస్తుతం వాడుతున్నటువంటి ట్రస్టు మెడిసిన్ విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి నిమ్స్ యూనివర్సిటీ ముంబై హెచ్ఓడీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మ సోటిక్స్ డాక్టర్ కోటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ మందుల తయారీలో క్వాలిటీ ప్రమాణాలను పాటించాలని దానికి తగిన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. తన పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యతను ఫార్మసీ యొక్క అనుబంధ విభాగాలను ఫార్మసీ ఎంబీఏ, ఇతర అనుబంధ విషయాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజా జయరావు, డాక్టర్ పి.శ్రీకాంత్, డాక్టర్ సునీత, డాక్టర్ భాస్కర్ డాక్టర్ రఘువీర్, రాజ్కుమార్, ముజీబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

**మార్కాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త**



మరుగున పడిపోతున్న గ్రంధాలయాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని ఉపాధ్యాయుడు ఏపీ సుబ్బారావు అన్నారు. శనివారం స్థానిక బి.గ్రేడ్ గ్రంధాలయంలో జరిగిన 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు మూడో రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చారిత్రాత్మక గ్రంధాలయాలు ఎన్నో ఉన్నాయని ప్రోత్సాహం లేక వేలాది గ్రంధాలు చెదలు పట్టి వినియోగానికి నోచుకోకుండా పోతున్నాయని అన్నారు. రోజులు మారిన, సాంకేతిక రాజ్యమేలిన ,గ్రంధాలయ విశిష్టత ఏ మాత్రం తగ్గదని గ్రంధాలయాలు సరస్వతి నిలయాలు అని అన్నారు. సందర్భంగా గ్రంధాలయ పితామహులు అయ్యంకి వెంకటరమణ, ఎస్ఆర్ రంగనాథన్, గాడిచర్ల హరి సర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం, కాశీనాథుని నాగేశ్వరరావుల గ్రంధాలయ ఉద్యమ సారధ్యాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం పాటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వివి సుభాషిని, పుష్పలత, కుమారి, జే.సంధ్య తదితరులు పాల్గొనగా గ్రంధాలయ పాలకుడు గాయం వెంకటశివారెడ్డి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## నిరాధరణకు గురైన బాల బాలికలను ఆదుకోవాలి

### – సబ్ కలెక్టర్ వెంకట నాగ త్రివినాగ్

**మార్కాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త**



బాల్యం బాలల హక్కులు బాల్యం విలువలు తెలియజేస్తూ నిరాధారణకు గురైన బాల బాలికలను ఆదుకోవాలని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ నాగ త్రివినాగ్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న బంగారు బాల్యం వారోత్సవాల మూడో రోజు కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఆర్థిక పరిస్థితుల కారణం తల్లిదండ్రుల పేదరికం విద్య లేకపోవడం కారణంగా అనేక మంది విద్యార్థులు హక్కులను పొందలేకపోతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమంలో నిరాధారణకు గురైన బాల బాలికలను సమ్మిళితం చేసి బంగారు బాల్యం లక్ష్యాన్ని తెలియజేసేందుకు వారం రోజుల పాటు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. బాల బాలికలలో చైతన్యం వికసించేటట్లు బంగారు బాల్యం కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉప విద్యాశాఖాధికారి బి.సామ్యేల్ జాన్ మాట్లాడుతూ విద్యావంతమైన ఆరోగ్యకరమైన బాల్య వివాహరితమైన బాల కార్మిక రహితమైన జిల్లాగా ప్రకాశం జిల్లాను ఆవిష్కృతం అయ్యేలా బంగారు బాల్యం వారోత్సవాలు చైతన్యపురితంగా ఉన్నాయని అన్నారు. బాలల భద్రత లింగ వివక్ష లేని సమాజం అవసరమని అన్నారు. మూడో రోజు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధఅంశాలపై వ్యాసరచన పోటీలు చిత్రలేఖణం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్రెడ్డి అధ్యక్షత వహించగా మార్కాపురం మండల విద్యాశాఖ అధికారులు రాందాస్ నాయక్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్యామ్ సుధాకర్, వీరారెడ్డి, సుధాకర్రెడ్డి, జీఎల్ రమేష్బాబు, కాలంరాజు వేణుగోపాల్, విజయభారతి,సక్రునాయక్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోసానిపై పోలీసుస్టేషన్లో ఫిర్యాదు

**మార్కాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త**




సినీ నటుడు పోసాని కృష్ణ మురళిపై కూటమి నాయకులు మార్కాపురం పట్టణ పోలీసు స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ డీఆర్ నాయుడు, తెలుగుదేశం నాయకులపై పోసాని కృష్ణమురళి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కూటమి నాయకులు డాక్టర్ మౌలాలి, ఇబ్రహీంఖాన్, సయ్యద్ సాదిక్, కనిగిరి బాల వెంకటరమణ, మల్లిఖార్జున శర్మలు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## ఏపీయుడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు

### – జర్నలిస్టుల రక్షణకు ఒక ప్రత్యేక చట్టం తేవాలి

### – యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ డిమాండ్

**మార్కాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త**




ప్రజాస్వామ్య వ్యవస్థలో నాల్గో స్తంభంగా ఉన్న పత్రికా స్వేచ్ఛపై రోజుకు రోజుకు పెరుగుతన్న దాడులను నివారించేందుకు జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఏపీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఏపీయుడబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల గత దశాబ్ద కాలంలో జర్నలిస్టులపై అక్రమ కేసులు, మీడియాపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయని, ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చ అని అన్నారు. ఏ దేశంలోనైనా పత్రిక స్వేచ్ఛ బలంగా ఉంటేనే ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా అంతే పటిష్టంగా ఉంటుందని అన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర రాజధాని డెహ్రాడూన్లో ఇటీవల జరిగిన ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ కార్యవర్గ సమావేశంలో కూడా జర్నలిస్టుల రక్షణకు సంబందించి ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులకు అక్రిడేషన్లు అందలేదని, దీంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కావున ఎన్డీఏ నూతన కూటమి ప్రభుత్వమైనా ఎటువంటి ఆంక్షలు లేకుండా జిల్లాలోని జర్నలిస్టులందరికి అక్రిడేషన్లు మంజూరు చేయాలని, అలాగే నివాస స్థలాలు కూడా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కోవిడ్ సమయంలో విధి నిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తామని గత ప్రభుత్వం జీవో ఇచ్చిందే తప్ప ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని, కావున ఈ ప్రభుత్వమైనా వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అలాగే జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎప్పటి నుంచో పెండింగ్లో ఉన్న మజీద్ యు కమిటీ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్త దినపత్రిక బ్రాంచ్ మేనేజర్, యూనియన్ సీనియర్ నాయకులు మూల అల్లూరిరెడ్డి, ప్రెస్క్లబ్ అధ్యక్షులు డి.మోహన్రెడ్డి, మాజీ కార్యదర్శి జీఎల్ నరసింహారావు, ఏపీయుడబ్ల్యూజే జిల్లా కోశాధికారి డి.బాబి, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే అన్ను,ప్రెస్క్లబ్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు ఎస్కే మహబూబ్ సుభాని,సహాయ కార్యదర్శి బి.సురేష్, యూనియన్ నాయకులు టి.నారాయణరెడ్డి, వేసపోగు రాజు,వై.సుబ్బారావు, మల్లిఖార్జునరావు, ఎస్కే కరీం,ఎస్కే మస్తాన్,సుబ్రహ్మణ్యం, ఆదినారాయణ, ఎస్కే షౌకత్, డాక్టర్లు రాంబాబు, కిరణ్ కుమార్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్లు పంపిణీ

**యర్రగొండపాలెం, నవంబర్16, ప్రభాతవార్త**



యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఏపియూడబ్లూజే యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా య ర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సీనియర్ జర్నలీస్టు షేక్.నూరుదీ న్ ఆధ్వర్యంలో గర్భిణీలకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్,డాక్టర్ కృష్ణారెడ్డి,ఏపియూడబ్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు షేక్.మహబుబ్బాష,కటిక శంకర్,గర్నెపూడి కోటి,కంచి బాలసుబ్రమణ్యం,ఉప్పలపాటి ఏసోబు,ఆవుల బిట్టు,కంచర్ల నాగేశ్వరగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగి ముండ్ల సుధీర్ కుమార్ మృతి

**యర్రగొండపాలెం, నవంబర్16, ప్రభాతవార్త**



యర్రగొండపాలెం పట్టణలోని ఇందిరానగర్లో నివాసం ఉంటున్న సచివాలయ ఉద్యోగి ముండ్ల సుధీర్ కుమార్ మృతి చెందిన సమాచారం తెలుసుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్బాబు శనివారం ఉదయం సుధీర్ కుమార్ భౌతికకాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తెలుగుదేశంపార్టీ నాయకులు చేకూరి సుబ్బారావు,కాకర్ల కోటయ్య,యం.మంత్రునాయక్,రెంటపల్లె సుబ్బారెడ్డి,షేక్ మస్తాన్వలి,చేదూరి కిషోర్, తదితరులు ఉన్నారు.

## రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

### – ఎంపీడీవో సుందరరామయ్య



**తాళ్లూరు, నవంబర్ 16, ప్రభాతవార్త**

పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణంలో తగిన నాణ్యతా ప్రమాణాలను పాటించాలనిఎంపీడీవో కే.సుందరరామయ్య సూచించారు. మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఎంపీడీఓ పరిశీలించారు. ఈ రోడ్డు నిర్మాణానికి దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ రూ.10లక్షల నిధులు మంజూరు చేయించారు. మంజూరైన సీసీ రోడ్లను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలని ఎంపీడీవో సూచించారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి శాగం కొండారెడ్డి, నాయకులు పోలంరెడ్డి రమణారెడ్డి, ఎంపీడీవో కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎస్.సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తాళ్లూరు, నవంబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఇన్ఛార్జ్ ఏఈ వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వీసీబీ, కొత్త లైన్ పనులు నిమిత్తం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ నిలిచిపోతుందని వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని ఆయన కోరారు.

## బంగారు బాల్యం కోసం బాటలు వెయ్యాలి

### – మండల విద్యాశాఖధికారి పి.ఆంజనేయులు

**యర్రగొండపాలెం, నవంబర్16, ప్రభాతవార్త**



యర్రగొండపాలెం పట్టణంలోని జిల్లాపరిషత్ హైస్కూల్,కస్తూర్బిబాలికల పాఠశాలలో శనివారం మన కోసం మనం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిదిగా మండలవిద్యాశాఖదికారి పి.ఆంజనేయులు హాజరైనారు.ముందుగా వ్యాసరచన పోటీలు నిర్వాహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు,నాణ్యమైన విద్యను పొందడం బాలలహక్కు అన్నారు. బాలకార్మిక వ్యవస్థ బాల్యవివాహాలు మొదలగు వాటివలన బంగారు బాల్యం కుంటుపడుతుందని ఆయన వివరించారు.గ్రామల్లో జరుగుతున్న బాల్యవివహాలను అరికట్టవలసిన బాధ్యత మన మై ఎంతో ఉందని ఆయన అన్నారు.యంఇవో 2 మల్లునాయక్ మాట్లాడుతు ఈ కార్యక్రమం ద్వారా అన్ని పాఠశాలల్లో బంగారు బాల్యం సాకారం అవుతుందన్నారు.అనంతరం వివిధపోటీలల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కె.జిబివి ప్రిన్సిపల్ తిరుమలదేవి,హెచ్ ఎం.పిచ్చిరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికపై అవగాహన సదస్సు

**బేస్తవారిపేట, నవంబర్ 16 ప్రభాతవార్త**



2025-26ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక జిపి డిపిపై పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ వి.రంగనాయకులు ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రంగనాయకులు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో శిక్షణ పొందిన పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా మండలంలోని 19గ్రామ పంచాయితీలకు సంబంధించిన సర్పంచ్లు, ఎంపిటిసిలు, అన్ని డిపార్ట్మెంట్ అధికారులకు శిక్షణనిచ్చేందుకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు ఓసురారెడ్డి, జెడ్పిటిసి రాజులయ్య, మండల స్థాయి అధికారులు, అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, పంచాయితీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో పాత్రికేయుల పాత్రపై వ్యాసరచన పోటీలు

**పుల్లలచెరువు, నవంబర్ 16 ప్రభాతవార్త**



మండల పాత్రికేయుల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు శనివారం నేటి సమాజంలో పాత్రికేయుల పాత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండలంలోని పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించండి

**రాచర్ల, నవంబర్ 16 ప్రభాతవార్త**



విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలని గద్దలూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి అంబటి ఓంకార్ అన్నారు. మండల కేంద్రమైన రాచర్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు రాచర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో చట్టాలు వాటి నిర్వహణ అమలు తదితర విషయాలపై మాట్లాడారు. విద్యతోపాటు ప్రతి విద్యార్థికి చట్టంపై అవగాహన అవసరమని అన్నారు. చట్టాల గురించి తెలిస్తే హక్కుల సాధన గురించి తెలుసుకోవచ్చని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కొరకు అనేక చట్టాలను ప్రవేశపెట్టిందని ఆ చట్టాలను సంబంధిత అధికారులు అమలు పరుస్తున్నారని అవి మనకు దక్కుతున్నాయా లేదా అని తెలుసుకోవాల్సి న బాధ్యత మనపై ఉందన్నారు. చట్టాల గురించి తెలిస్తే హక్కులు సాధించుకున్నామా లేదా అని తెలుసుకోవచ్చన్నారు. ఉపాధ్యాయులు కూడా వారు అందించే విద్యలో తప్పనిసరిగా చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. చట్టాల గురించి తెలిస్తేనే భవిష్యత్తులో వారు ఏం చేయాలో తెలుసుకోగలరని అన్నారు. కాబట్టి చట్టాల గురించి వాటి నిర్వహణ గురించి హక్కుల గురించి వాటి సాధన గురించి తప్పకుండా తెలియజేయాలని వారికి నేర్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టి మేరీకుమారి, జెడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు బి ఎల్ రామానాయక్, పారాలీగల్ వాలంటీర్లు కె అనోజీరావు, సిహెచ్ ఏలియా, కోర్టు లీగల్ స్టాఫ్ యు ఉషశ్రీ, ఆయా పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంతమాగులూరులో కొనసాగుతున్న గ్రంధాలయ వారోత్సవాలు

### – జాతీయ నేతలకు ఘనంగా నివాళులు

**అద్దంకి రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త**



సంతమాగులూరు శాఖా గ్రందాలయంలో 57వ వారోత్సవాలు కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా శనివారం గ్రందాలయ ఉద్యమ కారులైన ఎస్సార్ రంగనాదన్, అయ్యంకి వెంకటరమణ, పాతూరి ఇనాగబూషణం ల చిత్ర పటాలకు పూలమాళలు వేసి నివాళులరి ్పంచారు ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలను గ్రందాలయ పాలకుడు బాదం విజయ భాస్కరరెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాలు కోడెలశ్రీనివాసరావు రిటైర్డ్ లెక్చరర్ ఎండీ ఆల్తాఫ్ విద్యార్దులు పాలొగన్నారు.

## వీధులను శుభ్రంగా ఉంచండి

**రాచర్ల, నవంబర్ 16 ,ప్రభాతవార్త**



గ్రామాల్లోని వీధులన్నింటినీ పరిశుభ్రంగా ఉంచాలని పంచాయితీ కార్యదర్శి జి ప్రతాపరెడ్డి సర్పంచ్ గోతం వెంకట నారాయణలు అన్నారు. చోళ్ళవీడు గ్రామంలో డెంగ్యూ లక్షణాలు కనిపించాయని ప్రచారం జరగడంతో స్పందించిన వారు వెంటనే గ్రామంలో పారిశుద్య కార్యక్రమాల నిర్వహణ చేపట్టారు. అన్ని వీధులను కలియతిరిగి బ్లీచింగ్ చల్లించి స్ప్రే చేయించారు. సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యాధులకు సోకితే పరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలని తెలిపారు. గృహాలు, గహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని మురికి లేకుండా చసుకోవాలని తెలిపారు. వైద్య సిబ్బంది అందుబాటులోనే ఉన్నారని అనారోగ్య పరిస్థితులు ఎదురైతే వారిని సంప్రదించాలని తెలిపారు.

## గుంటూరు జోన్ రేంజ్ ఐజీ త్రిపాఠీని సత్కరించిన

### ఎమ్మెల్యేలు విజయ్కుమార్, నాగేశ్వరరావులు

**సంతనూతలపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త**



గుంటూరులో శనివారం నాడు సౌత్ కోస్టల్ జోన్ రేంజ్ ఐజీ త్రిపాఠిని వారి కార్యాలయంలో సంతనూతలపాడు, కందుకూరు ఎమ్మెల్యేలు బీఎన్ విజయ్కుమార్, ఇంటూరి నాగేశ్వరరావులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## భైరవకోనలో 5 వేల మందికి గార్లపాటి ఆధ్వర్యంలో అన్నదానం

### – 11 ఏళ్ళగా కొనసాగింపు

**అద్దంకి , నవంబరు 16 ,ప్రభాతవార్త**





భైరవకోనలోని శ్రీశ్రీ భైరవేశ్వర త్రిముఖ దుర్గాదేవి అమ్మవారి ఆలయం వద్ద కార్తీకమాసాన్ని పురస్కరించుకొని అద్దంకికి చెందిన భాస్కర్ సప్లైయిర్స్ అధినేత టిడిపి సీనియర్ నాయకులు గార్లపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్తీకమాస పౌర్ణమి సందర్భంగా 5వేలమందికి అన్న సంతర్పణ కార్యక్రామన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాసరావుతోపాటు ఆయన మిత్రబృందం సభ్యులు, వారి కుటుంబాలు సహకరించాయి. ఈ కార్యక్రమాన్ని గత 11 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. ప్రారంభంలో అద్దంకి పట్టణానికి చెందిన జాగర్లమూడి హనుమయ్య ప్రోత్సహంతో మొదటి ఏడాది అన్న సంతర్పణ, నైవేద్యాల కొరకు 15వేల రూపాయలను వితరణగా ఇచ్చి ప్రారంభించారు. ఇక అప్పటి నుండి ప్రతి ఏటా ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం కొరకు 4 నుండి 5వేల మంది వరకు సరిపడ సరుకులను, సమకూర్చి, ఆలయానికి పంపిస్తున్నారు. ఈ కార్యక్రామనికి తనతో పాటు సహకరించిన మిత్ర బృందానాకి వారి కుటుంబ సభ్యులకు గార్లపాటి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా కబడ్డీ పోటీలు ప్రారంభం

**ఒంగోలు టౌన్, నవంబర్ 16, (ప్రభాతవార్త**



రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్ కళాశాలల మైదానంలో జెఎన్‌టియుకె కాకినాడ సెంట్రల్ జోన్ మహిళా కబడ్డీ పోటీలను యూనివర్సిటీ క్రీడల కార్యదర్శి డాక్టర్ శ్యామ్‌కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర్‌రావు మాట్లాడుతూ జెఎన్‌టియుకె పరిధిలోని 21 కళాశాలల నుండి జట్లు పాల్గొన్నాయని, క్రీడాకారులకు వసతి, భోజనం, రవాణా సౌకర్యాలు కల్పించామన్నారు. కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ శిద్దా భరత్, రాగా చీఫ్ కోఆర్డినేటర్ శిద్దా ప్రవల్లిక, గౌరవ ఫైర్మన్ ఇస్కాల రంగమన్నార్, ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఫిజికల్ డైరెక్టర్స్ హిమచంద్ర, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా శిక్షణ

**ఒంగోలు టౌన్, నవంబర్ 16, (ప్రభాతవార్త**

ప్రభుత్వ ఐటిఐ కాలేజీ నందు స్కిల్ హబ్ నందు జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పదవ తరగతి పాస్/ఫెయిల్ అర్హతతో మూడు నెలల పాటు శిక్షణ వుంటుందని ఆసక్తి గల వారు ఈ నెల 18లోగా 7989244381, 7842004344 సెల్ నంబర్‌లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## కొండపి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా శ్రీపతి సతీష్

**ఒంగోలు టౌన్, నవంబర్ 16, (ప్రభాతవార్త**



కొండపి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా శ్రీపతి సతీష్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా స్థానికంగా తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేం ద్రానికి మోకరిల్లుతూ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న ప్రభుత్వాలను చూస్తున్నామని, ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనతోనే రాష్ట్రాభివృద్ధి, అది కాంగ్రెస్‌కే సాధ్యమన్న భావన ప్రజలలో వుందన్నారు. సీట్లు ఇవ్వలేదని జిల్లా అభివృద్ధిని చంద్రబాబు పట్టించుకోవపో డం, నిర్వాణ పనులు పూర్తి కాకుండానే వెలుగొండ ప్రాజెక్టును జగన్ ప్రారంభించడం చూశామని, విసిగి వేసారి పోయిన ప్రజలకు అండగా నిలిచి జిల్లా అభివృద్ధికై ఉద్యమిస్తామన్నారు. ఎస్సీ,ఎస్టీలపై దాడులు పెరిగిపోతున్నా ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని, కొండపి నియోజకవర్గంలో ఎస్సీ బాలికపై అత్యాచార ఘటనపై దళిత సంఘాలు ఉద్యమించాకనే ప్రభుత్వం దిగి వచ్చిందన్నారు. ఎస్సీ,ఎస్టీలలో భరోసా నింపేందుకు నియోజకవర్గం లో పర్యటిస్తానని, జిల్లాలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావడమే తన ధ్యేయం అన్నారు.

## ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమం

**ఒంగోలు టౌన్, నవంబర్ 16, (ప్రభాతవార్త**



పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐసిఇ విభాగం ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాడార్ టెక్నాలజీస్, బెంగుళూరు మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ తన ప్రసంగంలో ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ రంగాలలో దేశ ప్రగతి, ప్రభుత్వ/ ప్రైవేట్ సంస్థలలో ఉపాధి అవకాశాలను సోదాహరణంగా వివరించారు. ఉద్యోగాలలో రాణించేందుకు మంచి నడవడిక ముఖ్యమని, ఉన్నతంగా వ్యక్తిత్వాన్ని మలుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జివికె మూర్తి, హెచ్‌ఓడి డాక్టర్ అప్పారావు, డీన్‌లు, అధ్యాపకులు పర్యవేక్షించారు.

## ఒంగోలు విద్యాశాఖ కార్యాలయంలో పదోన్నతులకై వినతి

**ఒంగోలు, (ప్రభాతవార్త**



ఒంగోలు విద్యాశాఖ కార్యాలయంలో పదోన్నతుల విషయమై కేవీ సురేష్, జూనియర్ అసిస్టెంట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సీహెచ్ కిరణ్ కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. దానిపై స్పందించిన జిల్లా నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి విద్యాశాఖలో అరిహ్నతగలిగినా ఉన్న ప్రమోషన్లను అర్హులైన వారందరికి సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరుపున వారిని కోరడం జరిగింది. ప్రమోషన్ల విషయమై స్పందిస్తూ డీఈఓ అన్ని విషయాలు పరిశీలించి త్వరలో అర్హులైన వారికి పదోన్నతులు కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సీహెచ్ కిరణ్ కుమార్‌రెడ్డి, కార్యదర్శి పి.వరకుమార్, ఉపాధ్యక్షులు మామిడి రమణారావు, కోశాధికారి ఈదర విజయభాను, టౌన్ సహాధ్యక్షులు సి.తారక రామారావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఒంగోలు తాలూకా ఉపాధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పితామహులకు ఘన నివాళి

**టంగుటూరు, నవంబర్ 16, (ప్రభాతవార్త**



57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు టంగుటూరు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహులు ఎస్ఆర్ రంగనాథ్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ చైతన్య కరస్పాండెంట్ రాజు, డాక్టర్ ప్రియాంక, రిటైర్ హెడ్‌మాస్టర్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం అతిథులను సత్కరించారు. విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హైస్కూల్, శ్రీ చైతన్య హైస్కూల్ లిటిల్ లెంబర్స్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభం

**కనిగిరి, నవంబర్16, (ప్రభాతవార్త**



పామూరు పట్టణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని కనిగిరి మాజీ ఎఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రారంభిం చారు. ప్రతి సంవత్సరం మొదటి అన్నదాన కార్యక్రమాన్ని పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య, విజయలక్ష్మీ దంపతుల సహకారంతో ప్రారంభించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ప్రతి సంవత్సరం కార్తీక మాసం నవంబర్ 16 నుండి జనవరి 16వరకు ఉచిత శాశ్వత అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి దేవస్థానం ఛైర్మన్లు గుత్తి వెంకట రాజా, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్యలు నిర్వహిస్తున్నారు. ఈ శాశ్వత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విరాళాల సేకరణలో సహాయ సహకారాలు అందించిన కనిగిరి మాజీ ఎఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఎంతైనా అభినందనీయులని దేవస్థాన ఛైర్మన్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావిటి వెంకట సుబ్బయ్య, గుత్తి వెంకట రాజా, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి, ఒగూరి నరసింహారావు, వాయినేని వైట్ మాల్యాద్రి, రామారి సురేష్, అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉడుముల వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఇన్‌ఛార్జ్ దద్దాల

**కనిగిరి, నవంబర్ 16, (ప్రభాతవార్త**



కనిగిరి నగర పంచాయతీ పవిత్ర కళ్యాణ మండపం నందు ఉడుముల వెంకటేశ్వర్‌రెడ్డి(టీవర్) పద్మావతిల కుమార్తె వైష్ణవి వివాహ వేడుకలో కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణయాదవ్ పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధువుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పీసీపల్లి జడ్పీటీసీ ఒక రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్, వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్రారెడ్డి, వెలిగండ్ల మండల సీనియర్ నాయకులు విజయ భాస్కర్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్దారెడ్డి, సాయి పబ్లిక్ స్కూల్ ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సర్పంచ్ ఏడుకొండలరెడ్డి, మాజీ సర్పంచ్ గొబ్బిళ్ల శ్రీను, సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, హనుమంతునిపాడు మండల సీనియర్ నాయకులు ఆదినారాయణరెడ్డి, మహేందర్‌రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పదీక్ష మాల ధరించిన ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

**దర్శి, నవంబర్ 16, (ప్రభాతవార్త**



దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శనివారం అయ్యప్ప దీక్ష మాల బీమకుర్తిలో ధరించడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి శివాలయంలో జరిగిన పూజ కార్యక్రమా లలో పాల్గొని దేవుని ఆశీర్వాదాలు అందు కున్నారు. అనంతరం ఈ రోజు నుండి బూచేపల్లి కళ్యాణ మండపంలో సర్వమా లలు ధరించిన అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కుటుంబ సభ్యులు బూచేపల్లి నందిని, బూచేపల్లి విద్యాధర్‌రెడ్డి, తన్విక, స్వాములు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి 19న మహాసభలు

**దర్శి, నవంబర్ 16, (ప్రభాతవార్త**



విద్యావ్యాపారీకరణ, ప్రైవేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరు సాగిం చాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు స్వామి అన్నారు. శనివారం దర్శి గుజ్జుల సరళాదేవి భవన్ సీపీఐ కార్యాల యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా 20వ మహాసభలు ఈనెల 19వ తేదీ పొదిలిలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ మహాసభలు విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. హాస్టల్లో పెండింగ్‌లో ఉన్న మెస్ ఛార్జీలు కాస్మొటిక్ ఛార్జీలు విడుదల చేయాలని కోరారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 19న జరిగే మహాసభలు జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్రసమితి సభ్యులు ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజి యాదవ్, దర్శి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు సురేంద్ర, స్టాలిన్ పాల్గొన్నారు.

## 3వ వార్డులో పర్యటించిన మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య

**దర్శి, నవంబర్ 16, (ప్రభాతవార్త**



దర్శి మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య శని వారం పర్యటించారు. ప్రజల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు మహిళలు తమకు మంచినీటి కుళాయిలు, సైడు డ్రైన్స్ ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే మంచినీటి కుళాయిలు, డ్రైన్స్ ఏర్పాటు చేసే విధంగా మున్సిపల్ ఏఈ శ్రీనివాసరావుకి ఆదేశాలు అం దించారు. వార్డు సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమీషనర్ వై.మహేశ్వరరావు, ఏఈ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్స్ ఇత్తడి సునీత దినకర్, పసుపులేటి దత్తాత్రేయ, బత్తుల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర చైర్మన్ విజయ్‌కుమార్‌కు అభినందనలు

**నాగులుప్పలపాడు, నవంబర్ 16, (ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల సంక్షేమ ఆర్థిక కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియామకమైన డాక్టర్ పెద్దపూడి విజయ్‌కుమార్‌కు ఉప్పు గుండూరు బీఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఫౌండేషన్(ఎబిజె) ఆధ్వర్యం లో శనివారం ఆయన స్వగ్రామమైన ముప్పాళ్ళలో ఆయనను కలిసి అభినంద నలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశేష సేవలు అందించిన ఉన్నత విద్యావంతుడుగా పేరొందిన విజయ్ కుమార్ రాష్ట్ర ఛైర్మన్‌గా రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ఫౌండేషన్ కోఆర్డినేటర్లు గద్దె త్యాగరాజు, కొండ్రు దాసు తెలియజేశారు. అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు ఆయా వర్గాలకు అందించడంలో పార్టీలకు అతీతంగా అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తొలుత విజయ్ కుమార్‌కు శాలువా కప్పి పూలదండలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నాయకులు యండ్రపాటి చంద్రశేఖర్, కొండ్రు శ్రీను, బండారు సురేష్, కత్తి పవన్, శ్యామ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, డీపీఓను కలిసిన ఉప్పుగుండూరు ఎన్డీఏ నాయకులు

**నాగులుప్పలపాడు, నవంబర్ 16, (ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పుగుండూరు ఎన్డీఏ నాయకులు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సా రియా, డీపీఓను శనివారం మర్యాదపూర్వ కంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కనగాల శ్రీను, పెంట్యాల కోటి, పెంట్యాల శ్రీను, మల్లికార్జున, నాగాబు పాల్గొన్నారు.

## బాలలు బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలి - ఎంపీడీఓ జనార్ధన్

**ముండ్లమూరు, (ప్రభాతవార్త**



బాలలు బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని ఆ విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ వహించి పెంచాలని ఎంపీడీఓ జనార్ధన్ అన్నారు. శనివారం బంగారు బాల్యంలో భాగంగామూడో రోజు మన కోసం మన కార్యక్రమం ముండ్లమూరు మండలం లోని కేజీబీవీ స్కూల్ నందు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ శ్రీకాంత్, మండల విద్యాశాఖ అధికారి జె.సుబ్బారావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఆవుల సునీత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాకమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎన్వి సుందరాచారికి అభినందనలు

**ముండ్లమూరు, నవంబర్ 16, (ప్రభాతవార్త**



మచిలీపట్నం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పని చేస్తూ గుంటూరు జీజీహెచ్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎన్వి సుందరాచారికి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపిన వేముల మాజీ ఎంపీటీసీ, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు నల్లబట్ల ఈశ్వరాచారి. అనంతరం పూలమాలతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో పై స్థాయికి ఎదగాలని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు బాల్యం బాల పంచాయతీతోనే సాధ్యం:ఎంపిడిఓ

**కనిగిరి, నవంబర్ 16, (ప్రభాతవార్త**



బాలల హక్కుల వారోత్సవాలు పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జరుగుతున్న బంగారు బాల్ యత్సవాలు నిర్వహణ కార్యక్రమంలో భాగంగా శనివారం జరిగిన మన కోసం మనం కార్యక్రమాన్ని కనిగిరి మండల అభివృద్ధి అధికారి హనుమంతరావు, సీడీపీఓ సరోజిని పర్యవేక్షిస్తూ కనిగిరి పట్టణంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. అన్ని పాఠశాలలో చిల్డ్రన్ క్యాబినెట్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ చిల్డ్రన్ క్యాబినెట్, అడలేసెంట్ గర్ల్స్ క్లబ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు కే.విజయలక్ష్మి ఆధ్వర్యంలో బాలికల పాఠశాలలో జరిగిన చిల్డ్రన్ క్యాబినెట్ సమావేశానికి హాజరయ్యారు. పాఠశాల స్థాయిలో వ్యాసరచన, డిబేటింగ్ పోటీలు నిర్వహించారు. ఎంపీడీఓ, సీడీపీఓ మాట్లాడుతూ బాలల క్యాబినెట్ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో నాయకత్వం, బాధ్యత, బృందం సామర్థ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుమతి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ప్రతినిధి కరాటే రాజేష్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జర్నలిస్టుల సమావేశం

**కనిగిరి, నవంబర్ 16, (ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్టుల సమావేశం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు ఆదివారం నిర్వహిస్తున్నట్లు కనిగిరి ఏపీ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మస్తాన్ భాష, వెలుకూరి నరసింహారావు(బుజ్జి), కార్యనిర్వాహక కార్యదర్శి చింతం వెంకటేశ్వర్లు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ సభ్యత్వ నమోదు పాటు జర్నలిస్టుల సమస్యలపై చర్చ జరుగుతుందని పేర్కొన్నారు.

## ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుంది

**- టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్**

**చీరాల, నవంబర్ 16, (ప్రభాతవార్త**



ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తనయుడు చీరాల నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని రామాపురం నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మహేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేంద్రనాథ్ మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలో ఎన్నో ప్రాంతీయ పార్టీలు పుట్టుకొచ్చాయి, పోయాయి కానీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో ప్రతిపక్షం బాధ్యతల్లోనూ, దేశానికి ప్రతిపక్ష పాత్ర వహించిన, ప్రజల పక్షాన నిలిచిన ఒకే ఒక పార్టీ తెలుగుదేశం పార్టీ అని కార్యకర్తలు కన్న తల్లి లాగా ప్రేమిస్తూ, గౌరవిస్తూ ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్నో ఒడిదుడుకుల్ని ఎదుర్కొని 42 ఏళ్ల సుదీర్ఘకాలం తట్టుకుని నిలబడిందన్నారు. కారణం తమ ఆస్తులను, ఆప్తులను సైతం త్యాగం చేసి, కార్యకర్తలు ఈపార్టీని నిలబెట్టారన్నారు. వారి కోసం టీడీపీ కూడా కన్న తల్లిలా ఉంటోందన్నారు. ప్రపంచంలో మొట్టమొదటి సారిగా కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించిన పార్టీగా టీడీపీ పేరుగాంచిందన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రూ.2 లక్షల ప్రమాద బీమా ప్రవేశపెట్టి, ఇప్పుడు ఈ పరిమితిని రూ.5లక్షలకు పెంచిందన్నారు. కార్యకర్తల పిల్లల చదువులు ఆర్థిక సమస్యలతో ఆగిపోతే వారికి అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యానికి గురై చికిత్సకు నిధులు అవసరమైతే ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. వివాహాలకు, జీవనోపాధికి సాయం చేస్తూ, ఎప్పటికప్పుడు కార్యకర్తల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. ప్రతి తెలుగుదేశం కార్యకర్తను తలెత్తుకుని గర్వంగా ఇది మా పార్టీ అని చెప్పుకునేలా నిరంతరం ప్రజాస్వామ్య స్ఫూర్తితో రాజ ధర్మాన్ని విలువలను పాటిస్తూ ప్రజల ఆదరణను పొందుతుందన్నారు. సభ్యత్వం అంటే పండుగ, తెలుగుదేశం కుటుంబ సభ్యుడిని అనేది ఒక గర్వం, ఆ అనుభూతి అనుభవిస్తేనే తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొతపల్లి జనార్ధన్, జంగిలి రాములు, పిక్కి నారాయణ, సున్నపు సుబ్బారావు, బాలకృష్ణ, నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారులు దాడులు.. మహిళ అరెస్టు - మద్యం స్వాధీనం

**చీరాల టౌన్, నవంబర్ 16, (ప్రభాతవార్త**



ఎక్సైజ్ అధికారులు చీరాల ప్రాంతంలో దాడులు నిర్వహించారు. పై అధికారుల ఆదేశాల మేరకు చీరాల పట్టణంలోని జాండ్రపేట, వేటపాలెం, పాత చీరాల, రామ్ నగర్, కావూరువారిపాలెం, గవినివారిపాలెం, పిట్టువారిపాలెం, తదితర ప్రాంతాల్లో దాడులు నిర్వహించగా కావూరి వారి పాలెం అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద 13 మద్యం బాటిళ్లు కలిగిన ఆట్లా పార్వతి అనే మహిళను అదుపులోకి తీసుకుని ఆమె వద్ద ఉన్న మద్యం బాటిళ్లు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు ఎక్సైజ్ చట్టం ప్రకారం మద్యం బాటిళ్లు కలిగి ఉండటం, రవాణా చేయుట అమ్మటం నేరం అని ఆమె తెలిపి ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఈ దాడుల్లో చీరాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.నాగేశ్వరరావు, ఎక్సైజ్ సబ్‌ఇన్స్పెక్టర్ బి.శ్రీహరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ కమీషన్లకు ఛైర్మన్‌లను నియమించాలి

**- దళిత నేత నీలం నాగేంద్రం, జూలియన్ డిమాండ్**

**చీరాల, నవంబర్ 16, (ప్రభాతవార్త**



ఎస్సీ,ఎస్టీ కమీషన్లకు జ్యుడిషియల్ పవర్ కల్పించి ఛైర్మన్‌లను నియమించాలని కూటమి ప్రభుత్వాన్ని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం, జూలియన్ డిమాండ్ చేశారు. శనివారం చీరాల ఆర్ఓబి కార్యాలయం వద్ద జూలియన్‌తో కలిసి విలేకర్లతో నీలం నాగేంద్రం మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలు అయినా ఇంత వరకు ఎస్సీ, ఎస్టీ కమీషన్‌లకు ఛైర్మన్‌లను నియమించలేదన్నారు. కూటమి ప్రభు త్వంలో ఎస్సీ, ఎస్టీలపై జరిగిన దాడులకు కేసులు పెట్టడం లేదన్నారు. ఒక వేళ ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టినా స్థానిక డీఎస్పీలు ఎమ్మెల్యేల కనుసన్నల్లో ఫాల్స్‌గా రిఫర్ చేస్తున్నారన్నారు. మరి కొంత మంది కౌంటర్ కేసులు పెడుతున్నారన్నారు. కానీ స్థానిక కూటమి నాయకులపై గత ప్రభు త్వంలో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై ఇప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రతిపక్షాల రాజకీయ నాయకులపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి అరెస్టు చేసి జైలుకు పంపిస్తున్నారన్నారు. అసలు ఎస్సీ, ఎస్టీ కేసులో ముద్దాయిలకు 41 నోటీసులు ఇచ్చి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపిస్తున్నారన్నారు. నిధులు లేని మాల మాదిగ కార్పొరేషన్‌లకు ఛైర్మన్‌లను నియమించి కూటమి ప్రభుత్వం దళితుల రక్షణ కొరకు ఎస్సీ, ఎస్టీకమీషన్లను ఎందుకు నియమించ లేదన్నారు. రక్షణాల అమలుకు కమీషన్ చేస్తామని అంటున్న చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ కమీషన్‌లకు వెంటనే ఛైర్మన్‌లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు గంట సుబ్బారావు,దళిత నాయకులు కాకుమాను రవి, గురుముచి ఏలియా, దళిత మహిళలు పాల్గొన్నారు.

## ప్రిపేర్ సంస్థ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే కార్యక్రమం

**వేటపాలెం, నవంబర్ 16, (ప్రభాతవార్త**



వేటపాలెం మండలం పొట్టి సుబ్బయ్యపాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు ప్రిపేర్ సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 14ను పురస్కరిం చుకుని చిల్డ్రన్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ అబుల్ వ్యవహరించారు. బాలల దినోత్సవం గురించి అబుల్ మాట్లాడుతూ మన దేశ మొదటి ప్రధాని అయిన జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకుని చిల్డ్రన్స్ డే జరుపుకుంటామని నెహ్రూ మాటల్లో చెప్పాలంటే దేశానికి సంపద పిల్లలే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, దిలీప్ కుమార్, ప్రైవేటు సంస్థ కోఆర్డినేటర్స్ రవిచంద్ర, ఆశా, హెప్సిబా, మేర్సీ, వెంకటేశ్వర్లు, చిన్నారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## స్వయం కృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో మనకోసం మనం కార్యక్రమం

**పామూరు, నవంబర్ 16, (ప్రభాతవార్త**



బాలల వారోత్సవాల్లో భాగంగా మన కోసం మనం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని శనివారం కంభాలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీఎం ఖాన్ అధ్యక్షతన స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పీఎం ఖాన్,అంగన్ వాడీ సూపర్‌వైజర్ గోర్ల పద్మజలు మాట్లాడుతూ బాలలకు బాల్య వివాహాలపై బాలల హక్కులపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థులతో బంగారు బాల్యం ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. మన కోసం మనం అన్న నినాదం ద్వారా స్వీయ శక్తిని పెంపొందిం చడం బాలలు తమ భవిష్యత్తు కోసం బాధ్యత తీసుకోవడం, సహనశక్తి, విద్య బాలికల హక్కుల పరిరక్షణ వంటి విషయాలో పోరాడటం ప్రోత్సహించడమవుతుందన్నారు. కిశోర బాలిక శక్తి సంఘాలకు ఐసీడీఎస్, స్వచ్ఛంద సంస్థలు, టీచర్లు బాలిక సంఘాలకు సహాయకులుగా పని చేస్తారు. కార్యక్రమంలో పీఈటీ నరసింహారావు, అంగన్‌వాడీ కార్యకర్తలు గీత తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యానికి వస్తూ పరలోకానికి

**- మోటారు బైక్ ప్రమాదంలో భర్త అక్కడికక్కడే మృతి**

**- భార్య, కుమారులకు తీవ్ర గాయాలు**

**పామూరు, నవంబర్ 16, (ప్రభాతవార్త**



పొదిలి నుండి పామూరుకు శుభకార్యానికి వస్తూ నేషనల్ హైవే 565 గుమ్మలం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందగా భార్యతో పాటు పాటు మోగారు బైక్‌పై వస్తున్న ఇద్దరు కుమారులకు గాయాలపాలైన సంఘటన శనివారం నాడు జరిగింది. పొదిలికి చెందిన నాగులూరి రాజా(26) భార్య వెంకటరమణ, కుమా రులు ఆశీర్వాదం, మణిపాల్‌లు శుభకార్యానికి వస్తుండగా పామూరులోని వైద్యశాల నుండి వెళ్తే మెటీరియల్ తీసుకెళ్తున్న బొలెరో వాహనం గుమ్మ లంపాడు వద్ద ఢీకొనడంతో బైకు నడుపుతున్న నాగులూరి రాజా తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. భార్య వెంకటరమణ కాలు విరిగింది. పెద్ద కుమారుడు ఆశీర్వాదంకు తీవ్ర గాయాలు అవడంతో వారి ఇద్దరిని 108 లో ఒంగోలుకు తరలించారు. మృతదేహాన్ని పామూరు వైద్యశాలలో ఉంచి పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం కనిగిరికి తరలించారు.

## నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బైరెడ్డి, దారపనేని

**కనిగిరి, నవంబర్ 16, (ప్రభాతవార్త**

చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల కనిగిరి మాజీ ఎఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు, సీఎస్‌పురం మాజీ సింగిల్ విండో ఛైర్మన్లు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగాల్లో కోత తప్పదు

## వివేక్ రామస్వామి కీలక సంకేతాలు

**వాషింగ్టన్, నవంబరు 16:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన రిపబ్లికన్ నాయకుడు డొనాల్డ్ ట్రంప్ తన కేబినెట్‌లో భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామికి కీలకబాధ్యతలు కేటాయించారు. ఈక్రమంలోనే వివేక్ వ్యాఖ్యలు ఇపుడు చర్చనీయాంశం అయ్యాయి. అగ్రరాజ్య ప్రభుత్వ ఉద్యోగాల్లో భారీగా కోతలు విధించే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఫ్లోరిడాలోని ట్రంప్ ఎస్టేట్ మారలాగోలో జరిగిన ఒక కార్యక్రమంలో వివేక్ రామస్వామి కూడా పాల్గొన్నారు. అక్కడే వివేక్ మాట్లాడుతూ లక్షలమంది ఫెడరల్ బ్యూరోక్రాట్లను బ్యూరోక్రసీనుంచి సామూహికంగా తొలగించే స్థాయిలో తనతోపాటు ఎలాన్ మస్క్ కూడా సిద్ధంగా ఉన్నామని, అలా ఈ దేశాన్ని పరిరక్షించాలనుకుంటున్నట్లు ఉద్యోగుల కోతలపై ముందే సంకేతాలిచ్చారు. ఎలాన్ మస్క్ గురించి తెలుసోలేదో కానీ ఆయన ఉలి తీసుకురాలేదు. రంపం తెచ్చారు. మేం దాన్ని బ్యూరోక్రసీకి వాడాలనుకుంటున్నామని నాలుగేళ్లలో మన దేశ ఆర్థిక పరిస్థితి దిగజారుతో వస్తోందని, మనం ఇపుడు పతనం అంచున ఉన్నామని ఆయన గుర్తుచేసారు. ఈపరిస్థితుల్లో మనం ఎంత మాత్రం కొనసాగకూడదని మంచిరోజులు ముందున్నాయన్నారు. అమెరికాలో కొత్తపొద్దు పొడుస్తోందని నిబద్ధత, కఠిన శ్రమతో దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మేం సిద్ధం అవుతున్నామన్నారు. జాతితో సంబంధం లేకుండా నైపుణ్యం కలిగిన వ్యక్తులకు ఉద్యోగాలు కల్పించాలన్నదే మా ఆశయమని రామస్వామి అన్నారు. అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్ తన గెలుపుకోసం కృషిచేసిన వారిని కీలక పదవుల్లో నియమిస్తున్నారు. ఈక్రమంలోనే టెస్లా అధిపతి ఎలాన్‌మస్క్ భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్‌రామస్వామిలకు తన కమిటీలో చోటు కల్పించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ (డోజ్)కు సంయుక్త సారథులుగా నియమించారు. ప్రభుత్వ వ్యవస్థలో వీరు కీలక మార్పులు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ డోజ్ విభాగం కోసం ఉద్యోగుల నియామకాలు కూడా ప్రారంభించారు. ఈశాఖ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది. మస్క్, వివేక్‌లు 80 గంటలు పనిచేసేవారు హై ఐక్యూ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని పోస్టులో స్పష్టం చేయడం చర్చనీయాంశంగా మారింది.



## వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీగా కరోలిన్ లేవిట్


ఇపుడు శ్వేతసౌధం మీడియా కార్యదర్శిగా పిన్నవయస్కురాలైన మహిళను నియమించారు. 27 ఏళ్ల కరోలిన్ లేవిట్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. వచ్చే ఏడాది జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయగానే కరోలిన్ తన బాధ్యతలు చేప డతారు. అమెరికా చరిత్రలోనే ఈ బాధ్యతలు నిర్వర్తించనున్న అతిచిన్న వయస్కురాలు లేవిట్ అని తేలింది. ఎన్నికల సమయంలో ట్రంప్ ప్రచారానికి జాతీయ మీడియా కార్య దర్శిగా కరోలిన్ పనిచేసారు. అంతకుముందు ట్రంప్ హయాంలో వైట్‌హౌస్‌లో అసిస్టెంట్ ప్రెస్ సెక్రటరీగా కూడా పనిచేసారు.



# భారత్ అధికారులతో అర్ష్ దల్లా అరెస్టుపై చర్చలు

## కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ

**ఒట్టావా, నవంబరు 16:** భారత ప్రభుత్వం టెర్రరిస్టుగా ప్రకటించిన ఖలిస్థానీ వేర్పాటువాది అర్షదీప్ సింగ్ అలియాస్ అర్ష్ దల్లాను కెనడా పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అతడిని తమకు అప్పగించాలని ఇటీవల కెనడాను భారత్ కోరింది. ఈ విషయంపై కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ స్పందిస్తూ అతడిని అప్పగించే విషయంపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం పెరూలోని లిమాలో జరిగిన ఆసియా–పసిఫిక్ ఆర్థిక సహకార వార్షిక మంత్రివర్గ సమావేశంలో మెలానీ జోలీ మాట్లాడుతూ ప్రస్తుతం అర్ష్ దల్లా కేసులో విచారణ జరు గుతోందని కాబట్టి ఆ విషయమై ఎటువంటి వ్యాఖ్యలు చేయదలుచుకోలేదని అన్నారు. అతడికి సంబంధించి ఏవైనా విచారణలు చేయాల్సి ఉంటే భారత దౌత్యవేత్తలతో చర్చలు జరుపుతామని తెలిపారు. అక్టోబరు 27, 28 తేదీల్లో మిల్టన్ పట్టణంలో కాల్పులు జరిపిన ఘటనలో సింగ్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన కెనడా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, పోలీసులు అతడిని అరెస్టు చేశారు. పంజాబ్‌లోని మోగా జిల్లాకు చెందిన దల్లాపై భారత్‌లో హత్య, వేధింపులు, అపహరణ సహా పలు కేసులు ఉన్నాయి. గతేడాది జనవరిలో భారత ప్రభుత్వం అతడిని ఉగ్రవాదిగా ప్రకటించింది. పెద్ద మొత్తంలో డ్రగ్స్, ఆయుధాల స్మగ్లింగ్‌లో ఇతడి పాత్ర ఉందని కేంద్ర హోంమంత్రిత్వశాఖ కూడా తెలిపింది. దల్లాకు సంబంధించిన పలు కేసులను జాతీయవిచారణ సంస్థ దర్యాప్తు చేస్తోంది. ఖలిస్థానీ ఉగ్రవాది, గుర్తుతెలియని వారి కాల్పుల్లో హతమైన నిజ్జర్‌కు దల్లా సన్నిహితుడు.



## తమిళనాడులో పెరుగుతున్న శీతాకాలం వైరస్‌లు

**చెన్నై, నవంబరు 16:** శీతాకాలం ప్రవేశించి ఉధృతంగా చలిపెరగడంతో వైరస్ కేసులు కూడా అదేస్థాయిలో పెరుగుతున్నాయి. 75శాతానికి పైగా ఇన్‌ఫ్లుయేంజా కేసులు పెరుగుతున్నట్లు వైద్య అధికారులు గుర్తించారు. తమిళనాడులోని 38 జిల్లాల్లో 326 మందిపై పరీక్షలునిర్వహిస్తే ఇన్‌ఫ్లుయేంజా ఎహెచ్‌వన్ఎన్1, ఎహెచ్3ఎన్2 ఇన్‌ఫ్లుయేంజా బితో సహా పదిరకాల వైరస్‌లను గుర్తించారు. ఎక్కువగా జలుబు దగ్గు శ్వాసకోస ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 75.4శాతం మందికి జలుబు సోకిందని, ఇందుకు వైరస్‌లే కారణమని 44శాతం మందికి ఇన్‌ఫ్లుయేంజా వైరస్‌లు సోకినట్లు వైద్య అధికారులు తెలిపారు. అంటువ్యాధుల రేటు అంత భారీ స్థాయిలో లేకపోవడంతో ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్లుగా కాకుండా ఒపిడి విభాగంలోనే చికిత్సలు అందిస్తున్నారు. రోగులు కూడా ఔట్‌పేషెంట్ చికిత్సకే మొగ్గుచూపిస్తున్నారు. వర్షాకాలంలో ఈవైరస్ ఎక్కువగా వ్యాపిస్తుందని భయపడేంత నష్టం లేదని ప్రజారోగ్యశాఖ స్పష్టం చేసింది.

# గత పాలకుల పాలసీలు ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే

## ప్రధాని నరేంద్రమోడీ ధ్వజం

**న్యూఢిల్లీ, నవంబరు 16:** ఓటుబ్యాంకు రాజకీయాలకోసమే గత ప్రభుత్వాలు పాలసీలు తెచ్చాయని తాము అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వంపైప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించామని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. శనివారం జరిగిన ఒక సదస్సులోప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదం తదితర అంశాలను తమ ప్రభుత్వం ఎలా ప్రతిఘటిస్తున్నదీ వివరించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను మోడీ వీక్షించారు. తర్వాత మాట్లాడుతూ ఆ సమయంలోభారత ప్రజలు సురక్షితంగా లేరని చెప్పేందుకు కొందరు ఉగ్రవాదాన్ని ఉపయోగించేవారని, కానీకాలం మారిందని, ఇపుడు ఉగ్రవాదులు వారి సొంత గడ్డపైనే అభద్రతాభావంతో ఉంటున్నారని, భయం భయంగా బతుకుతున్నారని, ఇక వారు మనల్ని ఎప్పటికీ భయపెట్టలేరని చెప్పిన మోడీ అదే సమయంలో విపక్షాలపై విమర్శల దాడిచేసారు. ఇపుడు ప్రపంచంలోని చాలా దేశాల్లో ఎన్నికల తర్వాత ప్రభుత్వాలు మారుతున్నాయని కానీఈ దేశ ప్రజలు మమ్మల్ని నమ్మి మూడోసారి అవకాశం ఇచ్చారని, గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలకోసం పాలసీలను తీసుకొచ్చాయని, ఆపరిస్థితిని మేం పోగొట్టామని ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించామని, మా విధానాలతోప్రజలను ఆశావహ దృక్పథంవైపు నడిపిస్తున్నట్లు చెప్పారు. ప్రజలచేత ప్రజలకొరకు, ప్రజలే అనే మంత్రంతో మా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజల కోసం ఎక్కువగా ఖర్చుచేయాలని వారి కోసం ఎక్కువగా పొదుపుచేయాలనేదే మా విధానం అని మోడీ అన్నారు.




# డొనాల్డ్ ట్రంప్‌ను హతమార్చే యోచన లేదు

## అమెరికాకు ఇరాన్ సందేశం

**టెహ్రాన్, నవంబరు 16:** అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్‌పై వరుస హత్యాయత్నాలు తీవ్ర కలకలం రేపాయి. దీని వెనుక ఇరాన్ హస్తం ఉన్నట్లు అప్పట్లో ఆరోపణలు రావడంతో అగ్రరాజ్యం గట్టిగా హెచ్చరించింది. ఈ క్రమంలోనే టెహ్రాన్ స్పందిస్తూ.. తమకు అలాంటి ఉద్దేశం లేదని చెప్పింది. ఈ మేరకు బైడెన్ సర్కారుకు సందేశం పంపినట్లు తాజాగా న్యూయార్క్ టైమ్స్ కథనం వెల్లడించింది. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయి. దంతో అప్పట్లో ఆయన ప్రచార బృందం ఓ ప్రకటన విడుదల చేసింది. 'యుఎస్‌లో అస్థిరత, గందరగోళాన్ని సృష్టించాలని ఇరాన్ ప్రయత్నిస్తుంది. మాజీ అధ్యక్షుడు ట్రంప్‌నకు కచ్చితమైన ముప్పు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ కార్యాలయం హెచ్చరించింది' అని అందులో పేర్కొంది. ట్రంప్ హయాంలో 2020లో జరిగిన ఇరాన్ మేజర్ జనరల్ ఖాసీం సులేమానీ హత్యకు ప్రతీకారంగానే టెహ్రాన్ ఈ కుట్రలకు పాల్పడుతున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే ఈ యేడాది సెప్టెంబరులో బైడెన్ ప్రభుత్వం టెహ్రాన్‌కు గట్టి హెచ్చరికలు చేసింది. ట్రంప్‌నకు హానీ తలపెట్టాలని చూస్తే దాన్ని యుద్ధాన్ని ప్రేరేపించే చర్యగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించింది.



దీనికి ఇరాన్ స్పందిస్తూ అక్టోబరులో తమ వివరణ పంపించినట్లు తాజా కథనం వెల్లడించింది. 'సులేమానీ హత్య నేరపూరిత చర్యే. అయితే దీనిపై మేం అంతర్జాతీయ న్యాయ మార్గాల్లోనే పోరాటం చేస్తాం. అంతేగానీ, హింస్మాతక ఘటనతో ప్రతీకారం తీర్చుకోవాలనుకోవట్లేదు. ట్రంప్‌ను హత్య చేసే ఉద్దేశం మాకు లేదు' అని ఇరాన్ తమ సందేశంలో పేర్కొన్నట్లు తెలు స్తోంది. ఈ మెసేజ్‌ను ఇరాన్ అధికారులు కూడా ధ్రువీకరించినట్లు సదరు కథనం తెలిపింది. దీనిపై అగ్రరాజ్య అధికారులు ఇంకా స్పందించనప్పటికీ టెహ్రాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీ నుంచే ఈ సందేశం వచ్చినట్లు సమాచారం.

# మంత్రులు,ఎమ్మెల్యేల ఇళ్లపై జనం దాడి

## కిడ్నాప్‌లు, హత్యలపై ధ్వజమెత్తిన మణిపూర్ ప్రజలు




**ఇంఫాల్, నవంబరు 16:** కిడ్నాప్‌కు గురయిన మహిళలు, పిల్లల హత్యలపై పెల్లుబికిన నిరసనతో మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లపై జనం దాడులు చేసారు. న్యాయంకోసం డిమాండ్‌చేసారు. కుకీ, మైయిటీ జాతుల వైరంలో రగులుతున్న మణిపూర్‌లో మళ్లీ హింస ప్రజ్వరిల్లింది. గతవారం జిరిబామ్‌లోని బోకోబెరాలో కుకీ మిలిటెంట్లు దాడిచేసారు. కొందరు మహిళలు, పిల్లల్ని కిడ్నాప్ చేసారు. ఈ సందర్భంగా భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పదిమంది కుకీ మిలిటెంట్లు చనిపోయారు. కిడ్నాప్ అయిన ఒకే కుటుంబానికి చెందిన మహిళలు, పిల్లలతోసహా ఆరుగురిని కుకీ మిలిటెంట్లు దారుణంగా హత్యచేసారు. ముగ్గురి మృతదేహాలు శుక్రవారం రాత్రి నదిసమీపంలో కనిపించాయి. మృతుల్లో ఒక మహిళ ఒకచిన్నారి ఉన్నారు. దీనితో మైయిటీ వర్గానికి చెందిన ప్రజలు రాజధాని ఇంఫాల్‌లో శనివారం భారీ నిరసన చేపట్టారు. తమ వర్గం హత్యలపై న్యాయ విచారణచేయాలని డిమాండ్ చేసారు. ఇద్దరు మంత్రులు, ముగ్గురు ఎమ్మెల్యేల ఇళ్లపై దాడులు చేసారు. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రి సపమ్ రంజన్ నివాసంపై గుంపు దాడికి పాల్పడింది. పశ్చిమ ఇంఫాల్ జిల్లాలోని సగోల్ బండ్‌ప్రాంతంలో సీఎం ఎన్ బీరేన్‌సింగ్ అల్లుడు బిజెపి ఎమ్మెల్యే ఆర్కే ఇమో నివాసం ముందు కూడా ఆందోళనకారులు నిరసన తెలిపారు. హత్యలపై ప్రభుత్వం స్పందించాలని నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు. అలాగే కైషామ్‌థాంగ్ నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే సపం నిషికాంత సింగ్‌ను కలిసేందుకు ఆయన నివాసానికి నిరసనకారులు చేరుకున్నారు. అయితే రాష్ట్రంలో ఆయన లేరని చెప్పడంతో ఆ ఎమ్మెల్యేకు చెందిన పత్రికా కార్యాలయం భవనంపై దాడిచేసారు. ఈ నిరసనల క్రమంలో మణిపూర్‌లోని కొన్ని జిల్లాల్లో నిరవధిక నిషేధిత ఆంక్షలు ప్రకటించారు. ఇంఫాల్ వెస్ట్, ఈస్ట్, బిష్ణుపూర్, తౌబాల్, కక్చింగ్, కాంగ్‌పోక్పి, చురచంద్‌పూర్‌లో రెండురోజులపాటు, మొబైల్ ఇంటర్నెట్ సేవలు బంద్ చేసారు.

# మస్క్‌కు రష్యాతో ఉన్న సంబంధాలపై విచారణ చేపట్టాలి

## డెమొక్రటిక్ సెనేటర్ల డిమాండ్

**వాషింగ్టన్, నవంబర్ 16:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంకోసం స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తీవ్రంగా కృషి చేశారు. దీంతో ఆయనకు ట్రంప్ కీలక బాధ్యతలు అప్పగించారు. మస్క్‌తో పాటు భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ సంయుక్త సారథులుగా నియమించారు. మరోవైపు మస్క్‌పై డెమోక్రటిక్ నేతలు గుర్రుగా ఉన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఆయన బంధంపై సమీక్ష చేపట్టాలని ఇద్దరు డెమోక్రటిక్ సెనెటర్లు బైడెన్ అడ్మినిస్ట్రేషన్‌ను డిమాండ్ చేశారు. రష్యన్ అధికారులను మస్క్ గత రెండేళ్లుగా కలుస్తున్నారని నివేదికలను ఉటంకిస్తూ వీటిపై సమీక్ష చేపట్టాలని సెనెటర్లు జీన్ షాహీన్, జాక్ రీడ్ జస్టిస్ డిపార్ట్‌మెంట్, పెంటగాన్ సంస్థలకు లేఖ రాశారు. ఈ ఇద్దరు సెనెటర్లు ఆర్మ్‌డ్ సర్వీసెస్ కమిటీకి నేతృత్వం వహిస్తున్నారు. ఈ సంబంధాలు జాతీయ భద్రతకు ముప్పు అని వారు పేర్కొన్నారు. స్పేస్ ఎక్స్‌కు, ప్రభుత్వానికి మధ్య జరిగిన ఒప్పందాలపై దర్యాప్తు చేపట్టాలని కోరారు. బిలియన్ డాలర్ల మేర మస్క్ లబ్ధి పొందారని ఈ వ్యవహారం ఆయన విశ్వసనీయతపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోందని వారు లేఖలో పేర్కొన్నారు. రష్యా ప్రభుత్వ అధికారులకు, సెక్యూరిటీ క్లియరెన్స్ ఉన్న ఏ వ్యక్తికి మధ్య సంబంధాలైనా అమెరికా భద్రతను ప్రమాదంలో పడేసే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. మాస్కోతో మస్క్ సంబంధాలపై గత నెల వాల్‌స్ట్రీ జర్నల్ కథనాలు ప్రచురించిన అనంతరం చాలామంది డెమోక్రటిక్ నేతలు ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని బహిరంగంగా కోరుతున్నారు. అయితే దీనిపై దర్యాప్తు చేపట్టాలని అధికారులకు లేఖరాయడం ఇదే తొలిసారి. ఈ వ్యవహారంపై ఇటు స్పేస్ ఎక్స్‌గానీ, అటు పెంటగాన్ గానీ స్పందించలేదు. అయితే ఈఆరోపణలు ఎవరు చేస్తున్నారో తాను కనిపెడతానని ఎక్స్ వేదికగా మస్క్ స్పందించారు.



## శిరోమణి అకాలిదళ్ చీఫ్ పదవికి సుఖ్‌బీర్‌సింగ్ రాజీనామా



**చండీఘడ్, నవంబరు 16:** శిరోమణి అకాలీదళ్‌పార్టీ అధ్యక్షపదవికి సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ రాజీనామాచేసారు. ఆ పార్టీప్రతినిధి డాక్టర్ దల్జీత్‌సింగ్ చీమా ఈ విషయాన్ని ప్రకటించారు. ఇటీవలే సిక్కుమత పెద్దలు సుఖ్‌బీర్‌ను ధనకాయ్‌గా డిక్లేర్‌చేసారు. ఆకేసులో ఆయనకు శిక్షపడాల్సి ఉంది. సిక్కుమత సూత్రాలను ఉల్లంఘించినవారిని ధనకాయ్‌గా పిలుస్తారు. ఆకేసులో దోషిగా తేలితే ఆ మతాచారం ప్రకారం శిక్షలువేస్తారు. ఇటీవలే సుఖ్‌బీర్ కుడిపాదానికి ఇటీవల సర్జరీ కూడా జరిగింది. పార్టీ వర్కింగ్ కమిటీకి సుఖ్‌బీర్‌సింగ్ రాజీనామాను అందించినట్లు సీనియర్ నాయకుడు దల్జీత్‌సింగ్ తెలిపారు. దీనితో కొత్త అధ్యక్షుడి ఎన్నికకు రూటు క్లియర్ అయిందని అన్నారు. తన నాయకత్వంపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు సుఖ్‌బీర్ ధన్యవాదాలు తెలిపారు. శిరోమణి అకాలిదళ్ ఒక ప్రజాస్వామిక పార్టీ అని పార్టీ రాజ్యాంగం ప్రకారం అధ్యక్షపదవికి ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయని పార్టీచీఫ్ దల్జీత్ తెలిపారు. చివరిసారిగా 2019 డిసెంబరు 14న ఎన్నికలు జరిగాయని, వచ్చేనెల డిసెంబరు 14తో ఐదేళ్ల కాలపరిమితి ముగుస్తుందన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలోనే అధ్యక్షుడు రాజీనామాచేసారని, నవంబరు 18న వర్కింగ్ కమిటీ సమావేశం అయి రాజీనామాపై పరిశీలనచేసి ఎన్నికలపై ప్రకటన చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఎవరైనా పోటీచేయవచ్చని సభ తుదినిర్ణయం తీసుకుంటుందని ఎవరికి మెజార్టీ ఉంటే వారు అధ్యక్షుడిగా ఎన్నికవుతారని చెప్పారు. పంజాబ్‌లో కీలక అంశాలను పరిష్కరించడంలోనూ రాజకీయ సవాళ్లను ఎదుర్కొనడంలోను సాద్ పార్టీ విమర్శలపాలవుతోంది. ఈక్రమంలో బాదల్‌రాజీనామా కీలక పరిణామంగా చెపుతున్నారు. పార్టీ పునరుజ్జీవనానికి ప్రాధాన్యతా క్రమాలను మరోసారి హైలైట్‌చేస్తూ పటిష్టం కావడానికి ఇదొక అవకాశమని చెపుతున్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌వల్లే ఆస్పత్రిలో అగ్నిప్రమాదం

## 10మంది శిశువుల మృతిపై పలువురు ప్రముఖుల తీవ్రవిచారం

**లక్నో, నవంబరు 16:** ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ జిల్లా మహారాణి లక్ష్మీబాయి వైద్యకళాశాల ఆసుపత్రిలో జరిగిన ఘోర ప్రమాదం కలకలం రేపింది. ఈ ఘటనలో అభంశుభం తెలియని 10 మంది చిన్నారులు మృత్యువాత పడ్డారన్న వార్త కోట్లాది హృదయాలను కలచివేసింది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ విషాదం వేళ ఆసుపత్రి వర్గాలు వ్యవహరించిన తీరు విమర్శలకు తావిచ్చింది. డిప్యూటీ సీఎం బ్రజేష్ పాఠక్ రాకకు ముందు ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేసి సున్నం చల్లడంపై కాంగ్రెస్ పార్టీ అధికార బిజెపిపై విమర్శలు గుప్పించింది. సంబంధిత వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేసింది. అగ్నిప్రమాదంలో చిన్నారులు మృత్యువాత పడి బాధిత కుటుంబాలు గుండెలవిసేలా రోదిస్తుంటే డిప్యూటీ సీఎం రాక కోసం సాదరస్వాగతం పలికేందుకు రోడ్లు శుభ్రం చేసి, సున్నం చల్లు తున్నారు అంటూ కాంగ్రెస్ సంబంధిత వీడియోను పోస్ట్‌చేసింది. అప్పటి వరకు మురికి కూపంలా ఉన్న ఆసుపత్రి ఆవరణను డిప్యూటీ సీఎం రాక వేళ శుభ్రం చేశారని స్థానికులు పేర్కొన్నారు. విషాదం వేళ ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఇదీ అంటూ మండిపడింది. చిన్నారుల మరణం కంటే తన ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తోందని మండిపడింది, యుపిలోని ప్రభుత్వ ఆసుపత్రులు అవినీతికి, నిర్లక్ష్యానికి నిలయాలుగా మారాయని మరో విపక్ష పార్టీ సమాజ్‌వాది ఆరోపించింది. చిన్నారులను రక్షించడానికి ఆసుపత్రిలో ఎలాంటి ఏర్పాట్లు లేవని ఆరోపించింది. ప్రజలు చనిపోతున్నా ఆ పార్టీకి ఏమీ పట్టదంటూ పార్టీ అధికార ప్రతినిధి జుహీసింగ్ విమర్శించారు. ఈ ఘటనపై యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ విచారణకు ఆదేశించారు. ఆసుపత్రి పర్యటనకు విఐపి ఏర్పాట్లు చేయడంపై విమర్శలు వెల్లువెత్తిన వేళ డిప్యూటీ సిఎం బ్రజేష్ పాఠక్ స్పందించారు. తాను ఆసుపత్రికి వెళ్లేటప్పటికి ఆ ఏర్పాట్లు చేశారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత ఏర్పాటు చేసిన వారిని తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా మెజిస్ట్రేట్‌ను ఆదేశించామన్నారు.



# ఢిల్లీలో 90కిలోల కొకైన్ స్వాధీనం

## అంతర్జాతీయ మార్కెట్‌లో విలువ రూ.900 కోట్లు



**న్యూఢిల్లీ, నవంబరు 16:** దేశరాజధాని నగరంలోనే నార్కోటిక్స్ అధికారులు 80 కిలోల కొకైన్‌ను స్వాధీనంచేసుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఈ కొకైన్‌విలువ రూ.900 కోట్లుగా ఉంటుందని అంచనా వేసారు. ఎన్సీబి గుజరాత్ ఎటిఎస్ అధికారులు అదేరోజు 7800 కిలోల మెథాంఫెటమైన్‌ను స్వాధీనంచేసుకున్న సంగతి తెలిసిందే. గుజరాత్ దాడుల్లో ఎనిమిది మంది ఇరాన్ జాతీయులను అరెస్టుచేసారు. ఢిల్లీలోని నాంగ్లోయి, జనక్‌పురి ప్రాంతాల్లో దాడులు జరిపిన నార్కోటిక్స్ అధికారులు ఇద్దరిని అరెస్టు చేసారు. ఒక కొరియర్ కార్యాలయనుంచి ఈ కన్‌సైన్‌మెంట్‌ను స్వాధీనంచేసుకున్నారు. వాస్తవానికి ఈ మొత్తం ఆస్ట్రేలియాకు పంపించాల్సి ఉంది. ఈ కొకైన్‌వెనుక భారీ అంతర్జాతీయ మాఫియా హస్తం ఉందని నార్కోటిక్స్ అధికారులు చెపుతున్నారు. ఢిల్లీ, సోనిపట్‌కు చెందిన ఇద్దరినీ అదుపులోకి తీసుకుని ప్రస్తుతం విచారణచేస్తున్నారు. దేశరాజధానిలో డ్రగ్స్ పట్టుకోవడం కొత్తేమీకాదు. అక్టోబరు2వ తేదీ పోలీసులు 560 కిలోల కొకైన్‌ను, 40 కిలోల హైడ్రోపోనిక్ మారిజువానాను స్వాధీనం చేకున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఈ మొత్తం విలువ 5620 కోట్లవరకూ ఉంటుంది. దక్షిణ ఢిల్లీలోని మహిపాల్పూర్‌లో ఉన్న ఒక గోదామునుంచి ఈ మొత్తం స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ కేసులో కింగ్‌పిన్ అయిన తుషార్ గోయల్‌ను అరెస్టుచేసారు. ఢిల్లీ కాంగ్రెస్ ఆర్టీఐ సెల్‌కు ఛైర్మన్‌గా కొనసాగు తున్నాడు. ఈ వివాదం రానురాను రాజకీయ రంగు కూడా పులుముకుంది. ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై విమర్శల దాడిచేసారు. డ్రగ్స్ కేసులో కాంగ్రెస్ నేతలున్నారని, ఈ సొమ్మును ఎన్నికల కోసం వినియోగిస్తోందని మోడీ ఆరోపించిన సంగతి తెలిసిందే.

# విజయన్ పార్టీకి పోటెత్తిన సభ్యత్వాలు

**చెన్నై, నవంబరు 16:** తమిళ చలన చిత్ర నటుడు తమిళగ వెట్రికళగం అఈధినేత విజయ్ పార్టీ స్థాపించి తొలి మహానాడు విజయవంతంగా ముగిసి నెలరోజులు కూడా పూర్తికాకుండానే టివికె పార్టీలో సభ్యత్వాలుజోరందుకున్నాయి. నిర్వాహకుల అంచనాలను పటాపంచలుచేస్తూ సభ్యత్వం కోటికి చేరుకుంది. 2026 అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిసారిస్తూ టివికెనేత విజయ్ తొలి మహానాడును విక్రమ్‌వాడిలోనిర్వహించి పార్టీ సిద్ధాంతాలుప్రకటించారు. అక్టోబరు 27న మహానాడు జరిగే సమయానికి ఆ పార్టీలో సుమారు 75 లక్షలకుపైగా సభ్యత్వాలున్నాయి. మహా నాడు ఏర్పాట్ల వల్ల సభ్యత్వ నమోదును కొన్నిరోజులపాటు నిలిపివేసారు. మహానాడు ముగిసిన కొద్ది రోజుల తర్వాత మళ్లీ ఆన్‌లైన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించగా ఆపార్టీ నేతలు కూడా ఊహించనివిధంగా లక్షల సంఖ్యలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మూడురోజుల క్రితం ఒకే సమయంలో లక్షలాదిమంది ఆన్‌లైన్‌లో సభ్యత్వం కోసం దరఖాస్తు చేయడంతో పార్టీయాప్ సర్వర్ క్రాక్ అయి స్తంభించిపోయింది. తర్వాత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లతో సర్వర్ చక్కదిద్దడంతోమళ్లీ సభ్య త్వం ముమ్మరంగా సాగింది.

# ఢిల్లీలో ప్రారంభించిన దేశంలోనే తొలి మహిళా బస్ డిపో



**న్యూఢిల్లీ, నవంబరు16:** దేశంలోని తొలి మహిళా బస్‌డిపోను రాష్ట్ర రవాణా మంత్రి కైలాష్ గహ్లోత్ ఢిల్లీలో ప్రారంభించారు. ఢిల్లీలోని సరోజిని నగర్‌లో పూర్తిస్థాయి మహిళా సిబ్బందితో కూడిన ఈ డిపోకు సఖి డిపో అని పేరు పెట్టినట్లుగా పేర్కొన్నారు. ఇందులో డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు ఇలా సిబ్బంది అంతా మహిళలే. దీనికోసం మొత్తం 225 మంది సిబ్బందిని కేటాయించామని ఆయన తెలిపారు. అన్ని రంగాలలో ముందుకు వెళుతున్న మహిళలు రవాణా రంగంలోనూ తమ హక్కులను పొందాలనే ఉద్దేశంతో ఈ డిపోను ప్రారంభించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే చాలామంది మహిళలు బస్ కండక్టర్లుగా, ఇతర సిబ్బందిగా తమ సేవలు అందిస్తున్నారని ఇకపై డ్రైవర్లుగాను తమ ప్రతిభను చాటుకుంటారని అన్నారు. దేశంలో ఇది ఒక కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా దేశంలోని తొలి మహిళా బస్ డిపోను ప్రారంభించడం మంచిదే. అయినా ప్రస్తుతం రవాణా రంగంలో పనిచేస్తున్న తమకు సరైన సౌకర్యాలు లేవని మహిళా ఉద్యోగులు మంత్రి ఎదుట నిరసన చేపట్టారు. ఫిక్స్‌డ్ జీతం, పర్మినెంట్ ఉద్యోగాలకు మంత్రి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధులకు హాజరు కావాలంటే ఉదయం 6 గంటలకే ఇళ్ల నుంచి బయల్దేరి కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాలని అయినా ఒక్కోసారి సమాయానికి పనిప్రదేశానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. మహిళా ఉద్యోగులతో మాట్లాడిన మంత్రి కైలాస్ గహ్లోత్ వారి డిమాండ్లు నెరవేరుస్తామని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# ఇండిగో విమానానికి తృటిలో తప్పిన ప్రమాదం

## రన్‌వేపై ట్రాక్టర్ మొరాయించడంతో 40 నిమిషాల పాటు గాలిలోనే విమానం

**పాట్నా, నవంబరు 16:** పాట్నాలోని జయప్రకాశ్ నారాయణ విమానాశ్రయంలో ఇండిగో విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. రన్‌వేపై ట్రాక్టర్ మొరాయించడంతో ల్యాండ్ అవ్వాల్సిన ఇండిగోవిమానం దాదాపు 40 నిమిషాల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టింది. విమానాశ్రయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం జయప్రకాశ్ నారాయణ్ అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వేపై ట్రాక్టర్‌తో గడ్డి కోస్తుండగా అది మొరాయించింది. ట్రాక్టర్ బురదలో కూరుకుపోవడంతో దానిని అక్కడి నుంచి క్లియర్ చేయడానికి సిబ్బంది 20 నిమిషాలపాటు శ్రమించారు. ఆ సమయంలో కోల్‌కతా నుంచి పాట్నా వెళ్లే విమానం ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే రన్‌వేకు సమీపంలో ట్రాక్టర్ ఉండడంతో విమానం 40 నిమిషాల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టింది. దీనివల్ల ల్యాండింగ్ ఆలస్యమైంది. దీనిపై విమానాశ్రయం అధికారులు స్పందిస్తూ ప్రయాణికులకు కలిగిన అలస్యానికి, అసౌకర్యానికి క్షమాపణలు తెలియచేశారు.



# శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయండి

## - రాయలసీమ జిల్లా నుంచి సంస్థలను తరలించడం ఆపండి : ఉద్యమకారుల నిరసన



అనంతపురంలో స్వాతంత్ర్య సమరయోధుడు పప్పూరు రామాచార్యులు విగ్రహం ఎదుట నిరసన చేస్తున్న ఉద్యమకారులు

**అనంతపురం, నవంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో** శ్రీబాగ్ ఒప్పందం (1937, నవంబర్ 16) జరిగిన రోజు కాబట్టి ప్రతి నవంబర్ 16న రాయలసీమ ప్రాంత హక్కు దినోత్సవం జరుపుకోవడం రాయలసీమ ప్రాంత ఉద్యమకారులకు ఆనవాయితీగా వస్తోంది అని వక్తలు అభిప్రాయ పడ్డారు. అనంతపురం జిల్లా కేంద్రం లోని కోర్టు రోడ్డులో ఉన్న స్వాతంత్ర్య సమర యోధులు పప్పూరు రామాచార్యులు విగ్రహం వద్ద శనివారం రాయలసీమ జలసాధన సమితి, రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ ఉద్యమకారులు పెద్ద ఎత్తున తమ హక్కుల సాధన కోసం తుంగభద్ర సమాంతర కాలువ నిర్మాణం, హంద్రీనీవా కాలువ వెడల్పు, గుండ్రేవుల వేదవతి ప్రాజెక్టులను నిర్మించడం, కృష్ణనదిపై తీగెల వంతెన నిర్మాణం బదులుగా బ్రిడ్జి కం బ్యారేజీ వెంటనే నిర్మించానలి, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతం నుంచి తరలించే ప్రయత్నిస్తున్న లోకాయుక్త, హెచ్ఆర్సి, కర్నూలు నేషనల్ లా యూనివర్సిటీ, కడపలోని అనంత ప్రగతి గ్రామీణ బ్యాంక్ హెచ్ ఆఫీస్ బిల్డింగ్ను, కొప్పర్తికి కేంద్రం కేటాయించిన టెక్నాలజీ సెంటర్ను అమరావతికి తరలించడాన్ని రాయలసీమ ప్రాంత ఉద్యమకారులైన తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి, రామ్కుమార్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ జిల్లా నేత రామ్కుమార్, రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి, లాయర్ ప్రకాష్, రాయలసీమ ఉద్యమకళాకారులు సిగిలిరేవు రామాంజినేయులు, ఇతర మిత్రులు ఇండ్ల ప్రభాకర్రెడ్డి, అల్తాఫ్, నాగేంద్ర, పుట్లూరు బాస్కర్రెడ్డి, నూర్ మహ్మద్ పాల్గొన్నారు.

# ఆలయం అద్భుతం.. అభివృద్ధి మాటేమిటి?

## శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యేతో శృంగేరి పీఠాధిపతి మాటా మంతి



శ్రీకాళహస్తీలో శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతీ స్వామికి వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్రెడ్డి

**శ్రీకాళహస్తి,నవంబర్ 16 ప్రభాతవార్త** సుమారు 12 సంవత్సరాల తరువాత శృంగేరీ పీఠానికి సంబంధించిన పీఠాదిపతుల సామాజిక సంస్కరణ పాదయాత్ర ప్రారంభం అయ్యింది. శనివారరం శృంగేరీ పీఠం ఉత్తరాధికారి విధుశేఖర భారతీ స్వామి దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు స్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆయనకు జీవనది స్వర్ణముఖి నది వద్ద స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్రెడ్డి ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి సారధ్యంలో స్వాగతం పలికారు. వేదపండితులు, అర్చకులు స్థానికులు ఘనస్వాగతం పలికారు.ఆలయంలోని కంచుగడప నుంచి ప్రవేశించిన విధుశేఖర్ భారతీస్వామి స్థానిక శాసనసభ్యుడు సుధీర్రెడ్డితో మాటామంతి సాగించారు. ఆలయం సౌందర్యంను గమనించిన శృంగేరీ పీఠాధిపతి విధుశేఖర సరస్వతి మాట్లాడుతూ ఆలయం నిర్మాణం అత్యద్భుతం అన్నారు.ఇలాంటి ఆలయాలు ఉత్తరభారతంలో లేదన్నారు. అయితే ఇక్కడ అభివృద్ధి ఽకూడా గణనీయంగా ఉన్నట్లు అని పిస్తుందన్నారు. ఆలయంలో పరిపాలనను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుదీర్రెడ్డి స్వామి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెబుతూ తన తండ్రి మొదట శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. తాను ఆలయం అభివృద్ధికి భక్తుల సదుపాయాలకు సంబంధించి పలు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు స్వామిజీకి వివరించారు.ఆలయంలో సంప్రదాయాలు బాగున్నాయని ఆచార వ్యవహారాలు చక్కగా ఉన్నాయని శృంగేరీ పీఠాధిపతి అభినందించారు.

**స్వామిజికి ఘనస్వాగతం:** శ్రీకాళహస్తి దివ్యక్షేత్రానికి శృంగేరీ పీఠాధిపతి రాక సందర్భంగా పట్టణంలోని తేరువీధిలో నిత్యకళ్యాణం పచ్చతోరణంలా ముస్తాబు చేసారు. మామిడి తోరణాలు, అరటి చెట్లతో శోభాయమానంగా తీర్చి దిద్దారు. స్వర్ణముఖి నది వద్ద ఆయనకు స్వాగతం ఏర్పాటు చేసారు. అక్కడ నుంచి దేవస్థానం సమాచార కేంద్రం మీదుగా తేరువీది బిక్షాల గాలిగోపురం లోంచి రంగుల గోపురం మీదుగా పాతాళ వినాయకుని దర్శించుకొని కంచుగడప వద్దకు వచ్చారు. ఆయన రాక సందర్భంగా ఓం కార నాదంతో కాషాయ జెండాలతో ముస్తాబు చేసారు.కాగా ఆయనకు పూర్ణకుంభంతో వేదపండితులు, ఆలయాది కారులు, రాజకీయ నాయకులు స్వాగతం పలికారు.స్వామిజీ దర్శనం కోసం భక్తులు తహతహ లాడారు.

పలుమార్లు భక్తులు స్వామి ప్రసన్నం కోసం తోసులాట చోటు చేసుకుంది.

**అంతరాలయ దర్శనం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేసిన శృంగేరీ పీఠాధిపతి భక్తి శ్రద్దలతో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్నారు. కాగా స్వామి శిఖర దర్శనం చేసుకున్నారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో సత్కరించారు.ఆలయ ఇఓ బాపిరెడ్డి,శాసనసభ్యుడు సుధీర్రెడ్డి దంపతులు శేష వస్త్రాలను స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. స్వాగతం పలికిన వారిలో ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, ఏఇఓలు లోకేష్ రెడ్డి, శ్రీవారి, హేమామాలిని, ఇఇ మురళీధర్రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎసి కస్తూరి,శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి తదితరులు రాజకీయ రంగినేని చెంచయ్యానాయుడు, కంఠారమేష్,బి.రేణుకాదేవి,వాకచర్ల గుర్రప్పశెట్టి తదితర నాయకులున్నారు.

# దుర్గమ్మ శక్తితోనే పరమేశ్వరుని కర్తవ్య నిర్వహణ

## - దుర్గమ్మ అనుగ్రహంతోనే అర్జునుడికి విజయం

## - కనకదుర్గానందలహరి ప్రవచనామృతంలో బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు




శ్రీరంగశాయి కీర్తనకు కూచిపూడి నృత్యశైలితో అలరిస్తున్న కళాకారిణి



నిత్యాన్నదానానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 16, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మవారి అనుగ్రహంతోనే పరమేశ్వరుడు కర్తవ్య నిర్వహణ చేస్తుంటాడని, శ్రీ మహాభారతంలో అర్జునుడి విజయం వరించడానికి దుర్గమ్మవారి అనుగ్రహమే కారణమని బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు వెల్లడించారు. శనివారం విజయవాడ కెబిఎన్ కళాశాలలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఎస్కెపివివి హిందూహైస్కూల్ కమిటీ సంయుక్త నిర్వహణలో జరిగిన శ్రీ కనకదుర్గాలహరి ప్రవచనామృత కార్యక్రమం ఆద్యంతం దుర్గమ్మ వైభవాన్ని చాటింది. అపర శంకరులు జగద్గురువు ఆదిశంకరాచార్య విరచిత కనకదుర్గాలహరి శ్లోకాలను ఆశువుగా వల్లిస్తూ వాటి అర్థాన్ని సరళభాషలో భక్తులకందించారు. దుర్గ నామస్మరణతో కష్టాలన్నీ పటాపంచలవుతాయని వివరించారు. సృష్టిలోని ప్రతి అణువులోనూ దుర్గమ్మవారి శక్తి దాగివుందని ప్రవచించారు. శక్తిచైతన్యాన్ని గుర్తించే ఆత్మచైతన్యాన్ని సాధించడమే శ్రీ అమ్మవారి ఉపాసనలో దాగివున్న మర్మమని సూక్ష్మీకరించారు. శ్రీ అమ్మవారి సౌందర్యమే శాశ్వతమని మిగిలినవన్నీ అశాశ్వతాలేనన్నారు. శ్రీ అమ్మవారికి చేసే భక్తితో మనం చేసే పూజలన్నీ సమాజహితమే పరమార్థం కావాలని సూచించారు. ఈ ప్రవచన కార్యక్రమం ఆదివారం కూడా కొనసాగుతుందని ఈ సందర్భంగా ఇఓ తెలిపారు. ముందుగా ఈ ప్రవచానమృత కార్యక్రమానికి బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు, ఎస్కెపివివి హిందూ హైస్కూల్ కమిటీ అధ్యక్షుడు టి శేషయ్య, కెబిఎన్ కళాశాల కార్యదర్శి టి శ్రీనివాసు లు జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రవచన కార్యక్రమం అనంతరం గరికపాటి నరసింహారావును ఘనంగా సత్కరించారు. దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శనివారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

# బిహెచ్ఇఎల్ ఫ్యాక్టరీ, దుగరాజపట్నం ఓడరేవు పనులను వెంటనే ప్రారంభించాలి

## కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్

**వెంకటగిరి, నవంబర్ 16, (ప్రభాతవార్త)** మన్నవరం గ్రామం వద్ద బీహెచ్ఈఎల్ ఫ్యాక్టరీ, దుగరాజపట్నం ఓడరేవు పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతా మోహన్ తెలిపారు. వెంకటగిరి పట్టణం పోలేరమ్మ గుడి కూడలి వద్ద బీహెచ్ఈఎల్, దుగరాజపట్నం ఓడ పనులను ప్రారంభించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ, అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, రాహుల్ గాంధీ నేతృత్వంలో రాష్ట్రపతి ఆమోద ముద్రతో ప్రారంభించినట్లు తెలిపారు. అయితే వీటి పనులను అర్ధాంతరంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆపినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు బిహెచ్ఇఎల్ ఫ్యాక్టరీ పనులను మొదలు పెట్టించకపోగా పోగా పోలవరం అమరావతి కృష్ణా నీళ్ల పెన్నకు తెప్పిస్తానని ఏవేవో చెబుతు కాలయాపన చేస్తున్నట్లు విమర్శించారు. బీహెచ్ఈఎల్ ఫ్యాక్టరీని గుజరాత్కు బిజెపి తెలుగుదేశం ప్రభుత్వాలు తీసుకెళ్లినట్లు విమర్శించారు. బీహెచ్ఈఎల్ ఫ్యాక్టరీ పనులు పూర్తయితే నిరుద్యోగ సమస్య తీరుతుందని తెలిపారు. నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఆకలితో అలమటిస్తున్నట్లు తెలిపారు. పేద చిన్న రైతు కుటుంబంలో పుట్టిన సీఎం చంద్రబాబు నాయుడు ఈ ప్రాంత ప్రజలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ ఫ్యాక్టరీ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ముందుగా పట్టణంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




### శివరాత్రికి సన్నాహాలు: మైక్రో విధానాలతో సదుపాయాలు

# పాలకమండలిలో వివిపిలకు అవకాశం

**శ్రీకాళహస్తి,నవంబర్ 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణపై స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్రెడ్డి అదికారులు, ఆలయ అర్చకులు, వేదపండితులతో శనివారం సమావేశం హాలులో సమీక్షించారు. శివరాత్రికి సంబంధించి గత ఐదేళ్ళలో జరిగిన విధానాలు, చేసిన ఖర్చులకు సంబంధించి ఒక్కొక్క అంశానికి సంబంధించి చర్చించారు. ఆలయ ప్రాధన్యత, ప్రాశస్త్యంను మిక్కిలి ఇనుమడింపజేయుటకు ఆర్థికంగా ఆలయాన్ని మరింత బలోపేతం చేయటానికి సంబంధించిన చర్చలు జరిపినట్లు సమావేశానంతరం శాసన సభ్యుడు సుధీర్రెడ్డి, ఇఓ టి.బాపిరెడ్డి,డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీధర్రెడ్డి ప్రధానార్చకులు సంబంధం గురుకుల్స్ వివరించారు. ఆలయ సమావేశం హాలులో అధికారులతో సమీక్షించిన శాసనసభ్యుడు సుధీర్రెడ్డి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను తెలిపారు.

# స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్గా జీవీ రెడ్డి




**విజయవాడ.నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ గా జీవీ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 3వ అంతస్థు లో ఏపీఎస్ఎఫ్ఎల్ కార్యాలయంలో ం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ కనెక్షన్లను రెండేళ్ల కాలంలో యాభై లక్షలకు పెంచుతామన్నారు. నాకు చైర్మన్ గా అవకాశం కల్పించిన పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురంధేశ్వరి లకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. 2014లో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎపి ఫైబర్ నెట్ ను ప్రారంభించారన్నారు. ఇది సర్వీస్ ప్రొవైడర్ కేబుల్ నెట్ వర్క్ అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రిక ఏపీఎస్ఎఫ్ఎల్ అని అన్నారు. ఇప్పటి వరకు ఆరు లక్షల కేబుల్ కనెక్షన్లు మాత్రమే ఉన్నాయన్నారు. వీలైనంత వరకు క్వాలిటీ సర్వీస్ లు ఇచ్చి ప్రజల ఆదరణ పొందుతామన్నారు. ప్రైవేట్ కంపెనీ సర్వీస్ ప్రొవైడర్లకు పోటీగా ప్రజలకు సర్వీస్ లు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం లో ఏం జరిగింది, ఏం చేశారనే అంశాల పై త్వరలోనే ఆధారాలతో మాట్లాడతానన్నారు. ఎపి ఫైబర్ నెట్ ను ప్రజలకు చేరువ చేయడంలో తమ వంతు కృషి చేస్తామన్నారు. ఇంటర్ నెట్, ఫోన్, కేబుల్ పూర్తి క్వాలిటీ తో అందిస్తామన్నారు. నేడు వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది సహజంగా మారి పోయిన తరుణంలో నెట్ కనెక్షన్ అందరికీ ఆవశ్యకమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ ఈ సేవలు అందాల్సిన అవసరం ఉందన్నారు.

2014 లో ప్రారంభ సమయంలో బాగా కనెక్షన్లు తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల చాలా మంది ప్రైవేటు సంస్థ లకు కనెక్షన్ల కోసం మళ్లారన్నారు. మళ్లీ పూర్తి క్వాలిటీ తో ప్రసారాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. యాభై లక్షల కనెక్షన్లు రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం లో అక్రమాల పై అధ్యయనం చేసిన తరువాత స్పందిస్తానన్నారు.

ప్రజలకు నాణ్యమైన ప్రసారాలు అందచడం పైనే ప్రస్తుతం మా ఆలోచనలు, ప్రణాళికలు ఉన్నాయన్నారు. చైర్మన్ ను అభినందించిన వారిలో రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, గాలి భానుప్రకాష్, బీఎన్ విజయ్ కుమార్, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, కొండ్రు మరళీ మోహన్, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, నాయకులు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, పాతూరి నాగభూషణం తదితరలు ఉన్నారు.

# మూడుముక్కలాటతో అమరావతికి ఎలాంటి పెట్టుబడి పెట్టే సంస్థలు రాలేదు

## - మీడియాతో మంత్రులు పి,నారాయణ, పి. కేశవ్



**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ?గత ప్రభుత్వ క్షుద్రరాజకీయాలు, మూడు ముక్కలాటతో అమరావతికి ఎలాంటి పెట్టుబడి పెట్టే సంస్థలు రాలేదని మంత్రులు నారాయణ,పయ్యావుల కేశవ్మీడియాతో అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అమరావతికి వచ్చేందుకు సంస్థలు ఆసక్తిగతంలో భూకేటాయింపులు చేసిన సంస్థలతో సంప్రదింపులు జరపాలని సీఆర్డీయేకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.అమరావతికి పెట్టుబడులు రాబట్టే అంశంపైమంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలుసమావేశం నిర్వహించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామనని తెలిపారు.గత ప్రభుత్వం ఆడిన మూడుముక్కలాట తో అమరావతిలో భూములు పొందిన సంస్థలు నిర్మాణాలు ప్రారంభించేందుకు ముందుకు రాలేదన్నారు మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో అమరావతిలో భూములు కేటాయించిన వివిధ సంస్థలతో సంప్రదింపులు జరపా లని సీఆర్డీఏ అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు..సచివాలయంలోని రెండో బ్లాక్ లో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. రాజధానిలో భూకేటాయింపులకు సంబంధించి ఆరుగురు మంత్రులు, అధికారులతో మంత్రివర్గ ఉపసంఘం ప్రభుత్వం..ఈ ఉపసంఘం మొదటి సమావేశం సచివాలయంలో ఏర్పాటుచేసింది,ఈ సమావేశం నిన్న జరిగింది. ఇందులో అనేకంశాలపై చర్చించామన్నారు.. రాజధానిలో 201419 మధ్య కాలంలో సుమారు 130 సంస్థలకు సీఆర్డీఏ భూకేటాయింపులు చేసింది..ఏయే సంస్థలకు ఎక్కడెక్కడ ఎంతెంత భూకేటాయింపులు చేసారనే దానిపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించినట్లు మంత్రి తెలిపారు...గతంలో భూములు కేటాయించిన సంస్థలతో చర్చించాలని సీఆర్డీయే అధికారులను ఆదేశించామన్నారు.గత ప్రభుత్వ మూడుముక్కలాటతో భూములు పొందిన సంస్థలు నిర్మాణానికి ముందుకు రాలేదన్నారు...అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి వారికి నమ్మకం వచ్చిందన్నారు.

# పోలీసు బ్యాడ్జీల్లో మార్పులు.. ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖ బ్యాడ్జీల్లో మార్పులు చేస్తూ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ఇటీవలే పోలీసు బ్యాడ్జీల్లో వున్న టీఎస్ పేరును టీజీగా మారుస్తూ నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. ఇందులో భాగంగానే పోలీసు బ్యాడ్జీల్లోనూ మార్పులు తేవాలని నిర్ణయించింది. బ్యాడ్జీలు ఎలా ఉండాలో కూడా సూ చిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పోలీసు శాఖలో ఎస్ఐలు, ఇన్స్పెక్టర్లు విధిగా ధరించే టీఎస్పి (తెలంగాణ స్టేట్ పోలీస్) బ్యాడ్జీల స్థానంలో ఇకముందు టీజిపి (తెలంగాణ పోలీస్) బ్యాడ్జీలుంటాయి. టీఎస్ఎస్పి (తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు బలగం) స్థానంలో టీజీఎస్పీ (తెలంగాణ ప్రత్యేక పోలీసు బలగం), డిఎస్పిలు, అదనపు ఎస్పీలు వాడే బ్యాడ్జీలు టీ ఎస్పీఎస్ స్థానంలో టీజీపీఎస్గా వుంటాయి.

ప్రస్తుతము న్న బ్యాడ్జీలను వెంటనే మార్చేందుకు పోలీసు శాఖ సన్నాహాలు చేసింది. గతంలో ఉమ్మడి ఎపి నుంచి విడిపోయి తెలంగాణ ఏర్పాటయ్యాక రాష్ట్ర పోలీసులు ఎపిపి స్థానంలో టిఎస్పితో పాటు ఇప్పుడున్న బ్యాడ్జీలను ధరించగా ఇకముందు కొత్తగా తయారైన బ్యాడ్జీలను ధరించాల్సి వుంటుంది.

# సామాజిక న్యాయం, లౌకిక విలువలు పెంచేది కాంగ్రెస్ మాత్రమే

## 400 యేళ్ల సిక్కు గురుద్వారాలో మంత్రి ఉత్తమ్కుమార్ పూజలు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** దేశంలో సామాజికన్యాయం, లౌకిక విలువలు పొందించి మనిషిని మనిషిగా చూసే సమసమాజ నిర్మాణం చేసేది కాంగ్రెస్ మాత్రమేనని తెలంగాణ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి అన్నారు. శనివారం నాందేడ్ లోని 400 యేళ్ల క్రితం నిర్మించిన సిక్కు గురు ద్వారాలో ఆయన పూజలు నిర్వహించారు. ఉత్తమ్కుమార్రెడ్డి చందనం రంగు తలపాగ, కండువా భుజంపై వేసుకొని మహారాజ రంజిత్సింగ్ నిర్మించిన దేవాలయంలో ప్రార్థన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడే సిక్కుల చివరి గురువు ఇక్కడే జీవితాంతం నివాసం ఉండే వాడని ఆయన నడయాడిన నేలపై తిరగడం అదృష్టంగా భావిస్తు న్నానని అన్నారు. మహారాష్ట్రలో ప్రస్తుతం జరిగే ఎన్నికలు కేవలం మహారాష్ట్రకు మాత్రమే కాదు ఆర్థిక రాజధాని ముంబాయికి కొత్త పాలకులు ఎన్నుకొనే పవిత్ర కార్యక్రమమని అందుకే దేశం మొత్తం ఆసక్తితో దీనిని చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలు అభివృద్ధి సంక్షేమం కోసం ఓటు వేస్తారో లేక విద్వేషం నింపి సమాజాన్ని దేశాన్ని ఆర్థికంగా ఎదుగకుండా చేసే శక్తులకు ఓట్లు వేస్తారో ఆలోచించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి సుమారు 203 సీట్లు గెలిచే అవకాశం ఉందని ఉత్తమ్కుమార్రెడ్డి జోస్యం చెప్పారు. గుజరాత్కు మహారాష్ట్రా పరిశ్రమలను తరలించినా ఇక్కడి బిజెపి కూటమి ప్రభుత్వం అడ్డుకోలేదని ఒక వేళ ఇక్కడ బిజెపియేతర పాలకులు ఉంటే మీ నుంచి పరిశ్రమలు గుజరాత్కు తరలిపోయేవా అని ప్రశ్నించారు. తెలంగాణలో వ్యవసాయం అభివృద్ధికి రెండులక్షల రూపాయలు రుణాలు మాఫీచేశామని, ప్రతి మహిళకు ఉచితంగా బస్సుప్రయాణం, రూ.500 గ్యాస్ ఇస్తున్నామని అంతేకాదు నవోదయ వంటి మేలికరకం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేశామని తెలిపారు. మహారాష్ట్రపై కాంగ్రెస్ దార్శనికతను ఎత్తిచూపుతూ పార్టీ ఐదు హామీలను ఉత్తమ్కుమార్రెడ్డి వివరించారు.

# పార్ట్టైం ఉద్యోగం పేరిట హైదరాబాదీకి టోకరా

## సైబర్ క్రైం పోలీసులకు చిక్కిన ఇద్దరు మోసగాళ్లు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** పార్ట్ టైం ఉద్యోగం పేరిట హైదరాబాద్కు చెందిన ఓ వ్యక్తికి లక్షా 61 వేల 378 రూపాయలు టోకరా వేసిన ఇద్దరు చీట ర్లను సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి ధార కవిత శనివారం నాడు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్కు చెందిన ఓ వ్యక్తి సెల్ఫోన్కు మూడు నెలల క్రితం తెలంగాణ ఐడి పేరిట ఒక మెసేజ్ వచ్చింది. ఇందులో పార్ట్ టైం ఉద్యోగాలు వున్నాయని వుంది. ఆసక్తి వున్న వా రు సంప్రదించాలని కోరారు. దీంతో ఈ వ్యక్తి ఫోన్లో మెసేజ్ పంపిన వ్యక్తులతో మాట్లాడాడు. అనంతరం వారు చెప్పినట్లుగా మొదట కొంత మేర పెట్టుబడులు పెట్టా డు. ఇందులో కొంతమేర లాభాలు రావడంతో బాధితుడికి నమ్మకం కలిగి మోసగాళ్లు చెప్పినట్లుగానే లక్షా 61 వేల 378 రూపాయలు వారి ఖాతాలో జమచేశాడు. దీ ని తరువాత మరింత పెట్టుబడులు పెట్టాలని సదరు మోసగాళ్లు కోరారు. అయితే తనకు లాభాలు చూపాలని బాధితుడు కోరగా ఫోన్లో డిస్ప్లేలో చూపారు. అయితే వీటిని డ్రా చేసుకునే అవకాశం ఇవ్వలేదు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు దీనిపై సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేబట్టిన సైబర్ క్రైం పోలీసులు ఈ మోసానికి పాల్పడ్డ వ్యక్తులు మహారాష్ట్రలోని అహ్మద్నగర్ జిల్లా కొప్పరగాంకు చెందిన కృష్ణ బాబన్ రావు పవార్ (43), రమాకాంత్ జీవన్ ధన్వాడే (30)గా తేలింది. వీరి కోసం ఆరా తీయగా అప్పటికే పారిపోయారు. అయితే వీరిపై నిఘా వుంచగా ఈ నెల 15వ తేదీన నగరం లోని గచ్చిబౌలికి ఇద్దరు వచ్చి స్థానిక బ్యాంకులో ఖాతాలు తెరిచేందుకు ప్రయత్నిస్తుండగా పక్కా సమాచారంతో పట్టుకున్నారు. ఇద్దరిని విచారించగా తమ నేరాన్ని అం గీకరించారు. వీరి వద్ద నుంచి ఒక లాప్టాప్తో పాటు 10 సెల్ఫోన్లు, తొమ్మిది డెబిట్ కార్డులు, 11 చెక్ బుక్కులు, షెల్ కంపెనీలకు చెందిన మూడు స్టాంపులు లభ్య మయ్యాయి. నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కాగా ఈ తరహా మోసాల పట్ల అన్ని వర్గాల వారు అప్రమత్తంగా వుండాలని డిసిపి కవిత కోరారు.

17-11P॥g7exHMNWJQE.qxd:17-11P॥g7exHMNWJQE.qxd 01/01/01 9:29 AM Page 1



## మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకొనేందుకే బిజెపి బస్తీ నిద్ర

### కిషన్‌రెడ్డి.. గుజరాత్ మోడల్ తరహాలో అభివృద్ధి చేసుకోవద్దా?: ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే లక్ష్యంగా బిజెపి చేస్తున్న కుట్రలో భాగంగానే మూసీ పునర్జీవం అడ్డుకొనేందుకు బిజెపి బస్తీనిద్ర అంటూ చౌకబారు ఎత్తుగడలు చేస్తున్నదని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మూసీ ప్రక్షాళనను రాజకీయం చేయకుండా గంగానది, సబర్మతినది, ప్రక్షాళన కోసం ప్రధాని మోదీకి సహకరించిన రీతిలో హైదరాబాద్‌లోని మూసీ నదికి కూడా సహకరించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి వీడియో ప్రకటనలో కోరారు. హైదరాబాద్ నడిబొడ్డున మూసి నది ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మిమ్మల్ని ఓట్లేసి గెలిపించిన ప్రజలకు పనిచేయాలని ఆయన కోరారు. దక్షిణభారత దేశంను కూడా గుజరాత్ మోడల్‌లో మనం అభివృద్ధిచేసుకోనేందుకు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని ఆయన అన్నారు. ప్రధాని సబర్మతి రివర్‌ఫ్రంట్, గంగారివర్ ఫ్రంట్ సహకరించినమేరకు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మూసీ ప్రక్షాళను అడ్డుకోనే లక్ష్యంగా వెళ్లడం తప్పని ఆయన అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి చిత్తశుద్ధి వుంటే మూసీ పరి వాహకప్రాంతంలో పడుకొని వారితో భోజనాలుచేసి యోగక్షేమాలు తెలుసు కోవడంలో తప్పులేదని అన్నారు. బిజెపి అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిర్దిష్టమైనతో రాజకీయాలు చేయడం ఆయన స్థాయికితగదని హితవు చెప్పారు.

## టెట్-2 దరఖాస్తులకు 22 వరకు ఎడిట్ ఆప్షన్

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)-2024 రెండో విడతకి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగు తోంది. టెట్-2కి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకి ఈ నెల 22 వరకు దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను సరిచేసుకోవడానికి ఎడిట్ ఆప్షన్ సౌకర్యం కల్పించారు. ఎడిట్ ఆప్షన్‌ను ఈ నెల 16 నుంచి 22 వరకు కల్పించినట్లు పాఠశాల విద్య డైరెక్టర్, టెట్ ఛైర్‌పర్సన్ ఈవీ నరసింహారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తుల్లో దొర్లిన డాటా తప్పులను సరిదిద్దుకోవాలని సూచించారు. ఏమైనా టెక్నికల్ సమస్యలు తలెత్తితే 7032901383 నంబరుకి గానీ లేదా 9000756178 నంబరులో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని సూచించారు. టెట్‌కి భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. ఇప్పటి వరకు 1,26,052 దరఖా స్తులు వచ్చినట్టు టెట్ అధికారులు తెలిపారు. శనివారం సాయంత్రం వరకు టీజీ టెట్-2024-2కి వచ్చిన దరఖాస్తుల్లో పేపర్-1కి 39,741 దరఖాస్తులు రాగా పేపర్-2కి 75,712 దరఖాస్తులు వచ్చాయి. ఇక రెండింటికి 10,599 దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 20 వరకు టెట్-2కి దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఉంది.

## వైరా నదిపై చెక్‌డ్యామ్‌కు నిధులు మంజూరు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** వైరా నదిపై మధిర మండలం సిరిపురం వద్ద నిర్మించతలపెట్టిన చెక్ డ్యామ్‌కు నిర్మాణవ్యయం రూ.6,85,20,000కు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం 314జీవోను శనివారం జారీచేసింది. ఫిబ్రవరి మొదట చెక్ డ్యామ్ నిర్మాణం కోసం రూ.471లక్షలతో పరిపాలన అనుమతులు మంజూరు చేశారు. సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ సిఇ సూచన మేరకు ఈ ప్రాజెక్ట వ్యయంను పునర్‌మూల్యాంకనం చేశారు.

## టెన్త్ పరీక్ష ఫీజు గడువు 28 వరకు పొడిగింపు

### అపరాధ రుసుంతో డిసెంబరు 30 వరకు అవకాశం

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10వ తరగతి పరీక్ష ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించడానికి అవకాశం కల్పించిన నేపథ్యంలో.. గడువును కాస్త పెంచారు. ఈ నెల 18 వరకు ఉన్న గడువును కాస్త.. ఈ నెల 28 వరకు పొడిగించినట్లు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు ఏ కృష్ణారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకి మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకి సంబంధించిన ఫీజును ఈ నెల 18 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించడానికి అవకాశం కల్పించారు. అయితే గడువును కాస్త ఇప్పుడు ఈ నెల 28 వరకు పొడిగించారు. అపరాధ రుసుం రూ. 50తో డిసెంబర్ 10 వరకు, రూ. 200 అపరాధ రుసుంతో డిసెంబర్ 19 వరకు.. అలాగే అపరాధ రుసుం రూ. 500తో డిసెంబర్ 30 వరకు అవకాశం కల్పించినట్టు కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులకి అన్ని పరీక్షలకు రూ. 125గా ఫీజును నిర్ణయించారు. మూడు అంతకంటే తక్కువ సబ్జెక్టులకి రూ. 110, మూడు అంతకంటే ఎక్కువ సబ్జెక్టులకి రూ. 125గా నిర్ణయించారు. ఒకేషనల్ విద్యార్థులకి రెగ్యులర్ ఫీజుతోపాటు అదనంగా రూ. 60 చెల్లించాలని పేర్కొన్నారు. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామాల్లోని వారికి రూ. 20వేల లోపు.. పట్టణాలు, నగరాల్లోని వారికి రూ. 24వేల లోపు ఉన్న వారికి పరీక్ష ఫీజును మినహాయించనున్నారు.

## నేడు సత్యం రామలింగరాజు బాధితుల పబ్లిక్ హియరింగ్

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** సత్యం రామలింగరాజు బాధితులు ఆదివారం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తున్నారు. ఈ హియరింగ్‌కు ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ తెలంగాణ కాంగ్రెస్ కమిటి మద్దతు ప్రకటించింది. సుమారు 3000మంది బాధితులు వారి బాధలు వివరిస్తారని ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ ఛైర్మన్ ప్రవీణ్‌చక్రవర్తి తెలిపారు. ఈ పబ్లిక్ హియరింగ్‌కు ఐటి మంత్రి డి.శ్రీధర్‌బాబు, టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, దీపాదాస్ మున్షీలను హాజరవుతారు. సాయంత్రం నాలుగు గంటలకు ఈ కార్యక్రమం మొదలవుతుందని ఇంకా ఎవరైనా సత్యం బాధితులు ఉంటేవారు హాజరుకావాలని బ్రైయిన్ ఎంటర్‌ప్రైజ్ నిర్వాహకులు తెలిపారు.

## టిజి సెట్‌లో 7.17 శాతం అర్హత

### ఫలితాలను విడుదల చేసిన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు అవసరమైన తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష టీజీ సెట్-2024లో 7.17 శాతం మంది అర్హత సాధించారు. ఇందుకు సంబంధించిన ఫలితాలను తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి శనివారం ఉస్మానియా యూనివర్సిటీలో ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగారంతో కలిసి విడుదల చేశారు. పరీక్షకు మొత్తం 33,494 మంది దరఖాస్తు చేసుకోగా .. వారిలో 26,294 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 1884 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన అభ్యర్థుల్లో 7.17శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో మహిళా అభ్యర్థులు 49.79శాతం ఉండగా.. పురుషులు 50.21 శాతం మంది అర్హత సాధించారు. ఫలితాలకోసం అభ్యర్థులు టీజీ సెట్ అధికారిక వెబ్‌సైట్‌లో.. వారి హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ ఎంటర్ చేయడం ద్వారా ఫలితాలను చూసుకోవచ్చునని ఓయూ వీసీ కుమార్ తెలిపారు. పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు త్వరలోనే వెరిఫికేషన్ ప్రక్రియ చేపడతామని.... ఇందుకు సంబంధించిన సమాచారాన్ని వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నత విద్యారంగంలో బోధన చేసే అత్యంత నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేయటంలో ఈ పరీక్షకు ఉన్న ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. పరీక్ష నిర్వహణ, మూల్యాంకన ప్రక్రియలో పారదర్శకత ఉండేలా టీజీసెట్ బృందం, ఉస్మానియా విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అభినందించారు.

## సచివాలయంలో ఫైర్‌సేఫ్టీ ప్రదర్శన

### ఉద్యోగుల్లో చైతన్యానికి అగ్నిమాపక శాఖ నిర్వహణ

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర సచివాలయంలో అగ్నిమాపక శాఖ అగ్నిప్రమాదాలపై ఉద్యోగుల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. శనివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖతోపాటు సచివాలయ భద్రతను పర్యవేక్షిస్తున్న ఎస్‌పిఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగినపుడు, పై అంతస్తుల్లో మంటలు చెలరేగినపుడు ఎలా వ్యవహరించాలనే దానిపై అగ్నిమాపక శాఖ సిబ్బంది ఉద్యోగులకు వివరించారు. ఇందుకు సంబంధించిన డ్రిల్ నిర్వహించారు. ఒకవేళ పై అంతస్తుల్లో మంటలు చెలరేగి ఎవరైనా అక్కడ చిక్కుకుపోతే వారిని ఎలా రక్షించాలనే దానిపై ఉద్యోగుల్లో అవగాహన కలిగిచారు. మంటలు చెలరేగితే కంగారు పడకుండా వాటిని స్థానికంగా వున్న ఫైర్ సేఫ్టీ సాధనాలతో ఎలా ఆర్పవచ్చో అగ్ని మాపక సిబ్బంది చూపించారు.

పై అంతస్తుల్లో మంటలు చెలరేగితే వాటిని ఆర్పేందుకు వున్న ప్రత్యేక యంత్రాలను కూడా వాడి నీటిని పైకి చిమ్మారు. ఇలా అనేక కా ర్యక్రమాల ద్వారా అగ్నిమాపక సిబ్బంది సచివాలయ ఉద్యోగులతో పాటు ఆ సమయంలో అక్కడికి వచ్చిన సాధారణ ప్రజానీకానికి కీలక న సూచ నలు చేసి అనేక వివరా లను తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ జివి ప్రసాద్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ యాదయ్యతో పాటు ఎస్‌పిఎఫ్ అధికారులు పలువురు పాల్గొన్నారు.



సచివాలయంలో ఫైర్ సేఫ్టీ నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

## సిఎం మూడునెలల చాలెంజ్.. ఒక్కరాత్రి బసతో ముగించడం సిగ్గుచేటు

### బిఆర్ఎస్, బిజెపి కలిసి మూసీ ప్రక్షాళనపై కుట్ర

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** మూసీ కంపులో మూడు నెలలు ఉండాలని మా సిఎం రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్ నేతలకు చాలెంజ్ విసిరితే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మూసి బాధితులతో కలిసి ఒక రోజు రాత్రి ఉంటామని ముందుకు రావడం సిగ్గుచేటని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అవహేళన చేశారు. శనివారం సిఎల్‌పిలో విలేఖరులతో మాట్లాడుతూ దోమతెరలు, ఫ్యాన్లు, మానుక్కలు లేకుండా ఆరు బయట బిజెపి నాయకులు నిద్రపోవాలని ఆయన డిమాండ్ చేశారు. విధిలేక ప్రజలు అక్కడ మురికంపులో దోమల మధ్య రోగాల బారిన పడుతూ దశాబ్దాలు నివాసం ఉంటున్న వారిని అక్కడే అన్ని అవస్థలతో ఉండాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు. కేంద్రమంత్రి బిజెపి నాయకులు ఒక్క రాత్రి షో చేసి మీడియా ప్రచారం కోసం వెళ్ళతున్నారని ఒక్క రాత్రి అక్కడ ఉండి ఏం సాధిస్తారని విప్ నిలదీశారు. మూసి పునర్జీవనం కావాలని కానీ ఎవరిని అక్కడ నుంచి ఖాళీ చేయించవద్దని కిషన్‌రెడ్డి అర్థంలేకుండా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ బిజెపి రెండు కలిసి మూసీ ప్రక్షాళన చేయకుండా కుట్రలు చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న పవిత్ర కార్యక్రమానికి ఎవరు అడ్డం వచ్చినా ఊరుకొనేది లేదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెచ్చరించారు. సబర్మతి నమామి గంగే కార్యక్రమాల కోసం ఎవరిని ఖాళీ చేయించలేదా అని ఆయన ప్రశ్నించారు. గుజరాత్‌లో 40వేల కుటుంబాలను తరలించారు మరెందరికో పునరావసం కల్పించడకుండా మోసం చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానిది కాదా అని ఆయన ప్రశ్నించారు. కిషన్‌రెడ్డికి సికింద రాబాద్, హైదరాబాద్‌లపై ప్రేమ ఉంటే మూసీ ప్రక్షాళనకు సహకరించాలని ఆయన అన్నారు. కేంద్రంతో నిధులు తీసుకొని రావాలని డిమాండ్‌చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మాత్రం నదులను ప్రక్షాళన చేయెచ్చు కానీ తెలంగాణలో మాత్రం మూసి ప్రక్షాళన చేయవద్దా ఇదెక్కడి న్యాయం కేవలం రాజకీయాల కోసమే బిజెపి మూసిపై రాద్ధంతంచేస్తున్నది అని ఆయన భాష్యం చెప్పారు.

**కిషన్‌రెడ్డి మూసీకి నిధులు కావాలని ఢిల్లీలో మోడీ ఇంటిముందు పడుకో : కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి**

మూసీ ప్రక్షాళనకు నిధులు ఇవ్వాలని ఢిల్లీలో ప్రధాని మోడీ ఇంటి ముందు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పడుకోవాలని కేంద్రం నుంచి నిధులు తీసుకొని రావాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి హితవు చెప్పారు. మూసీపై బిఆర్ఎస్ బిజెపి దోస్తి నడుస్తోందని సిఎల్‌పిలో శనివారం మీడియాతో ఆయన వ్యాఖ్యానించారు. బిజెపి, బిఆర్ఎస్ గల్లీలో కుస్తి ఢిల్లీలో దోస్తీ అన్నట్లు నటిస్తున్నారని ఆయన ఎద్దేవాచేశారు. కెటిఆర్‌ను ఢిల్లీకి తీసుకెళ్ళి మీ పెద్దలతో ఎందుకు కల్పించావని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని అనీల్‌కుమార్‌రెడ్డి నిలదీశారు. మూసీని రాజకీయం చేయవద్దు అని ఆయన హితవు చెప్పారు.

## సమగ్రశిక్ష ఉద్యోగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

### ఎంపి ఈటల, మాజీ ఎంపి ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ కోదండరామ్

### మహాధర్నాకు జిల్లాల నుండి పెద్దఎత్తున హాజరైన ఉద్యోగులు



సమగ్రశిక్ష ఉద్యోగుల ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 16, ప్రభాత వార్త:** సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై ఈటల మాట్లాడుతూ పీజీలు, పీహెచ్‌డీలు వంటి ఉన్నత చదువులు చదివి, ప్రభుత్వం ఎప్పటికైనా పర్మనెంట్ చేస్తుందనే ఆశతో 18 సంవత్సరాలుగా 20 వేల మంది ఉద్యోగులు సమగ్ర శిక్షా విధానంలో పని చేస్తు ఎంపికైన సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ పర్మనెంట్ చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. అధికారం రాగానే ఓట్లు వేసిన వారిని మర్చిపోతే ప్రజలే ఆగమాగం చేస్తారని హెచ్చరించారు. మూసీ ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదని, కానీ పేదల ఇళ్లు కూల్చి వారికి నీడ లేకుండా చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి, రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా పది లక్షలు, ఆరోగ్య బీమా పది లక్షలు కల్పించాలని, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు పదవీవిరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ కింద పది లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలని కోరారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రాల మధ్య సమన్వయం లేక సమగ్ర శిక్ష ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వంతో మాట్లాడి, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్యల ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాధర్నాలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి, వెంకట్, పీఆర్‌టియూ పింగళి శ్రీపాల్ రెడ్డి, దామోదర్‌రెడ్డి, టీయూపీఎస్ అధ్యక్షులు హనుమంతర్‌రావు, టీఎస్‌టీటీఎఫ్ అధ్యక్షులు లక్ష్మం నాయక్, సమగ్ర శిక్షా ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి బిసి కమిషన్ జిల్లాల పర్యటన

### 26 వరకు ఆయా జిల్లాల్లో బహిరంగ విచారణ

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 18 నుంచి 26 వరకు తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ జిల్లాల్లో పర్యటించనుంది. రాష్ట్రంలో విద్య, ఉద్యోగ పరంగా బీసీల స్థితిగతుల అధ్యయనంలో భాగంగా ప్రజలు, కుల సంఘాలనుండి విజ్ఞాపనలను, వినతులు, సలహాలు, సూచనలను కమిషన్ ఆహ్వానిస్తోంది. అందులో భాగంగా పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో బహిరంగ విచారణలను చేపట్టాలని కమిషన్ నిర్ణయించింది. ఇప్పటికే తొలి విడతలో భాగంగా అక్టోబరు 28 నుండి నవంబరు 2 వరకు ఆదిలాబాదు, నిజామాబాదు, సంగారెడ్డి, కరీంనగర్, హన్మకొండలో కమిషన్ పర్యటించింది. ఇప్పుడు ఈ నెల 18 నుంచి 26 వరకు మిగిలిన 5 పాత ఉమ్మడి జిల్లా కేంద్రాలలో కమిషన్ బహిరంగ విచారణ నిర్వహించనున్నారు. 18న నల్గొండ, 19న ఖమ్మం, 21న రంగారెడ్డి, 22న మహబూబ్‌నగర్, 23న హైదరాబాద్ జిల్లా కలెక్టరు కార్యాలయాలలో బహిరంగ విచారణను నిర్వహించనుంది. జిల్లా కేంద్రాలలో నిర్వహించిన బహిరంగ విచారణకు హాజరు కాలేనివారు ఈ నెల 25, 26 తేదీల్లో ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో జరగనున్న బహిరంగ విచారణకు హాజరు కావచ్చునని బీసీ కమిషన్ పేర్కొంది. బహిరంగ విచారణలకు వ్యక్తిగతంగా హాజరు కాలేనివారు.. పోస్టు ద్వారా తమ విజ్ఞాపనలను ఖైరతాబాద్ లోని కమిషన్ కార్యాలయానికి ఈ నెల 26 సాయంత్రం 5 గంటలలోపు చేరేవిధంగా పంపవచ్చునని... ప్రజలు, సంఘాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బీసీ కమిషన్ ప్రజలందరికీ విజప్తి చేసింది.

## జహీరాబాద్ బైపాస్‌పై డివైడర్‌ను ఢీకొన్న కారు

### ఇద్దరు మృతి.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు

### దైవదర్శనానికి వెళ్లివస్తూ అనంతలోకాలకు..



రోడ్డు ప్రమాదానికి గురైన కారు

**జహీరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికి అక్కడే మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రగాయాలకు గురైన సంఘటన శనివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ శివారులోని బైపాస్‌లో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్ఐ ఎం కాశీనాథ్ కథనం ప్రకారం.. హైదరాబాద్ సూరారం శివాలయం కాలనీకి చెందిన కుటుంబం గురువారం హైద్రాబాద్ నుంచి కర్ణాటకలోని గనగాపూర్ దేవాలయానికి దర్శనానికి కారులో వెళ్లి దర్శనం చేసుకుని తిరిగి స్వగ్రామానికి పయమయ్యారు. శనివారం తెల్లవారు జాము జహీరాబాద్ బైపాస్ రోడ్డు ఇంద్రప్రస్థ వెంచర్ సమీ పంలో డివైడర్‌ను కారు ఢీకొనడంతో ప్రమాదంలో ప్రయాణిస్తున్న నర్సింగ్‌రావు, సురేష్ అక్కడికి అక్కడే మృతి చెందగా శివకుమార్, మనోజ్‌కుమార్ తీవ్రగాయాలకు గురయ్యారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని, ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కాశీనాథ్ వివరించారు.

## కామన్ స్కూల్ విద్యావిధానాన్ని అమలు చేయాలి

### విద్యాకమిషన్ ఛైర్మన్‌కు టిపిటిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు టీపీటీఎఫ్ నాయకులు శనివారం తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళికి విజ్ఞప్తి చేశారు. ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళితోపాటు కమిషన్ సభ్యులతో టీపీటీఎఫ్ నాయకులు కలిసి.. విద్యారంగంలో తీసుకరావల్సిన మార్పుల గురించి చర్చించి.. విద్యా విధానంపై కొన్ని ప్రతిపాదనలు చేస్తూ ఒక రిపోర్టును కమిషన్‌కి అందించినట్టు రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగం సంక్షోభంలో ఉందని, మంత్రి పిల్లలైనా, అటెండర్ పిల్లలైనా, కలెక్టర్ పిల్లలైనా, కార్మికుల పిల్లలైనా ఒకే పాఠశాలలో చదువుకునే కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. రాజ్యాంగ లక్ష్యాలకు భిన్నంగా ఉన్న నూతన జాతీయ విద్యా విధానంను రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని కోరారు.

పాఠశాల కరికులంలో శాస్త్రీయ విద్యా విధానానికి అను గుణంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాలలో జరిగిన అభివృద్ధిని పాఠ్యాంశాలలో చేర్చాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక టీచర్‌ను. తరగతికి ఒక గది మరియు ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుల పోస్టును మంజూరు చేయాలని కోరారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చేస్తూ పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ పొందిన రెగ్యులర్ టీచర్‌ను నియమించాలని కోరారు.

పాఠశాలలో ఉపాధ్యాయులకు బోధనేతర పనులను అప్ప గించకూడదని, ఆన్‌లైన్ క్లరికల్ వర్క్ లేకుండా చేయాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యకు కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాల భారం తగ్గిస్తూ మార్పులు చేయాలని కోరారు.

## అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరు

### ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సి అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పేదింటి బిడ్డ బాసర ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్వాతిప్రియ ఆత్మహత్య చేసుకొని బలవన్మరణానికి పాల్పడిందన్నారు. తాను ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు సీనియర్ల, అధికారుల యొక్క వేధింపులని, ఈ విషయాలపై అనేకసార్లు యూనివర్సిటీ అధికా రులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని కారణంగా మానసికంగా ఎంతో కృంగిపోయిన విద్యార్థిని నిండు ప్రాణాలు సరస్వతి ఒడిలో కోల్పోయింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకొని నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. స్వాతి ప్రియ ఆత్మహత్యతో పాటు వరుస ఆత్మహత్యలపైన విచారణ జరిపించి బాధ్యులపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ విద్యాసంస్థలకు తక్షణమే తాగునీటి వసతి

### మిషన్‌భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ప్రతినెలా వేతనాలు ఇవ్వాలి

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి బ్యూరో నవంబరు 16, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలు రెసిడెన్షియల్ పాఠశాలలకు, కస్తూరిబా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా తాగునీటి వసతి కల్పించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ (ఆర్డబ్ల్యూఎస్) అధికారులను ఆదేశించారు. శనివారం ఆర్ డబ్ల్యు ఎస్ (రూరల్ వాటర్ సప్లై) ఇంజనీర్లతో సంగారెడ్డిలోని తన నివా సంలో, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, ఇతర విద్యా సంస్థలకు వెంటనే తాగునీటి సరఫరా కనెక్షన్స్ ఇవ్వాలని అధికారులను ఆదేశిం చారు. ముఖ్యంగా రెసి డెన్షియల్ విద్యాసంస్థల్లో ప్రస్తుతం ఉన్న వాటర్ కనెక్షన్స్ సరిపోవడం లేదని ఫిర్యాదులు వస్తు న్నాయని, ఆ ఫిర్యా దులను పరిష్కరించాలన్నారు. విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టు కుని తక్షణమే అదనపు కనెక్షన్స్ ఇవ్వాలని మంత్రి సూచించారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా పూర్తి స్థాయి లో అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్, వాటర్ సప్లై చేయిన్‌కు సంబంధించి రిపేర్లను, ఎప్పటికప్పుడు చేయించాలన్నారు.

వేసవిలో తాగు నీటి సమస్య రాకుండా ముందు నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రణాళిక ప్రకారం రాను న్న వేసవిలో పాల్గొనేటి సమస్య తలెత్తకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల న్నారు. ఆర్ డబ్ల్యూఎస్‌కు సంబంధించిన పెండింగ్ బిల్లులపై కలెక్టర్ వల్లూరు క్రాంతితో ఫోన్‌లో మాట్లాడి బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. మిషన్ భగీరథలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలను ప్రతి నెలా చెల్లించాలని, వారిని ఇబ్బంది పెట్టొద్దని అధికారులను ఆదేశించారు. సంబంధిత మ్యాన్ పవర్ ఏజెన్సీలతో సమావేశం నిర్వహించాలని, రెగ్యు లర్‌గా వేతనాలు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ నెలాఖరులోగా జిల్లాలోని వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ల పరిశీలనకు రానున్నట్లు అధికారులకు మంత్రి తెలిపారు. ఈసమావేశంలో ట్రయినింగ్ కలెక్టర్ మనోజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు(ఈఈ) విజయలక్ష్మి, నాగభూషణం, సంపత్, పాషా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రేటర్ పరిధిలో వాటర్ ఫిజిబిలిటీ ధ్రువపత్రం జారీ ప్రక్రియ సులభతరం

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** నూతన భవన నిర్మాణదారులకు జలమండలి శుభవార్త చెప్పింది. కొత్తగా భవనాలు నిర్మించుకునే వారు జిహెచ్ఎంసి అనుమతుల కోసం సమర్పించాల్సిన వాటర్ ఫీజిబిలిటీ ధృవపత్రాన్ని జారీ చేసే ప్రక్రియను జలమండలి సులభతరం చేసింది. గ్రేటర్ పరిధిలోని నూతన భవనం నిర్మించాలంటే జిహెచ్ఎంసి అనుమతి తప్పనిసరి. ఈ అనుమతి కోసం భవన యజమానులు విద్యుత్ ఫీజబిలిటితో పాటు జలమండలి జారీ చేసే వాటర్ ఫీజబిలిటి ధృవపత్రం సమర్పించాలి. గతంలో ఈ సర్టిఫికెట్స్ పొందాలంటే జలమండలి సర్కిల్ కార్యాలయాల్లో సిజిఎం జారీ చేసేవారు. వివిధ కారణాల రీత్యా ఈ ప్రక్రియలో జాప్యం జరిగేది. దీన్ని నివారించి, ఆ ప్రక్రియను సులభతరం చేయడానికి దృవపత్రాల జారీని జలమండలి కేంద్ర కార్యాలయం నుంచే చేపట్టేలా మార్పులు చేశారు. ఇందుకోసం వాటర్ ఫీజబిలిటి దృవపత్రాలు జారీ చేయడానికి జలమండలి ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వినియోగదారుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ధ్రువపత్రాలు జారీ చేస్తుంది. ఈ దృవపత్రాల కోసం వినియోగదారులు ముందుగా సంబంధిత తమ దగ్గర్లోని సిజిఎంలకు దరఖాస్తులు సమర్పించాలి. వారు ఆరు రోజుల పాటు వాటిని పరిశీలించి ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఉన్న కమిటీకి పంపిస్తుంది. సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వినియోగదారులు 30 రోజుల్లోగా సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తుల్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం నిర్దేశిత ఐదు రోజుల్లో (పని దినాలు) రెవెన్యూ విభాగ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) దృవపత్రాల్ని జారీ చేస్తారు. దీని వల్ల భవనాలు నిర్మించుకునే వాళ్లకు పని, దృవపత్రాల విషయంలో ఆలస్యం జరగకుండా ఉంటుంది.

17-11pg10exW.qxd:17-11pg10exW.qxd 01/01/01 8:25 AM Page 1



# ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ రద్దు




## పాకిస్థాన్ వక్రబుద్ధికి దిమ్మతిరిగే షాక్

### భారత్ అభ్యంతరంతో ఐసిసి కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది జరగాల్సిన ఛాంపియన్స్ ట్రోఫీలో విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ విషయంలో పాకిస్థాన్‌కు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) దిమ్మతిరిగే షాకిచ్చింది. భారత్ అభ్యతరాలతో పాక్ కుటిల యత్నాలకు చెక్ పెట్టింది. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) లో పాక్ క్రికెట్ బోర్డు (పిసిబి) నిర్వహించ తలపెట్టిన ఛాంపియన్స్ ట్రోఫీ టూర్‌ను క్యాన్సిల్ చేసింది. పాకిస్తాన్ వక్రబుద్ధిపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సంప్రదించడంతో ఐసిసి కీలక నిర్ణయం తీసుకుంది. కాగా ఛాంపియన్స్ ట్రోఫీ అధికారిక షెడ్యూల్‌ను ఐసిసి ఇంకా ప్రకటించనప్పటికీ ఈ ట్రోఫీకి సంబంధించిన టూర్‌ను మాత్రం పాకిస్థాన్ మొదలు పెట్టింది.

ఈ క్రమంలోనే ట్రోఫీని ముందుగా పాకిస్తాన్‌కు పంపగా, పాక్ క్రికెట్ బోర్డు దేశ వ్యాప్త టూర్ షెడ్యూల్‌ను ప్రకటించింది. శనివారం (ఈ నెల 16వ తేదీ) నుండి ఇస్లామాబాద్‌లో ట్రోఫీ టూర్ ప్రారంభం కానున్నట్లు ప్రకటించింది. అయితే ఈ టూర్ షెడ్యూల్‌లో పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని స్కర్దు, హుంజా, ముజఫరాబాద్ ప్రాంతాలను పాక్ చేర్చడం వివాదానికి దారి తీసింది. భారత్‌ను కవ్వించేందుకే ఈ పిఒకె ప్రాంతంలో ట్రోఫీ టూర్‌ను నిర్వహిస్తోందనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

కాగా ఛాంపియన్స్ ట్రోఫీ నిమిత్తం దాయాది దేశంలో టీమిండియా పర్యటించేది లేదని బిసిసిఐ ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో పాకిస్థాన్ ఈ రూపంలో తన వక్రబుద్దిని బయటపెట్టింది. దీంతో పాకిస్థాన్ కుటిల యత్నాలపై భారత్ అలెర్ట్ అయింది. పాక్ దుర్బిద్ధిని గుర్తించిన భారత్ సత్వరమే స్పందించి ఐసిసి ముందు అభ్యంతరాలను వ్యక్తం చేసింది.

దీనికిపై వెంటనే రియాక్ట్ అయిన ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ టూర్‌ను రద్దు చేసింది. దాంతో అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్ పరువు పోయినట్లయింది. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లను పాకిస్థాన్‌లోని లాహోర్, రావల్పిండడి, కరాచీ వేదికగా నిర్వహించాల్సి ఉంది. అయితే సరిహద్దు తగాదాలు, ఘర్షణ వాతావరణ నేపథ్యంలో భారత్ ప్రభుత్వం పాక్ పర్యటనకు అనుమతి నిరాకరించడంతో ఈ టోర్నీ కోసం పాకిస్థాన్‌కు వెళ్లేదే లేదని ఐసిసికి బిసిసిఐ తేల్చి చెప్పింది. అదే సమయంలో హైబ్రిడ్ పద్దతిలో నిర్వహిస్తే టోర్నీలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నామని బిసిసిఐ స్పష్టం చేసింది.

అయితే పాకిస్థాన్ ప్రభుత్వ సలహాతో హైబ్రిడ్ పద్దతి అంగీకరించేది లేదని పిసిబి మొండిగా వ్యవహరిస్తోంది.

ఫలితంగా ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ప్రకటనలో జాప్యం జరుగుతోంది.



## చిత్తుగా ఓడిన పాకిస్థాన్

### మరో మ్యాచ్ ఉండగానే టి20 సిరీస్ ఆస్ట్రేలియా కైవసం

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసం చేసుకుంది. తొలిమ్యాచ్‌లో నెగ్గిన ఆసిస్ శనివారం జరిగిన రెండో మ్యాచ్‌లోనూ గెలుపొందింది. సిడ్నీ వేదికగా జరిగిన ఈ రెండో టీ20లో ఆస్ట్రేలియా 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. మాథ్యూ షార్ట్ 32 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, జేక్ ప్రేజర్ 20 పరుగులు, మ్యాక్స్‌వెల్ 21 పరుగులు, స్టోయినిస్ 14 పరుగులు, టీమ్ డేవిడ్ 18 పరుగులు, ఆరోన్ హార్డీ 28 పరుగులతో రెండంకెల స్కోర్లు చేశారు. పాక్ బౌలర్లలో హారీస్ రౌఫ్ 4/22, అబ్బాస్ అఫ్రిది 3/17, సూఫియాన్ ముఖీమ్ 2/21తో ఆసిస్ పతనాన్ని శాసించారు. అనంతరం నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ 19.4 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటై లక్ష్యానికి 14 పరుగుల దూరంలో నిలిచిపోయింది. ఆసిస్ బౌలర్ స్పెన్సర్ జాన్సన్ 5 వికెట్లు తీసి పాక్ ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చాడు. మరో ఎండ్‌లో జంపా 4 ఓవర్లలో కేవలం 19 పరుగులు మాత్రమే ఇచ్చాడు. బార్ట్‌లెట్ 4 ఓవర్లలో 18 పరుగులిచ్చి ఓ వికెట్ తీశాడు. ఇక పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో ఉస్మాన్ ఖాన్ 52 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, ఇర్ఫాన్ ఖాన్ 37తో నాటౌట్‌గాను, మొహమ్మద్ రిజ్వాన్ 16 రుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. బాబర్ అజమ్ 3 పరుగులు, ఫర్హాన్ 5 పరుగులు, అబ్బాస్ అఫ్రిది 4 పరుగులు, హారీస్ రోఫ్ 2 పరుగులకే ఔట్‌కాగా, నసీం షా, అఘా సల్మాన్, షాహీన్ అఫ్రిది, నసీం షా, సుఫియాన్ ముఖీమ్‌లు ఒక్కటి కూడా చేయకుండా ఔటయ్యారు. ఈ గెలుపుతో ఆస్ట్రేలియా 2-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక నామమాత్రపు మూడో టీ20 హోబర్ట్ వేదికగా ఈ నెల 18న జరగనుంది.

## చివరి లీగ్‌లో గెలిచిన బోపన్న, ఎబ్డెన్ జోడీ



**న్యూఢిల్లీ:** భారత్ టెన్నిస్ దిగ్గజం రోహన్ బోపన్న 2024 సీజన్‌ను విజయంతో ముగించాడు. సీజన్ ముగింపు టోర్నమెంట్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి) ఫైనల్స్‌లో బోపన్న- ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ ఎబ్డెన్ జోడీ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో గెలిచింది. బాబ్ బ్రయాన్ గ్రూప్‌లో వరుసగా 2 మ్యాచ్‌ల్లో ఓడి సెమీ ఫైనల్స్ రేసు నుండి నిష్క్రమించిన బోపన్న-ఎబ్డెన్ ద్వయం ఈ మ్యాచ్‌లో 7-5, 6-7 (6/8), 10-7తో సూపర్ టైబ్రేక్‌లో జర్మనీకి చెందిన కెవిన్ క్రావిట్జ్-టిమ్ ప్యూట్జ్ జంటను ఓడించింది. ఈ క్రమంలో బోపన్న ఎటిపి ఫైనల్స్ టోర్నీలో విజయం సాధించిన అతి పెద్ద వయస్కుడిగా (44 ఏళ్ల 8 నెలలు) రికార్డు నెలకొల్పాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన క్రావిట్జ్-ప్యూట్జ్ జోడీ ఇప్పటికే సెమీ ఫైనల్‌కు చేరుకుంది.

## బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ.. టీమిండియా తుది జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో భారత్ ఈ నెల 22 నుండి తొలి టెస్టు ఆడనుంది. పెర్త్ వేదికగా జరగనున్న ఈ టెస్టు మ్యాచ్‌కు భారీ హైప్ నెలకొంది. విదేశాల్లో కుర్రాళ్లతో మ్యాచ్ ఆడుతుండటంతో భారత్ మాజీ హెడ్‌కోచ్ రవి శాస్త్రి తన ప్లేయింగ్ 11ను ప్రకటించాడు. రోహిత్ శర్మ తొలి టెస్టుకు దూరం కావడంతో ఓపెనర్లుగా శుభమాన్ గిల్, యశస్వి జైస్వాల్‌ను ఎంపిక చేశాడు. ఫాస్ట్ బౌలర్లుగా బుమ్రా, ఆకాశ్‌దీప్, సిరాజ్‌లను ఎంపిక చేశాడు. కాగా ఆస్ట్రేలియాతో తలపడే టీమిండియా తుది జట్టులో శుభమన్ గిల్, యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా/ వాషింగ్టన్ సుందర్, నితీశ్‌రెడ్డి, జస్ప్రిత్ బుమ్రా, ఆకాశ్‌దీప్, మహ్మద్ సిరాజ్ ఉన్నారు.

## చెస్ టోర్నీలో రన్నరప్‌గా ప్రజ్ఞానంద

**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ ఇండియా ర్యాపిడ్ టోర్నమెంట్ ఓపెన్ విభాగంలో భారత్ గ్రాండ్ మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద రన్నరప్‌గా నిలిచాడు. 10 మంది గ్రాండ్ మాస్టర్ల మధ్య 9 రౌండ్ల పాటు జరిగిన ఈ టోర్నీలో ప్రజ్ఞానంద, అమెరికాకు చెందిన సో వెస్లీ 5.5 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచారు. అయితే మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్స్‌ను వర్గీకరించగా, ప్రజ్ఞానందకు 2వ స్థానం, సో వెస్లీకి 3వ స్థానం లభించాయి. నార్వే దిగ్గజం మాగ్నస్ కార్లసన్ 7.5 పాయింట్లతో ర్యాపిడ్ టోర్నీ ఛాంపియన్‌గా నిలిచాడు. అలాగే భారత్ గ్రాండ్ మాస్టర్లు నిహాల్ సరీన్ 4 పాయింట్లుతో 6వ ర్యాంక్‌లో, ఇరిగేసి అర్జున్ 3.5 పాయింట్లతో ఎనిమిదో ర్యాంక్‌లో, విదిత 3 పాయింట్లతో 9వ ర్యాంక్‌లో, ఎస్ఎల్ నారాయణన్ 3 పాయింట్లుతో చివరిదైన 10వ ర్యాంక్‌లో నిలిచారు. ఇక ఇదే టోర్నమెంట్ మహిళల ర్యాపిడ్ విభాగంలో భారత్ యువ క్రీడాకారిణి వంతిక అగస్వాల్ 5 పాయింట్లతో 3వ స్థానంలో నిలిచింది. 7.5 పాయింట్లతో రష్యాకు చెందిన అలెక్సాండ్రా గొర్యాక్‌చినా ఛాంపియన్‌గా అవతరించింది. 5.5 పాయింట్లతో జార్జియాకు చెందిన నానా జాగ్ నిడ్జే 5.5 పాయింట్లతో రన్నరప్‌గా నిలిచింది. భారత్‌కే చెందిన ద్రోణవల్లి హారిక 4.5 పాయింట్లుతో 5వ ర్యాంక్‌లోను, దివ్యవ దేశ్‌ముఖ్ 3.5 పాయింట్లతో 7వ ర్యాంక్‌లో, వైశాలి 3.5 పాయింట్లతో 8వ ర్యాంక్‌లోను, కోనేరు హంపి 3 పాయింట్లతో చివరిదైన 10వ ర్యాంక్‌లో నిలిచారు.




# వాణిజ్యం

## గంటకు రూ.225 కోట్ల పన్ను వసూళ్లు

**న్యూఢిల్లీ, నవంబరు 16:** దేశంలోని పన్ను చెల్లింపుదారులందరూ తమ బాధ్యతను చక్కగా నిర్వర్తిస్తున్నారు. ప్రతి సంవత్సరం పన్ను చెల్లింపుదారులు పన్నులు చెల్లించే విషయంలో నిరంతరం రికార్డులు సృష్టిస్తున్నారు. లెక్కల విషయానికొస్తే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 224రోజుల్లో ప్రతి గంటకు సగటున 225 కోట్ల రూపాయలు జమ అయ్యాయి. అలా ఆ 7నెలల 10రోజుల్లో 12 లక్షల కోట్లకుపైగా పన్ను జమ అయింది. ఇందులో రూ.5 లక్షల కోట్లకు పైగా కార్పొరేట్ పన్ను, రూ.6.50 లక్షల కోట్లకు పైగా నాన్‌కార్పొరేట్ పన్నులు ఉన్నాయి. ఈ సంవత్సరం ప్రభుత్వ ఖజానాలో ఎన్ని రూపాయలు జమ అయ్యాయో తెలుసుకుందాం. ఈయేడాది పన్ను వసూళ్లు 15శాతానికిపైగా పెరిగాయి.




ఈ సంవత్సరం ఏప్రిల్ 1, నవంబర్ 10మధ్య, భారతదేశంలో నికర ప్రత్యక్షపన్ను వసూళ్లు 15.41శాతం పెరిగాయి. అంటే, ఇది 12.11 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది. సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) అందించిన సమాచారం ప్రకారం, ఇందులో నికర కార్పొరేట్ పన్ను రూ. 5.10 లక్షల కోట్లు. అలాగే నాన్‌కార్పొరేట్ పన్ను రూ. 6.62 లక్షల కోట్లు. అంటే వ్యక్తులు, హెచ్‌యుఎఫ్‌లు, సంస్థలు చెల్లించే పన్నులు ఉన్నాయి. గణాంకాల ప్రకారం, ఏప్రిల్ నుండి నవంబర్ 10 వరకు స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 21.20 శాతం పెరిగి రూ.15.02 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ కాలంలో రూ.2.92 లక్షల కోట్ల రీఫండ్‌లను ప్రకటించారు. ఇది ఏడాది క్రితం కంటే 53 శాతం ఎక్కువ. రీఫండ్‌ల కోసం సర్దుబాటు చేసిన తర్వాత, నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు (కార్పొరేట్, నాన్‌కార్పొరేట్, ఇతర పన్నులతో కలిపి) దాదాపు రూ. 12.11 లక్షల కోట్లు. 10.49 లక్షల కోట్లు అంటే గత ఆర్థిక సంవత్సరం కంటే 15.41 శాతం ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ. 22.12 లక్షల కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత ఆర్థిక సంవత్సరం కంటే ఇది 13 శాతం ఎక్కువ. 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం మొత్తం పన్ను ఆదాయాన్ని రూ.34.4 లక్షల కోట్లకు ప్రభుత్వం సవరించింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనా కంటే దాదాపు 1 లక్ష కోట్ల రూపాయలు ఎక్కువ. 2025 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రభుత్వం 11.7 శాతం పెరుగుదలతో 38.4 లక్షల కోట్ల బడ్జెట్‌ను రూపొందించింది. పన్నుల ద్వారా రాబడి లక్ష్యం ఆదాయపు పన్నులో 16.1 శాతం పెరుగుదలను నమోదు చేసింది.

## ఎలక్ట్రిక్ వాహనాల సేల్స్ రయ్..రయ్

**ముంబై, నవంబరు 16:** ఎలక్ట్రిక్ వాహనాలు భారత్‌మార్కెట్లో తమదైన ముద్ర వేయడం ప్రారంభించాయి. గత అక్టోబరులో పండుగ సీజన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు రికార్డుస్థాయిలో అమ్మకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ స్కూటర్ లేదా మోటార్ సైకిల్ ఎలక్ట్రిక్ వాహనాలు భారత మార్కెట్లో తమదైన ముద్ర వేయటం ప్రారంభించాయి. గత అక్టోబర్‌లో పండుగ సీజన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు రికార్డుస్థాయిలో అమ్మకాలు, ఎలక్ట్రిక్ కార్ లేదా ట్రైసైకిల్, ఎలక్ట్రిక్ కమర్షియల్ బ్యాటరీతో నడిచే వాహనాలు విస్తృతంగా కొనుగోలు చేస్తున్నారు. అందుకే గత నెలలో దాదాపు 2.18 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయి. గత నెలలో 1.39 లక్షల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్మకాలు అక్టోబర్ 2024లో, భారతదేశంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల విభాగంలో 1,39,159 వాహనాలు విక్రయాలు జరిగాయి. యేడాది క్రితం అక్టోబర్ 2023 లో విక్రయించిన 75,165 యూనిట్లతో పోలిస్తే ఇది 85 శాతం పెరిగింది. అదే సమయంలో సెప్టెంబర్ 2024లో భారత మార్కెట్లో 90 వేల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు విక్రయించారు. అంటే వారి విక్రయాల్లో నెలవారీ 55 శాతం పెరుగుదల భారతదేశంలో అత్యధిక సంఖ్యలో ఎలక్ట్రిక్ స్కూటర్లను విక్రయిస్తున్నాయి కంపెనీలు. గత నెలలో పండుగ సీజన్‌లో భారత మార్కెట్‌లో 67,171 ఎలక్ట్రిక్ త్రీవీలర్లు అమ్ముడయ్యాయి. ఇది ఏటా దాదాపు 18 శాతం పెరగడం గమనార్హం. అదే సమయంలో, నెలవారీ అమ్మకాలు దాదాపు 7 శాతం పెరిగాయి. ఈ యేడాది సెప్టెంబర్‌లో 62,899 ఎలక్ట్రిక్ త్రీవీలర్లు విక్రయించబడ్డాయి. గత అక్టోబర్‌లో భారతదేశంలో 864 ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలు విక్రయాలు జరిగాయి. ఇది ఏటా 50 శాతం పెరుగుదల. అదే సమయంలో, నెలవారీ అమ్మకాలు 1 శాతం పెరిగాయి. గత నెలలో భారత మార్కెట్లో 10,609 ఎలక్ట్రిక్ కార్లు అమ్ముడయ్యాయి. అక్టోబర్ 2023లో 7626 యూనిట్ల కంటే ఇది 39 శాతం ఎక్కువ. అదే సమయంలో సెప్టెంబర్‌లో కేవలం 5,873 ఎలక్ట్రిక్ కార్లు విక్రయించగా, గత నెలలో ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు దాదాపు 81 శాతం పెరిగాయి.




## మైక్రోసాఫ్ట్‌ను టార్గెట్ చేసిన మస్క్..

**వాషింగ్టన్, నవంబరు 16:** చాటీపీటీని మాతృసంస్థ ఓపెన్ ఏఐ (ఓపెన్ అల్) సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ (సామ్ ఆల్ట్‌మన్)పై దావా వేసిన టెస్లా అధినేత ఎలాన్ మాస్క్ తాజాగా అందులోకి మైక్రోసాఫ్ట్‌ను లాగారు. గతంలో దావా వేసి ఉపసంహరించుకున్న ఆయన తాజాగా మైక్రోసాఫ్ట్ పేరు కూడా జోడించి మరోసారి దావావేసినట్లు. ఈ మేరకు కథనాలు వెలువడుతున్నాయి. ఎఐ మార్కెట్లో గుత్తాధిపత్యం సాధించేందుకు మైక్రోసాఫ్ట్, ఓపెన్ ఎఐ రెండు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. మైక్రోసాఫ్ట్‌తో పాటు లింక్ సహ వ్యవస్థాపకుడు రీడ్ హాఫ్‌మన్, ఓపెన్ ఉఐ మాజీ బోర్డ్ మెంబర్, మైక్రోసాఫ్ట్ పీవీ డీ టెంపుల్ టన్ పేర్లు చూపిస్తున్నాయి. 2022 నవంబరులో వచ్చిన ఓపెన్ ఎఐకి చెందిన చాట్‌జీపీటీ ఆరు నెలల్లోనే ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ సంపాదించిన సంగతి తెలిసిందే.

అయితే, 2015లో ఓపెన్ ఏఐను శామ్ అలమన్ బృందం స్థాపించినప్పుడు మాస్క్ అందులో పెట్టుబడులు పెట్టారు. 2018లో కంపెనీని వీడారు. ఆ తర్వాత 2019లో మైక్రోసాఫ్ట్ ఓపెన్ ఏఐలో 14 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టింది. ఈ మార్చి యేడాదిలో తొలిసారిగా శామ్ ఆల్ట్‌మాన్‌పై మాస్క్ దావా వేశారు. కంపెనీ స్థాపించినప్పుడు రాసుకున్న ఒప్పందాలను ఉల్లంఘిస్తున్నారంటూ అందులో భాగంగా జూన్‌లో ఆ దావాను ఉపసంహరించుకున్నారు. తాజాగా మరోసారి ఆ దావాను ప్రారంభించారు. మైక్రోసాఫ్ట్ పేరును కూడా చేర్చారు. ఈ రెండు కంపెనీలు పరస్పర ఒప్పందాలతో ఎఐ రంగంలో పోటీ లేకుండా చేయాలని చూస్తున్నాయి. దీంతో ఇతర కంపెనీలకు నిధులు కూడా రావడం లేదని తెలుస్తోంది. తన సొంత ఏఐఐ సంస్థ ఎక్స్‌ప్రెస్‌ఏఐకి కూడా నిధులు లభించడం కష్టంగా మారిందని తెలిసింది. ఈ యేడాది అక్టోబర్‌లో ఓపెన్ ఏఐ 6.6 బిలియన్ డాలర్ల నిధులు అందుకోగా మాస్క్ తన ఎక్స్‌ఐకు ఈ యేడాది మార్చిలో 6 బిలియన్ డాలర్ల సొంత నిధులను సమకూర్చారు.



## భారత్‌లో సిఎల్ఎస్ఎ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, నవంబరు 16:** అంతర్జాతీయ బ్రోకరేజీసంస్థ సీఎల్ఎస్ఏ భారత్లో పెట్టుబడులు పెంచేందుకు ఆసక్తి చూపుతోంది. అక్టోబర్‌లో చైనా మార్కెట్లో దాదాపు ఐదు శాతం ఇన్వెస్ట్‌మెంట్ పెంచినట్లు కంపెనీ ప్రకటించింది. అదే సమయంలో భారత్‌లో 20 శాతంగా ఉన్న పెట్టుబడులను 10 శాతం తగ్గించింది. కానీ రానున్న రోజుల్లో భారత్‌లో తిరిగి పెట్టుబడులను పెంచబోతున్నట్లు సీఎల్ఎస్ఏ ఊహించింది. అమెరికాఅధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంతో అమెరికాచైనా వాణిజ్య సంబంధాలు పరిమితంగానే ఉంటాయని సీఎస్ఎస్ఏ అంచనా వేస్తుంది. దాంతో చైనాకు ఇబ్బందులు తప్పవనే వాదనలున్నాయి. కాబట్టి చైనాలో పెట్టుబడులు పెట్టడానికి అంతగా ఆసక్తి చూపించడం లేదు. చైనా ఆర్థిక వృద్ధిలో ఎగుమతులే ప్రధానపాత్ర పోషిస్తాయి. అలాంటిది ట్రంప్ రాకతో వీటిపై తీవ్ర ప్రభావం పడుతుందని సీఎల్ఎస్ఏ విశ్లేషిస్తుంది. అమెరికా-చైనాల మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రతరం కావొచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దానితో అక్కడి కంటే మెరుగైన ఆర్థిక వాతావరణ పరిస్థితులు భారత్వపు సీఎల్ఎస్ఏ మొగ్గు చూపుతుంది. ఇటీవలి కాలంలో విదేశీ మదుపర్లు భారత స్టాక్ మార్కెట్ల నుంచి రోజు సరాసరి రూ.3000 కోట్లు ఉపసంహరించుకుంటున్నారు. గత నెల నుంచి దాదాపు రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో భారత మార్కెట్లు కొంత ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ఇది సీఎల్ఎస్ఏ వంటి పెట్టుబడిదారులు భారత మార్కెట్ పై ఆసక్తి చూపేందుకు అవకాశం కల్పిస్తారని నిపుణులు అంచనా వేస్తున్నారు.



## వెయ్యి మందికి జనరల్ మోటార్స్ ఉద్వాసన

**న్యూఢిల్లీ, నవంబరు 16:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ జనరల్ మోటార్స్ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1,000 మంది ఉద్యోగుల నుండి తొలగించబడింది. ఉద్యోగాల కోటను ధ్రువ పరుస్తూ జనరల్ మోటార్స్ ప్రకటన విడుదల చేసింది. కంపెనీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉంది. విద్యుత్ వాహనాల వృద్ధి కొనసాగుతుండడంతో ఈ అదనపు పెట్టుబడులు అవసరం. ఈ నేపథ్యంలో ఖర్చులు తగ్గించేందుకు కంపెనీ ప్రయత్నించిందని స్పష్టం చేసింది. భవిష్యత్తులో విద్యుత్ వాహనాలకు భారీ గిరాకీ ఏర్పడనుంది. వాటి తయారీ, వాడే సాఫ్ట్‌వేర్‌కు అధికంగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. వచ్చే ఏడాదిలోపు కంపెనీ వ్యయాలను రెండు బిలియన్ డాలర్లు (రూ.16,884 కోట్లు) నుంచి నాలుగు బిలియన్ డాలర్లు(రూ.33,768 కోట్లు) వరకు తగ్గించుకోవాలని నిర్ణయించుకున్నాం. ఈ పోటీలో గెలవాలంటే వేగంగా వాటిని అమలు చేయాలి. నిర్వహణ వ్యయాలను తగ్గించుకుని, సామర్థ్యాల వినియోగాన్ని పెంచుకోవాలి. ఖర్చుల తగ్గింపులో భాగంగానే ఉద్యోగుల తొలగింపు నిర్ణయం తీసుకున్నాం అని కంపెనీ ప్రకటనలో విడుదల చేసింది. ఆగస్టులో ఉద్యోగుల క్రమబద్ధీకరణ పేరుతో సాఫ్ట్‌వేర్‌తో పనిచేసి 1,000 కంటే ఎక్కువ మంది సిబ్బందిని గతంలో జనరల్ మోటార్లు తొలగించారు. సెప్టెంబర్‌లో కాన్సాస్ తయారీ కర్మాగారంలో దాదాపు 1,700 మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించింది. 2023లో దాదాపు ఐదుమంది ఉద్యోగులను తొలగించారు.



## పండుగల్లో 42,88,248 వెహికిల్ సేల్స్

**ముంబై, నవంబరు 16:** దేశవ్యాప్తంగా పండుగల సీజన్‌లో వాహనాల అమ్మకాలు జోరుగా సాగాయి. ఈ యేడాది 42 రోజులపాటు సాగిన ఫెస్టివల్ పీరియడ్‌లో అన్ని విభాగాల్లో కలిపి ఏకంగా 11.76శాతం వృద్ధితో 42,88,248 యూనిట్లు రోడ్డెక్కాయి. పండుగల సీజన్‌లో కస్టమర్లకు చేరిన వాహనాల సంఖ్య 3837,040 యూనిట్లు, పెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఎస్ఏడీఏ) ప్రకారం, ఒడిశాలో తుఫాను, దక్షిణాదిన అకాల వర్షాలతో పరిశ్రమల అంచనాలను చేరుకోలేకపోయింది. అన్నీ అనుకూలిస్తే పండుగల సీజన్‌లో పరిశ్రమ 45 లక్షల యూనిట్ల మార్కును చేరుకుంటుందని భావించింది. కాగా, ఈ ఏడాది పండుగల సీజన్‌లో సాక్షియంజర్ వాహనాల రిటైల్ విక్రయాలు 7 శాతం పెరిగి 6,03,009 యూనిట్లు నమోదయ్యాయి. బలమైన గ్రామీణ డిమాండ్ నేపథ్యంలో టూవీలర్స్ అమ్మకాలు 14 శాతం దూసుకెళ్లి 33,11,325 యూనిట్లను తాకాయి. వాణిజ్య వాహనాల రిటైల్ సేల్స్ ఒకశాతం పెరిగి 1,28,738 యూనిట్లు, త్రిచక్ర వాహనాలు 7 శాతం అధికమై 1,59,960 యూనిట్లకు ఎగశాయి. ట్రాక్టర్ల విక్రయాలు 2 కాలం క్షీణించి 85,216 యూనిట్లకు పడిపోయాయి అని ఫెడరేషన్ వివరించింది. క్యాలెండర్ సంవత్సరం ముగియడానికి ఇంకా ఒకటిన్నర నెలలు మిగిలి ఉన్నందున 2024 స్టాకు విక్రయించడంపై దృష్టి పెట్టాలని తయారీ సంస్థలను ఏడీఏ కోరింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps